ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
24-2-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 24, పేజీలు : 10+4 వెల : 6.50

చైనా సరిహద్దుల్లో భారీ భూకంపం
రిక్టర్ స్కేలుపై 7.2గా నమోదు 5లో

రాజాజీ మనుమడు కాంగ్రెస్‌కు గుడ్‌బై

# సహకార బ్యాంకింగ్‌తో రాయితీ రుణాలు



## వ్యవసాయ పరికరాల కొనుగోలుకు ప్రోత్సాహం

### త్వరలో రైతు భరోసా, స్మార్ట్ టివి నిర్వహణకు కసరత్తులు: సిఎం జగన్

**విజయవాడ, ఫిబ్రవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయరంగంలో యాంత్రీకరణను ప్రోత్సహించే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందు కోసం ఇప్పటికే అవసరమైన చర్యలు చేపట్టింది. రైతులకు వ్యవసాయ పనిముట్లను అందించింది. వ్యవసాయ రంగంలో రైతులకు అవసరమైన చేయూతను ప్రభుత్వం అందిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలుస్తున్న కీలక ఆర్థిక వనరు వ్యవసాయరంగంలో విప్లవాత్మక సంస్కరణలు అమలు కావాలని ఆయన అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసారు. రైతు భరోసా కేంద్రాలు, అనుసంధాన బహుళ ప్రయోజనాల ద్వారా యాంత్రీకరణకు చేయూతగా నిలుస్తామన్నారు. సహకారరంగం ద్వారా యంత్ర పరికరాలు అందిస్తామన్నారు. ఇవన్నీ కుడా రాబోయే రోజుల్లో ఆర్బీకె కేంద్రాలను విప్లవాత్మకంగా రైతులకు ఇంకా దగ్గరగా, ఇంకా ఎక్కువగా ఉపయోగపడే విధంగా తీసుకుని వచ్చే ప్రక్రియలో భాగంగా అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు.

రైతు భరోసా కేంద్రాలు, బహుళార్థక కేంద్రాలకు సంబంధించి, వ్యవసాయంలో సాగు అవసరాలు, పంటకోత, నూర్పిడి తదితర అంశాలకు సంబంధించి సిఎంజగన్ అధికారులకు కొన్ని మౌలికాదేశాలు జారీ చేసారు. తాజాగా అమలులోకి తీసుకుని వచ్చిన రైతుభరోసా ఛానల్, స్మార్ట్‌టీవి వ్యవస్థ, రబీ, ఖరీఫ్‌లకు సంబంధించి ప్రభుత్వం తాజాగా చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించి అధికారులకు సిఎం జగన్ కొన్ని మార్గదర్శకాలు జారీ చేసారు. మనం చేపడుతున్న ప్రతి కార్యక్రమం కార్యచరణలో ప్రయోజనకరమైన ఫలితాలు సాధించాలన్నారు. అందువలన క్షేత్రస్థాయి నుంచి ఆయా కార్యక్రమాల అమలుపై పర్యవేక్షణ ఉండాలన్నారు. వ్యవసాయ సహాయకులు, విస్తరణాధికారులు. వ్యవసాయాధికారులు ఈ అంశంపై పూర్తి దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయాధికారులు ఎప్పటికప్పుడు ఇందుకు సంబందించి అప్డేట్ సమాచారాన్ని కలిగి ఉండాలన్నారు. రాష్ట్ర ఆర్థికవ్యవస్థలో ముఖ్యమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశలో రైతులకు దేశ చరిత్రలో ఎన్నడులేని రీతిలో అనేక ప్రోత్సహకాలను, పథకాలను, సదుపాయాలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు స్పష్టం చేసారు. వ్యవసాయాన్ని రైతులకు అత్యంత లాభసాటి మార్చాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 40శాతం రాయితీలపై వ్యవసాయ పరికరాలను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందిందన్నారు. వ్యవసాయ పనిముట్ల విలువలో 10శాతం నిధులను ఆయా సహకార సంఘాలు సమకూర్చుకుంటే, బ్యాంకులు 50శాతం రుణాన్ని అందజేస్తాయన్నారు., మిగిలిన 40శాతం రాయితీని ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకు ఆర్థిక ≫2



## ఇకపై వీసాకు నో వెయిటింగ్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 23:** వీసాల జారీలో భారతీయులకు అమెరికా ప్రథమ ప్రాధాన్యత ఇస్తోంది. కొవిడ్‌కు ముందు కంటే ఈ యేడాది ఇప్పటి వరకు 36శాతం అధికంగా భారతీయులకు వీసాలు జారీచేసినట్లు అమెరికా తెలిపింది. కొవిడ్ తర్వాత భారతీయులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వడంతో వారికి వీసాల కోసం వేచిచూసే సమయం చాలా తగ్గిపోయిందని పేర్కొంది. ముఖ్యంగా మొదటిసారి వచ్చే వారికి వీసా కోసం వేచిచూసే సమయం 1000 రోజుల నుంచి 580 రోజులకు తగ్గిపోయింది. తరచూ వచ్చే వారికి ఇంటర్వ్యూ ప్రక్రియను మినహాయించడం, కాన్సులర్ విధుల్లో అదనపు సిబ్బందిని నియమించడం, సూపర్ సాటర్‌డే వంటి చర్యలు ఇందుకు మేలు చేశాయి. అంతేకాకుండా వచ్చే వేసవి నుంచి కొన్ని కేటగిరీల్లో స్టేట్‌సైడ్ వీసాల రెన్యూవల్‌ను పైలట్ విధానంలో అమలు చేయనున్నట్లు అమెరికా పేర్కొంది. వీసాల జారీలో భారత్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు అమెరికా కాన్సులర్ ఆపరేషన్స్ విభాగం సీనియర్ అధికారి జూలీ స్టఫ్ తెలిపారు. వీసాల జారీలో జాప్యంపై ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ పరిస్థితిని మార్చడానికి తాము పట్టుదలతో పనిచేస్తున్నట్లు వివరించారు. ఇందులో భాగంగా చేపట్టిన పలు చర్యలతో కొవిడ్‌ను ముందు కంటే ఇప్పుడు 36శాతం ఎక్కువగా వీసాలను జారీచేసినట్లు చెప్పారు. ఇది ఇంకా పెరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు.

కొవిడ్ కాలంలో అమెరికా ప్రపంచవ్యాప్తంగా తమ కాన్సులర్ కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేయడంతో వీసాల జారీ ప్రక్రియ నిలిచిపోయింది. దీంతో భారత్‌లో అధిక సంఖ్యలో వీసా దరఖాస్తులు పేరుకుపోయాయి.

టూరిస్టులకు ఇచ్చే బి1, బీ2 వీసాలతో పాటు హెచ్1బి, ఎల్‌వర్క్ వీసాలు నిలిచిపోయాయి. గత సెప్టెంబర్‌లో జరిగిన ద్వైపాక్షిక విదేశాంగా మంత్రుల సమావేశంలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్, వీసాల జారీలో తీవ్ర జాప్యం జరుగుతుండటాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు.



గురువారం రాజ్‌భవన్‌లో కొత్త గవర్నర్ అబ్దుల్ నసీర్‌ను కలిసిన సిఎం జగన్

## నూతన గవర్నర్ నసీర్‌తో సిఎం జగన్ భేటీ

**విజయవాడ,ఫిబ్రవరి23,ప్రభాతవార్త ప్రతినిధి:** నూతన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నసీర్ దంపతులతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. గురువారం ఉదయం రాజ్‌భవన్‌కు సిఎం జగన్, తన సతీమణి భారతీ కలిసి వచ్చారు. ఆయనకు అక్కడ సాదర స్వాగతం లభించింది. నూతన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నసీర్ దంపతులు వారిని ఆప్యాయంగా ఆహ్వానించారు. గవర్నర్ దంపతులను సిఎం జగన్ దంపతులు సత్కరించారు. వారికి జ్ఞాపికను, ప్లాంట్ మెమోంటోను అందించారు. అనంతరం నూతన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నసీర్, ≫2

## చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన 'కన్నా'

### వ్యవస్థలన్నీ విధ్వంసం: చంద్రబాబు

### రాష్ట్ర భవిష్యత్‌కోసమే పార్టీ మారా: కన్నా లక్ష్మీనారాయణ



గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణను పార్టీలోకి ఆహ్వానిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు

**మంగళగిరి, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** రాష్ట్రంలో వ్యవస్థలన్నీ విధ్వంశానికి గురయ్యాయని, మన రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఇప్పటివరకు 17మంది ముఖ్యమంత్రులు అయ్యారని ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి జగన్‌చేసిన డ్యామేజీ మరే ముఖ్యమంత్రి చేయలేదని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మంగళగిరి టిడిపి కేంద్ర కార్యా లయంలో గురువారం సాయంత్రం నారా చంద్రబాబు సమక్షంలో మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ, అనుచరులు, మద్దతుదారులు భారీఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. సిద్ధాంతాలకు కట్టుబడి రాజకీయాల్లో హుందాతనంతో వ్యవహరించిన నేత కన్నా లక్ష్మీనారాయణ అని రాజకీయంగా కన్నాతో విభేదించాం... కానీ వ్యక్తిగతంగా ఎప్పుడూ విమర్శించుకోలేదన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం కలసి వచ్చిన కన్నాకు చంద్రబాబు స్వాగతం పలికారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపిని కాదని ప్రతిపక్షంలో ఉన్న టిడిపిలో చేరారన్నారు. కన్నా.. అమరావతి రాజధానిగా ఉండాలి, రాష్ట్రాభివృద్ధి చెందాలని కన్నా టీడిపిలో చేరారని చెప్పారు. నాటి ఉమ్మడి రాష్ట్రాభివృద్ధిలో కన్నాపాత్రకూడా ఉందని తెలపారు. జగన్‌ది క్రూర ≫2



## మరోసారి విమానం మెట్లపై జారిపడిన జోబైడెన్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 23:** అమెరికా అధ్యక్షుడు జోబైడెన్(80) ఎయిర్‌ఫోర్స్ వన్‌లోకి వెళ్లేందుకు విమానం మెట్లు ఎక్కుతూ కిందపడిపోయారు. ఉక్రెయిన్, పోలాండ్‌లను సందర్శించేందుకు వెళ్లిన బైడెన్..తన పర్యటన ముగించుకొని అమెరికాకు తిరుగు ప్రయాణం సమయంలో ఈ ఘటన జరిగింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అయింది. విమానం మెట్లు ఎక్కుతూ బైడెన్

**జారిపడటం ఇది మూడోసారి..**

రష్యా దాడులతో యేడాదికాలంగా ఉద్రిక్తంగా మారిన ఉక్రెయిన్‌ను ఇటీ ≫2

## ఉద్యోగాలిచ్చే కంపెనీలు జగన్‌రెడ్డి తెచ్చారా?



### జోహో కంపెనీ ఉద్యోగులతో నారా లోకేష్ సెల్ఫీ ఛాలెంజ్

**తిరుపతి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో గత నాలుగేళ్లలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఉద్యోగాలిచ్చే కంపెనీలు ఏవైనా తీసుకు వచ్చారా? అంటూ తెలుగుదేశం పార్టీ యువనేత, ఎమ్మెల్సీ నారాలోకేష్ సవాల్ విసిరారు. తమ ప్రభుత్వ హయాంలో తిరుపతికి సమీపంలోని రేణిగుంట వద్ద నెలకొల్పిన "జోహో" ఐటి కంపెనీని తీసుకువచ్చానని, ఇక్కడ పనిచేస్తున్న చెల్లెమ్మల కళ్లలో ఆనందం చూస్తున్నానని అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా గురువారం ఉదయం తిరుపతి జిల్లాలోని రేణిగుంట మండలంలో పాదయాత్ర ప్రవేశించింది. ఈ సందర్భంగా రేణిగుంట సమీపంలో జోహో ఐటి కంపెనీ ముందు నిలబడిన లోకేష్‌ను చూసేందుకు పనిచేస్తున్న ఉద్యోగులు యువతీయువకులు భారీగా బయటకు వచ్చారు. ఉద్యోగం చేస్తున్న చెల్లెమ్మలతో కలసి లోకేష్ సెల్ఫీదిగారు. కంపెనీ ముందు నిలబడిన ఆయన "జగన్‌రెడ్డి ఇదిగో నేను ≫2




మరోసారి మంచుగుప్పిట్లో అమెరికా 5లో

## రైతుల ఖాతాల్లోకి 6483.97 కోట్లు

### గోనె సంచులు, హమాలీలు మరియు రవాణా చార్జీల తాలుకు రూ.79.68 కోట్లు చెల్లింపు

**సచివాలయం. ఫిబ్రవరి 23. ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ 23-02-2023 వరకు 6,00,796 రైతుల వద్ద నుండి రూ.6,731.40 కోట్ల విలువ గల 32,96,452 మెట్రిక్‌టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ఇప్పటి వరకు రూ. 6,483.97 కోట్ల రూపాయలను 5,76,442 రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ చేయటం జరిగిందని పౌర సరఫరాల సంస్థ వీసీ మరియు మేనేజింగ్ డైరెక్టర్ జి.వీరపాండియన్ తెలిపారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యమునకు వారం రోజులలోపు రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లోకి నేరుగా ≫2






గురువారం మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో జరిగిన సభలో ప్రసంగిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు. చిత్రంలో పార్టీలో చేరిన కన్నా లక్ష్మీనారాయణ, ఇతర మాజీమంత్రులు

# టిడిపిలో చేరిన 'కన్నా'

≫ మైన మనస్తత్వం ..ప్రజా వేదికలో కలెక్టర్ల సమావేశం పెట్టి...వెంటనే దాన్ని కూల్చండి అని ఆదేశాలు ఇచ్చారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోయాయని జిఎస్టీసరాసరి ఒడిశాకంటే వెనుక ఏపి ఉందన్నారు. ఏపిలో తలసరి జిఎస్టీ రూ.5609, కాగా ఒడిసాలో రూ.8133 ఉంది. తెలంగాణాలో రూ.9988, తమిళనాడులో రూ.10,120, కర్నాటకాలో రూ.13,428గా ఉందన్నారు.

రాష్ట్రంలో జిఎస్టీ కంటే లిక్కర్ ఆదాయం ఎక్కువ ఉంది తలసరి జిఎస్టీ రూ.5,609కాగా రాష్ట్రంలో లిక్కర్‌పై తలసరి వ్యయం రూ.6వేలు అని విమర్శించారు. ప్రజల జీవన ప్రమాణాలు పడ పోవడమే దీనికి కారణమని, రాష్ట్రంలో గంజాయి వినియోగం చాలా ఎక్కువైంది, ఇది చాలా ప్రమాదకరం, ఒక్కసారి గంజాయికి అలవాటు అయిన వారిని మళ్ళీ అందులోంచి బయటకు తేవడం చాలా కష్టమన్నారు. జగన్‌కు పాలన చేతకాకపోతే రాజీనామా చేసి ఇంటికి వెళ్లాలని, తాను సీఎంగా ఉన్నప్పుడు జగన్ పాదయాత్ర చేయలేదా...తాను ఆరోజు అనుకుని ఉంటే జగన్‌ను బయటకు రానిచ్చే వాడినా కానీ నేను హుందాగా వ్యవహరించానని చెప్పారు. అనంతరం మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ కోసం తెలుగుదేశంలో చేరానని మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. మొదటి నుంచి తాను చంద్రబాబు నాయుడు కి వ్యతిరేకంగా పనిచేశానని, అయితే నేడు రాక్షస పాలన సాగిస్తున్న జగన్‌ను గద్దె దించాల్సి ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి జగన్ రాష్ట్రాన్ని వ్యాపార కేంద్రంగా మార్చుకున్నారని ఆరోపించారు. సంక్షేమం అంటే చాక్లెట్ ఇచ్చి నక్లెస్ ఎత్తుకెళ్ళడం కాదని ఎద్దేవచేశారు. జగన్ ఏమన్నా భారతీ సిమెంట్ డబ్బులు తెచ్చి ఇస్తున్నాడా? 9లక్షల కోట్లు అప్పులుచేసినా మరోవైపు చెత్తపైనా పన్నులు వేస్తున్నాడని, ఈ డబ్బులు అన్నీ జగన్ ఏం చేస్తున్నాడు? ప్రశ్నించారు.

అమరావతినే రాజధానిగా ఉంచుతాను అని చెప్పిన జగన్...తరువాత మాట మార్చి మూడు రాజధానులు అన్నాడని విమర్శించారు. జగన్ మూడు రాజధానులు అన్నారని నేను ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన ప్రాంతంలో దీక్ష చేశానని గుర్తుచేశారు. విశాఖ అయితే అభివృద్ధి చెందిన ప్రాంతం కాబట్టి అక్కడ దోచుకోవచ్చని విశాఖ రాజధాని అని జగన్ అన్నాడని విమర్శించారు. నరేంద్రమోడీ నాయకత్వం కలిగిన పార్టీ నుంచి తాను బయటకు రావడానికి కారణం అమరావతిని, రాష్ట్రాన్ని దృష్టిలో పెట్టుకునే అని కన్నా లక్ష్మీనారాయణ స్పష్టంచేశారు.

# సహకార బ్యాంకింగ్‌తో రాయితీ రుణాలు

≫ సహకారంతో ఈ సంఘాలు పరికరాలను సమకూర్చుకునే వెసులుబాటు కల్పించామన్నారు..ఈ సదుపాయానికి సంబంధించిన మార్గదర్శకాలను రైతులకు వివరించే బాధ్యతలను క్షేత్రస్థాయి నుంచి అధికారులు బాధ్యతగా స్వీకరించాలన్నారు. రైతులకు యాంత్రీకరణకు సంబంధించి రైతులకు వ్యవసాయ పరికరాల కోసం కనిష్టంగా రూ.12లక్షల నుంచి రూ.15లక్షలు, గరిష్టంగా రూ.1.20 కోట్లు నుంచి రూ.1,30కోట్లును ఆప్కాబ్ రుణంగా మంజూరు చేస్తారు. గ్రూపులకు పరికరాలను సరఫరా చేసిన తరువాతనే, ఉత్పత్తిదారులకు రాయితీ మొత్తాలను ప్రభుత్వం జమచేస్తుంది. తొలిదశలో భాగంగా ఈ ఏడాది ఒక గ్రామంలో ఒక సంఘానికి మాత్రమే రాయితీపై రుణం అందించిన నేపథ్యంలో ఈ విధానాన్ని మరిన్ని సహకారం సంఘాలకు విస్తరింపచేయాలన్నారు. యంత్రిక పరికరాలను రాయతీపై పొందిన సంఘాలు, కస్టమ్ హైరింగ్ సెంటరును ఏర్పాటు చేసుకుని అక్కడి ఇతర రైతులకు ఆ పరికరాలను అద్దెకు ఇచ్చుకోవచ్చు, ఉద్యాన పంటలను సాగు చేసే రైతుల ఉత్పత్తులకు కనీస గిట్టుబాటు ధరలేక ఇబ్బంది పడే పరిస్థితి ఉండ కూడదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. అరటి, చీనీ, టమోటా, ఉల్లి, నిమ్మ, పసుపు, మిర్చి తదితర పంటలకు మార్కెట్ లేక, కనీస గిట్టుబాటు ధరలు లభించక ఆందోళన చెందుతున్నారన్నారు. పంటలు అమ్ముకునేందుకు ఏ రైతు ఇబ్బంది పడకూడదన్నారు. ఆయా పంటల విషయంలో ఫుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించాలన్నారు. పంటల అమ్మకాల కోసం రైతులు రోడ్డు ఎక్కే పరిస్థితి రావొద్దన్నారు. మళ్లీ అలాంటి పరిస్థితులు ఎక్కడా కన్పించలేదన్నారు. రైతుల ప్రయోజనాలు కాపాడాలంటే ఏ పంట, ఎంత వరకు కొనుగోలు చేయాలి, ఎంత ఫుడ్ ప్రాసెసింగ్‌కు తరలించాలన్న దానిపై అధికారులు దృష్టిపెట్టాలన్నారు. ఈ సీజన్‌లో మళ్లీ అలాంటి పరిస్థితులు రాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు చేపట్టాలన్నారు. దీని కోసం ఖర్చు ఎంతైనా పర్వాలేదన్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలన్నారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు రావడంతో పాటు, వాటి మార్కెటింగ్‌లో ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. అవసరమైతే ధరల స్థిరీకరణ నిధి ఉపయోగిస్తోందన్నారు. ఈ ఏడాది దాదాపు రూ.మూడు వేల కోట్లు వ్యయం చేసినట్లు వివరించారు. రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా, మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు. వ్యవసాయంలో సెంద్రీయ విధానాలను ప్రోత్సహిస్తునే, ఆధునీకంగా వచ్చిన యంత్రాలను వినియోగిస్తామన్నారు. ఇప్పటికే విడుతల వారిగా రైతులకు వ్యవసాయ పనిముట్లను అందించా మన్నారు. యంత్రాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. పనిముట్ల కోసం సహకార సంఘాల ద్వారా రుణాలు అందిస్తామన్నారు. వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు చేపడుతున్న క్రమంలో సాగుపద్ధతులకు సంబంధించి రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వ్యవసాయ పరికరాల కొనుగోలు కోసం రైతులకు ప్రభుత్వం సహకార సంఘాల ద్వారా అవసరమైన రాయితీ రుణాలను అందిస్తుందన్నారు. ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ఈ రైతు ప్రయోజిత సదుపాయంపై జగన్ అధికారులకు మరి కొన్ని మార్గదర్శకాలను జారీ చేసారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వలన ఆయా వ్యవసాయ ఉపకరణ పనిముట్లను సహకార సంఘాల ద్వారా రైతులకు అందుబాటులోకి వస్తాయనే అంశంపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగించాలన్నారు. గత ప్రభుత్వాలు వ్యవసాయ పనిముట్లుకు సంబంధించి ఎటువంటి విధానాలు అవలంబించాయో, ఇప్పుడు మనం ఎలాంటి వెసులుబాటు కల్పించామో రైతులకు తెలియవలసి ఉందన్నారు. పంటలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాతావరణం ఎలా ఉంటుందని తెలియజెప్పే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. వీటన్నింటి మీద నిరంతరం సమాచారం ఇచ్చే కార్యక్రమం ఈ చానెల్ అన్నారు. ఇది కాక రైతులకు ప్రత్యేకంగా సందేహాలు తలెత్తిన సందర్భంలో అందుకు సంబంధించిన సమాచారాన్ని అందించేందుకు వీలుగా 155251 టోల్ ఫ్రీ నెంబరును అందుబాటులోకి తీసుకుని వచ్చా మన్నారు. రైతు భరోసా కేంద్రాల్లోనే రైతులు ఏవైనా సందేహాలుంటే మన సైంటిస్ట్‌లతో ఇంటరాక్టివ్ పద్దతిలో కుడా సందేహాలు తీర్చడానికి ఒక వ్యవస్థను పటిష్టంగా ఏర్పాటు చేయాల్సిందిగా వ్యవసాయశాఖా మంత్రికి, వ్యవసాయశాఖ కార్యదర్శికి సూచించినట్లు తెలిపారు.

## రాష్ట్ర బిజెపిలో స్వంత అజెండాలు ఎక్కువ

### అధిష్టానికి ఫిర్యాదుచేసినా ఫలితం లేకపోవడంతో బయటకు వచ్చా: కన్నా

**మంగళగిరి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీకి చెందిన కొందరు రాష్ట్ర నాయకులు స్వంత అజెండాలను అమలుచేసుకుంటూ ఏకపక్ష ధోరణిని అవలంభిస్తున్నారని మాజీ మంత్రి కన్నా లక్ష్మినారాయణ అన్నారు. స్థానికంగా ఉన్న బిజెపి నాయకులు సిద్ధాంతపరంగా నడుచుకోవడం లేదని, వాళ్ల వ్యక్తిగత ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు. సుమారు ఏడాది నుంచి స్థానికంగా పార్టీకి జరుగుతున్న నష్టాన్ని అధిష్టానం దృష్టికి తీసుకువెళుతూ వచ్చానని అన్నారు. ముఖ్యంగా సోము వీర్రాజు ఒక వర్గాన్ని ప్రోత్సహిస్తూ వస్తున్నారని, దీనివల్ల పార్టీకి నష్టం కలుగుతోందని ఆయన అన్నారు. తాను ఏ పార్టీలో ఉన్నా ఆ పార్టీ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేశానని అన్నారు.

తాను ఏనాడూ పదవులు ఆశించలేదని, కష్టపడి పనిచేసి సాధించుకున్నానని అన్నారు. బిజెపిని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాల్సిన బాధ్యత ఆ పార్టీ అధిష్టానంపై ఉందని అయితే ఆశించిన మేరకు స్పందన లభించలేదని ఆయన విచారం వ్యక్తంచేశారు. తనతోపాటు వేలాది మంది కార్యకర్తలు, నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారని, వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు పనిచేస్తానని, పార్టీ అభ్యున్నతి తన సాయశక్తులా కృషి చేస్తానని అన్నారు.



సోమవారం సిఎం జగన్‌ను కలిసిన మాజీమంత్రి శిద్ధా రాఘవరావు, తనయుడు సుధీర్ కుమార్

# సిఎం జగన్‌ను కలిసిన మాజీమంత్రి 'శిద్ధా'

**అమరావతి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి, వైఎస్సార్సీ నాయకుడు శిద్దారాఘవ రావు గురువారం తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శిద్ధా తనయుడు, యువపారిశ్రామిక వేత్త శిద్ధా సుధీర్‌కుమార్ కూడ ఉన్నారు. ఈసందర్భంగా సిఎం జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు.

## జోబైడెన్

≫వల బైడెన్ సందర్శించిన విషయం తెలిసిందే. అక్కడ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ప్రత్యక్షంగా సమావేశమైన బైడెన్ ఆ దేశానికి తన మద్దతు తెలిపారు. బైడెన్ ఆకస్మికంగా జరిపిన ఆ పర్యటన ప్రపంచంలో ఓ సంచలనంగా మారింది. రష్యా దాడులు మొదలైన తర్వాత ఉక్రెయిన్‌కు బైడెన్ వెళ్లడం ఇదేతొలిసారి. ముందస్తు సమాచారం ప్రకారం బైడెన్ పోలాండ్‌లో పర్యటిస్తారని వార్తలొచ్చాయి. కానీ, బైడెన్ ఒక్కసారిగా కీవ్‌లో ప్రత్యక్షమై జెలెన్‌స్కీతో మాట్లాడిన దృశ్యాలు బయటకు రావడంతో అంతా ఆశ్చర్యపోయారు.

## సిఎం జగన్ భేటీ

≫ సిఎం జగన్ కొద్దిసేపు భేటీ ఆయ్యారు. సమకాలీన రాజకీయ పరిస్థితులు, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ, ప్రగతి కార్యక్రమాలను గురించి సిఎం జగన్ క్లుప్తంగా నూతన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నసీర్‌కు వివరించారు. నూతన గవర్నర్ దంపతులు సిఎం జగన్ దంపతులను తమ పక్షాన సత్కరించారు. నూతన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నసీర్ రేపు బాధ్యతలు స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా రాజ్‌భవన్‌లో ఏర్పాట్లు చకచక సాగిపోతున్నాయి. నిన్న రాత్రి ప్రత్యేక విమానంలో విజయవాడకు చేరుకున్న నూతన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నసీర్‌ను సిఎం జగన్ రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వాగతం పలికారు. అనంతరం రాజ్‌భవన్ చేరుకున్న నూతన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నసీర్‌తో కొద్ది సేపు గడిపారు. రేపు నూతన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నసీర్ చేత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ప్రమాణ స్వీకారం చేయిస్తారు.



పట్టాభిని జైలుకు తరలిస్తున్న పోలీసులు

## రాజమండ్రి సెంట్రల్ జైలుకు పట్టాభి

**రాజమహేంద్రవరం రూరల్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** కృష్ణాజిల్లా గన్నవరం సంఘటనకు సంబంధించి తెలుగుదేశం అధికార ప్రతినిధి కోమ్మారెడ్డి పట్టాబిరామ్‌ను రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించారు. న్యాయమూర్తి అదేశాలమేరకు బుదవారం రాత్రి పోలీసులు సెంట్రల్‌జైలుకు తరలించారు. గన్నవరం ఘటనకు సంబందించి పట్టాభితో పాటు మరో పది మందిని ఇదే జైలుకు తరలించగా జూనియర్ సివిల్ జడ్జి అదేశాల మేరకు మంగళవారం రాత్రి విజయవాడ ప్రభుత్వ అసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. బుధవారం రిమాండ్‌లో భాగంగా విజయవాడ సబ్ జైలుకు తరలించగా అక్కడ జైలు గదులు ఖాళీగా లేనందున న్యాయమూర్తి అదేశాల మేరకు పట్టాభితో పాటు మిగిలినవారందరీనీ రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తీసుకువచ్చారు.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:23/02/23

DAY - SINGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 779865
2nd Prize Rs.7000/- 83107
3rd Prize Rs.3500/-
04468 06838 08418 21392 36210
37659 50713 51583 76800 79070
4th Prize Rs.200/-
1109 2127 2948 4445 4816 6670 8091
8564 9396 9984
5th Prize Rs.100/-
0935 1198 1478 5025 6626 7705 8482
8643 9544 9768
6th Prize Rs.50/-
0028 1481 2962 5157 6417 7815 9418
0124 1607 3028 5183 6538 7905 9578
0167 1658 3279 5200 6723 8087 9783
0363 1684 3395 5256 6782 8101 9819
0370 1754 3441 5280 6786 8230 9831
0383 1989 3471 5369 6885 8235 9881
0471 2167 3663 5459 6927 8314 9888
0476 2170 3726 5518 7125 8324 9941
0530 2196 3779 5877 7352 8366 9983
0537 2218 3857 5900 7459 8623 9991
0722 2263 4180 5911 7615 8769
0836 2319 4409 5936 7635 8880
1083 2561 4467 5982 7667 8986
1173 2635 4659 6296 7684 9059
1418 2720 4724 6336 7734 9410

DAY - KUIL SERIES Dr No:175
1st Prize Rs.100000/- 348271
2nd Prize Rs.7000/- 56244
3rd Prize Rs.3500/-
04540 14179 33285 49107 56736
58940 74339 75813 77581 90056
4th Prize Rs.200/-
0815 2209 3468 3661 3931 6966 9205
9244 9591 9938
5th Prize Rs.100/-
2284 3348 4185 5484 5904 6551 6744
7416 8809 9059
6th Prize Rs.50/-
0266 1938 3818 4715 6514 7702 9184
0288 2184 3863 4862 6690 7739 9309
0500 2281 3879 4940 6704 7760 9335
0637 2560 3910 5094 6757 7849 9368
0807 2631 3966 5119 6831 8164 9652
1010 2809 4002 5204 7052 8193 9696
1158 2938 4004 5207 7149 8198 9767
1178 2952 4017 5292 7166 8370 9769
1300 3219 4018 5492 7233 8433 9829
1401 3256 4303 5521 7455 8559 9845
1585 3317 4382 5821 7496 8575
1642 3345 4433 6043 7503 8611
1686 3538 4454 6060 7551 8835
1751 3550 4543 6223 7626 8866
1782 3715 4618 6266 7689 8988

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:23/02/23

DAY - ROSA SERIES Dr No:175
1st Prize Rs.100000/- 669396
2nd Prize Rs.7000/- 84838
3rd Prize Rs.3500/-
04920 06039 06758 16953 46637
48543 52277 70424 93950 98111
4th Prize Rs.200/-
0108 0161 1163 1731 3063 3071 3234
3617 6554 6933
5th Prize Rs.100/-
0097 0530 3073 3264 4810 5155 7468
8331 8492 8532
6th Prize Rs.50/-
0110 1413 3601 5375 6415 7695 9019
0127 1564 3736 5402 6436 7823 9140
0159 1701 3892 5404 6438 7966 9202
0433 1726 4119 5499 6498 8176 9212
0540 1851 4128 5540 6644 8191 9377
0588 1893 4362 5596 6699 8375 9549
0668 1949 4456 5735 6809 8465 9558
0690 2081 4540 5798 7004 8620 9767
0698 2188 4579 5820 7194 8625 9833
0726 2515 4734 5958 7365 8639 9932
1007 2524 4747 6010 7424 8640
1106 2544 4805 6116 7437 8668
1187 3047 4909 6187 7556 8735
1318 3429 4976 6238 7622 8779
1374 3533 5315 6334 7644 8972

DAY - DEAR SERIES Dr No:175
1st Prize Rs.100000/- 737842
2nd Prize Rs.7000/- 20772
3rd Prize Rs.3500/-
35038 35652 52395 57235 60891
61352 65485 66448 81856 98003
4th Prize Rs.200/-
1216 3002 3180 3533 3813 5000 5202
5744 7868 9250
5th Prize Rs.100/-
1068 2629 3958 5065 6268 6766 8473
9003 9006 9090
6th Prize Rs.50/-
0038 1524 2702 4257 5609 7463 9005
0117 1586 2727 4323 5629 7554 9107
0221 1610 2947 4361 5739 7575 9367
0224 1664 2967 4410 5807 7585 9381
0305 1747 2992 4468 5892 7612 9416
0340 1778 3004 4492 5898 7627 9586
0388 1860 3212 4694 6126 7710 9611
0447 1869 3239 4721 6133 7852 9619
0527 1907 3306 4910 6423 8246 9764
0704 2032 3369 5108 6616 8284 9999
0725 2166 3434 5236 6622 8659
0919 2401 3758 5375 6842 8691
1093 2474 3806 5474 6863 8697
1261 2475 4000 5493 7335 8733
1497 2479 4038 5545 7451 8946

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:23/02/23

DAY - THANGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 456728
2nd Prize Rs.7000/- 75570
3rd Prize Rs.3500/-
23978 27458 30153 45160 62749
64531 65268 85199 92711 93803
4th Prize Rs.200/-
0834 2012 4682 4767 5762 6851 7804
8135 9347 9699
5th Prize Rs.100/-
0045 0967 1860 3642 3821 4014 5148
6181 6480 7843
6th Prize Rs.50/-
0031 1532 3266 4079 5114 6892 8535
0034 1566 3315 4146 5246 7027 8648
0235 1623 3320 4283 5369 7096 8764
0505 2032 3343 4309 5552 7175 8817
0511 2091 3349 4443 5591 7262 8863
0657 2156 3727 4467 5620 7529 8911
0730 2157 3749 4527 5919 7655 9146
0775 2400 3798 4530 6040 7800 9169
1014 2483 3835 4644 6121 7891 9397
1020 2491 3844 4817 6151 7916 9785
1301 2704 3881 4896 6342 7967
1325 2707 3922 4905 6470 8071
1344 3102 3942 4946 6593 8118
1483 3153 4004 5010 6704 8285
1527 3256 4070 5031 6888 8364

DAY - VAIRAM SERIES Dr No:34
1st Prize Rs.50000/- 259634
2nd Prize Rs.7000/- 28543
3rd Prize Rs.3500/-
08640 14116 19105 35522 42380
45209 69231 72284 87206 93538
4th Prize Rs.200/-
0840 1688 2412 2494 2706 3949 8919
9473 9802 9815
5th Prize Rs.100/-
0498 0745 1532 2145 3237 4658 5167
5595 6663 7055
6th Prize Rs.50/-
0363 2005 3088 4444 6161 7351 8873
0477 2092 3478 4480 6254 7610 9220
0543 2152 3480 4542 6256 7710 9254
0605 2171 3550 4753 6350 7940 9324
0608 2287 3569 4933 6377 8018 9430
0691 2306 3647 5270 6599 8109 9436
0789 2349 3673 5364 6615 8156 9554
1006 2560 3699 5387 6711 8179 9725
1178 2588 3863 5389 6775 8216 9845
1366 2795 4037 5469 6862 8304 9915
1477 2863 4066 5478 6911 8305
1763 2952 4165 5545 7018 8425
1883 2965 4205 5605 7032 8643
1913 3039 4279 5900 7039 8688
1999 3051 4314 5921 7101 8731

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:23/02/23

DAY - NALLANERAM SERIES Dr No:175
1st Prize Rs.50000/- 489346
2nd Prize Rs.7000/- 08686
3rd Prize Rs.3500/-
11504 41007 60598 62444 66651
77099 78982 79312 90027 93172
4th Prize Rs.200/-
0676 0694 3548 3742 4097 4527 5337
6070 6286 9426
5th Prize Rs.100/-
1215 2992 4192 4982 6224 6752 6801
7411 9511 9813
6th Prize Rs.50/-
0099 1392 3051 4563 5649 7486 8941
0164 1456 3078 4655 5677 7809 9047
0226 1584 3158 4763 5817 7911 9145
0323 1731 3297 4827 5929 7921 9174
0479 1823 3552 4911 6025 8136 9354
0556 1936 3572 4944 6242 8155 9437
0603 2036 3653 4953 6819 8237 9587
0725 2048 3992 5091 6897 8519 9749
0731 2112 4117 5133 6902 8587 9818
0732 2134 4134 5312 7013 8599 9819
0795 2210 4165 5404 7039 8625
0957 2496 4231 5418 7085 8666
1164 2643 4257 5456 7113 8763
1180 2737 4375 5497 7194 8779
1360 3000 4534 5627 7448 8860

DAY - MANI SERIES Dr No:34
1st Prize Rs.50000/- 178532
2nd Prize Rs.7000/- 73733
3rd Prize Rs.3500/-
17623 21476 39422 50576 62556
79942 82109 94706 95563 96689
4th Prize Rs.200/-
2188 2943 2968 3958 4004 5416 7237
9496 9621 9882
5th Prize Rs.100/-
1215 2015 2483 4138 4733 5736 5855
5921 6511 6964
6th Prize Rs.50/-
0147 1939 3425 4786 6370 7886 9047
0165 1953 3510 4820 6408 8030 9068
0202 2129 3523 5101 6643 8052 9144
0494 2272 3638 5111 6675 8177 9194
0625 2503 4117 5148 6830 8262 9365
0638 2607 4176 5164 6845 8296 9378
0859 2672 4233 5238 7066 8354 9400
1246 2820 4276 5312 7089 8380 9731
1485 2843 4399 5382 7273 8482 9935
1604 2942 4420 5640 7278 8509 9949
1701 3007 4532 5773 7282 8735
1734 3178 4633 5895 7470 8802
1752 3249 4693 5930 7614 8874
1887 3342 4742 5949 7674 8931
1936 3395 4771 6069 7675 8996

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:23/02/23

DAY - KUMARAN SERIES Dr No:175
1st Prize Rs.50000/- 128447
2nd Prize Rs.7000/- 62439
3rd Prize Rs.3500/-
01770 05938 11339 23050 31562
42117 64513 65772 67703 76421
4th Prize Rs.200/-
0103 0169 1189 4571 4701 5639 6588
6788 6971 9298
5th Prize Rs.100/-
0855 1598 2324 2479 2767 3261 4588
8213 9271 9976
6th Prize Rs.50/-
0193 1644 3241 4344 6207 7778 9128
0380 1687 3280 4448 6244 7779 9158
0399 1758 3333 4531 6305 7825 9394
0410 1820 3449 4585 6524 7830 9420
0428 1856 3453 4613 6618 7947 9476
0498 2161 3505 4868 6640 8002 9827
0660 2372 3555 4967 6655 8230 9903
0711 2380 3671 4984 6674 8274 9915
0862 2419 3701 5016 7065 8335 9955
0945 2459 3870 5114 7093 8386 9982
0991 2748 3900 5323 7176 8393
1085 2872 3938 5355 7343 8587
1318 3068 4086 5676 7346 8909
1361 3098 4176 5776 7472 8970
1624 3230 4324 6153 7593 9040

DAY - VISHNU SERIES Dr No:175
1st Prize Rs.50000/- 837355
2nd Prize Rs.7000/- 57704
3rd Prize Rs.3500/-
05531 20011 26559 31652 35370
36696 46828 53314 61804 87065
4th Prize Rs.200/-
0381 0773 1692 2180 4555 4780 5415
9257 9296 9390
5th Prize Rs.100/-
0567 0974 2265 2480 2773 5872 6344
6557 6859 8352
6th Prize Rs.50/-
0110 1230 2647 4012 5698 7576 8600
0228 1265 2785 4025 5753 7770 8712
0367 1314 2794 4043 5843 7779 9028
0452 1470 2871 4048 6270 7805 9102
0459 1503 2885 4066 6409 7837 9189
0475 1675 2954 4741 6487 7882 9304
0549 1682 3024 4979 6721 7898 9343
0565 1730 3229 4988 6865 7925 9348
0569 1741 3326 5028 6945 7973 9859
0779 1993 3539 5129 7110 7983 9968
0780 2168 3569 5190 7120 8107
0782 2252 3617 5243 7306 8116
0788 2369 3673 5311 7336 8167
0951 2441 3692 5376 7385 8463
0963 2625 3750 5483 7540 8581

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:23/02/23

SWARNALAXMI SERIES Dr No:175
1st Prize Rs.50000/- 843634
2nd Prize Rs.7000/- 65300
3rd Prize Rs.3500/-
19771 21390 32509 43433 54111
65607 76944 87482 98120 98646
4th Prize Rs.200/-
1078 1146 1439 1747 2061 2539 3936
5913 6915 7188
5th Prize Rs.100/-
0016 0163 4510 4603 5008 5116 6133
8290 9254 9863
6th Prize Rs.50/-
0150 1620 3434 4932 6298 7636 9027
0179 1653 3771 4983 6320 7660 9174
0235 1674 3796 4996 6338 7795 9194
0260 1855 3811 5098 6579 7899 9430
0310 1868 3828 5281 6689 8004 9574
0442 1871 3950 5371 6790 8064 9611
0460 2038 4078 5390 6872 8072 9615
0646 2098 4341 5431 6888 8180 9741
0735 2168 4380 5452 6968 8210 9828
0867 2631 4384 5600 7017 8342 9856
0893 2658 4391 5891 7150 8347
0936 2660 4439 5904 7250 8697
1081 2727 4765 5953 7440 8837
1359 2733 4779 6172 7499 8838
1411 2885 4860 6293 7553 8993

DAY - LION SERIES Dr No:34
1st Prize Rs.50000/- 153543
2nd Prize Rs.7000/- 86393
3rd Prize Rs.3500/-
18344 29504 31636 42144 53977
64653 75306 86980 97116 97581
4th Prize Rs.200/-
1517 4443 4720 4870 4899 5958 6978
7360 8690 8860
5th Prize Rs.100/-
0564 3575 3840 4430 4871 5464 7584
7626 8032 9353
6th Prize Rs.50/-
0016 1939 2936 4556 5932 7556 8922
0036 2035 3050 4680 6111 7652 8969
0255 2040 3215 4701 6227 7676 8977
0488 2096 3261 4712 6233 7914 9024
0659 2111 3383 4974 6238 7970 9385
0718 2271 3503 4987 6367 8181 9400
0758 2406 3596 5092 6444 8418 9586
0825 2457 3614 5140 6513 8458 9792
0897 2619 3651 5286 6559 8530 9832
1035 2654 3754 5305 6593 8542 9895
1184 2661 3903 5307 6854 8596
1325 2760 4017 5504 6917 8619
1618 2840 4217 5534 7113 8723
1744 2880 4310 5806 7344 8767
1821 2918 4508 5835 7396 8821

# ఉద్యోగాలిచ్చే కంపెనీలు జగన్‌రెడ్డి తెచ్చారా?

≫ రేణిగుంటకు తీసుకువచ్చిన జోహో ఐటి కంపెనీ"అంటూ చూపారు. నీ హయాంలో ఒక్కకంపెనీ వచ్చిందా?అంటూ ప్రశ్నించారు. ఉన్న కంపెనీలను పక్కరాష్ట్రానికి తరిమేసి, ఉద్యోగాలు లేకుండా చేసిన జగన్‌రెడ్డికి, ఉద్యోగం వస్తే యువతీ యువకులు పడే అనందం గురించి తెలియాలి అనుకుంటే అత్యాశేనని ఎద్దేవాచేశారు. నా సెల్ఫీఛాలెంజ్ కొనసాగుతుందని, టిడిపి హయాంలో వచ్చిన కంపెనీల ముందు నేను సెల్ఫీ దిగుతాను. జగన్‌రెడ్డి తెచ్చిన లిక్కర్ కంపెనీలు తప్ప ఏమైనా ఉంటే సెల్ఫీ దిగి పోస్టుచేయాలని కోరుతున్నాను. అనంతరం పాదయాత్రగా రేణిగుంట మండలం గాజులమండ్యం వద్ద మాట్లాడుతూ ప్రజల బాధలు పోవాలంటే బాబు రావాలని లోకేష్ ప్రసంగించారు. చంద్రబాబు హయాంలో కంపెనీలు వస్తు జగన్ వీధికో జెబ్రాండ్ లిక్కర్‌షాపులు తెరిచాడని దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వంలో అందరూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యలు తెలుసుకునేందుకు వస్తే నన్ను అడ్డుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం హయాంలో జగన్, షర్మిల పాదయాత్రలు చేస్తే ఏనాడూ అడ్డుకోలేదని, ఇప్పుడు పాదయాత్రలో చిన్నగ్రామంలో నేను నోరుతెరిస్తే ప్యాలస్ పిల్లి వణికిపోతోందని అన్నారు. ఊరూరా తిరిగి హామీలు ఇచ్చిన జగన్ ఇప్పుడు అన్నీ మర్చిపోయాడని, ఇచ్చిన ప్రతి హామీ గుర్తుచేస్తా, ప్రతి మోసాన్ని ఎండగడతా అని అన్నారు. అనంతరం యాత్ర గురువారం మధ్యాహ్నం రేణిగుంటలోని వై కన్వెన్షన్‌కు చేరుకుంది. ఇక్కడ ఆర్ఎంపిలతో, యాదవ సామాజిక వర్గం ప్రతినిధులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్నామని, వ్యాపారాలు చేసుకోవడానికి ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వాలని యాదవులు కోరారు. సబ్సిడీ రుణాలు ఇవ్వాలని అన్నారు. రాజకీయంగా యాదవులకు మరింత ప్రోత్సాహం ఇవ్వాలని, కార్పొరేషన్ ద్వారా నిధులు రావడం లేదని, అవగాహన లేని వాళ్ల ఛైర్మన్లుగా చేయడం వల్ల పాలన దక్షతలేక అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన చెందారు. నారాలోకేష్ మాట్లాడుతూ పాలిచ్చే ఆవును కాదని, తన్నే దున్నపోతుని తెచ్చుకున్నారని, టిడిపి హయాంలో 278కోట్లు రూపాయలు యాదవ సామాజిక వర్గం సంక్షేమం కోసం ఖర్చుచేశామన్నారు. వైఎస్సార్సీ పాలనలో యాదవుల సంక్షేమం కోసం చేసింది సున్నాఅని, ఫెన్షన్లు, అమ్మఒడి కూడా యాదవుల ఖాతాలో రాస్తున్నారని వ్యంగ్యంగా అన్నారు. ఆదరణ పథకాన్ని నాశనం చేశారని, వెయ్యికోట్ల రూపాయలతో టిడిపి ప్రభుత్వం కొన్న పనిముట్లు కూడా వైఎస్సార్సీ ప్రభుత్వం పంచలేదని దుయ్యబట్టారు. బిసిలకు పుట్టినిల్లు టిడిపి అని, జగన్‌రెడ్డి ప్రభుత్వం బిసిల వెన్నెముక విరిచింది అన్నారు. రాష్ట్రంలో బిసిల సంక్షేమానికి ఎవరు ఎంత ఖర్చుచేశారని తాను చర్చకు సిద్ధమని, వైఎస్సార్సీ సిద్ధమా?అని లోకేష్ సవాల్ విసిరారు. కాగా గురువారం సాయంత్రం తిరుపతినగర శివార్లలోని ఓ ప్రైవేటు విడిది ప్రాంతానికి లోకేష్‌పాదయాత్ర చేరుకోవడంతో తిరుపతి తెలుగుదేశం శ్రేణులు ఘన స్వాగతం పలికారు.

# 6483.97 కోట్లు

≫నగదును జమ చేసు_న్నారన్నారు. ఇప్పటి వరకు 96 శాతం సొమ్మును రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ చేయటం జరిగిందన్నారు. 23-02-2023 న రూ.1,611.27 కోట్ల రూపాయిలను 1,70,203 రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా రైతులు తమ సొంత ఖరు ్చలతో గొనె సంచులు, హమాలిలు మరియు రవాణా ఏర్పాటు చేస్తే సదరు ఖర్చులు మద్దతు ధరతో పాటు 21 రోజుల లోపు చెల్లించబడుతుందన్నారు. గొనె సంచులు, హమాలిలు మరియు రవాణా చార్జీల తాలుకు రూ.91.26 కోట్లకు గాను రూ.79.68 కోట్లను రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ చేయటం జరిగిందన్నారు. 87 శాతం చెల్లింపులు జరిగాయన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి ఇబ్బంది కలగకుండా రైతులకు ఎల్లవేళలా రైతు భరోసా కేంద్ర వద ్ద అందుబాటులో ఉండి రైతులకు వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో అధికారులను నియమించి రైతులకు వచ్చిన సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవటం జరిగిందని ఏపీ పౌర సరఫరాల సంస్థ వీసీ మరియు మేనేజింగ్ డైరెక్టర్ జి.వీరపాండియన్ ప్రకటనలో తెలిపారు.

## వారం - వర్జ్యం

**24-2-2023 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కారి శతభిషం
పంచమి తె.05-13; రేవతి ఉ.08-15
వర్జ్యం తె.04-01 ల 5-35
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** యాత్రలు చేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది. పనులు పూర్తవుతాయి.

**వృషభం:** పనుల్లో ఆటంకాలుంటాయి. మానసిక చింతనకు లోనవుతారు.

**మిథునం:** సామాన్య ధన లాభం. మానసికంగా అలసిపోతారు.

**కర్కాటకం:** ఆర్థికంగా బాగుంటుంది. కుటుంబ సౌఖ్యం.

**సింహం:** సంతానాన్ని గురించి చర్చిస్తారు. సమస్యలు పరిష్కారమవుతాయి.

**కన్య:** ధార్మిక చింతన అలవడుతుంది. ఉన్నతాధికారులను కలుసుకుంటారు.

**తుల:** ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి. సామాన్య విజయం సాధిస్తారు.

**వృశ్చికం:** మనోవేదనకు లోనవుతారు. వృత్తి ఉద్యోగాల్లో ప్రతికూలతలుంటాయి.

**ధనుస్సు:** మానసిక చింతనకు లోనవుతారు. వృత్తి ఉద్యోగాల్లో వ్యతిరేకతలుంటాయి.

**మకరం:** వృధా సంచారం చేస్తారు. ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది.

**కుంభం:** విద్యార్థులకు అధిక శ్రమ. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించండి.

**మీనం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. దేవాలయ సందర్శన.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలు విజయవంతం



**ప్రభాతవార్త-శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలు 13రోజుల పాటు నిర్వహించటం ఆనవాయితి. ఈ ఏడాది ఆలయకార్యనిర్వహణాధికారి వికె సాగర్‌బాబు, స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి,ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన స్వల్పవ్యవధిలో ఆది నుంచి ప్రకటించినట్లుగానే బ్రహ్మోత్సవాల్ని గతం కన్నా భిన్నంగా నిర్వహించి శభాష్ అనిపించుకున్నారు.అయితే ఈ ఉత్సవాలను విజయవంతం చేయటానికి ఆలయంలోని అందరి సహకారం తొడ్పడింది. వారే కాక కీలకంగా మున్సిపాలిటి, విద్యుత్, పోలీసు, రెవెన్యూశాఖల అధికారులు ఆలయాధికారులతో ఎంతో సహకరించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఏ మాత్రం అనుభవం లేని ఇఓ వికె సాగర్‌బాబు, శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి సూచనలతో ఎంతో చక్కగా ప్రణాళికా బద్ధంగా రూపకల్పన చేసుకున్నారు. సిబ్బందికి బాధ్యతలు అప్పగించారు. ఉత్సవాలు, మహాశివరాత్రి జనజాగరణ, రథోత్సవం, తెప్పోత్సం, రోజువారి ఊరేగింపులు, ప్రసాదాలు, పారిశుధ్యం, విఐపిల దర్శనాలు ఇలా ఎక్కడికక్కడ బాధ్యతలు అప్పగించి తేడాలొస్తే మీరే ఇంటికి వెళతారని ప్రకటించారు. శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల్ని విజయవంతం చేయటానికి తన సిబ్బంది రేయింబవళ్లు కష్టపడి పని చేశారు.అందరి సహకారం ఉండటంతోనే విజయవంతంచేయగల్గినాము. ఏ ఒక్కరి వల్లనో ఉత్సవాలు సాగవు. ఆలయంలో పని చేసే చిరుద్యోగి నుంచి ఉన్నతాధికారుల వరకు ఈ ఉత్సవాలు తమ ఇంటిలోని కార్యక్రమంగా నిర్వహించబట్టే సత్ఫలితాలు వచ్చాయి. భక్తుల్ని సుదర్శనం అవకాశం కల్పించగల్గినాము. ప్రతి అంశంలోనూ ఎంతోజాగురూకత తీసుకున్నారు.

**మాకు అప్పగించిన పనులు మేము నిర్వహించాము**

ఏదైనా పనులు అనుకుంటే పట్టువదలని అధికారిగా ఇఓ పని చేశారు. మా చేత పనులు చేయించారు. ఆయన కొత్త కావటంతో గతంలో ఏం చేశారు. ఈ సారి మనం ఏం చేయాలి? అనే ప్రణాళికా బద్ధంగా వ్యవహారించారు. రేయింబవళ్ళు కార్యాలయంలోనే కూర్చొని పనులు పర్యవేక్షించారు. పూల అలంకరాలకు అయితే రెండు రోజులు రాత్రి పగలు ఇఓనే కూర్చొని నిర్వహించారు. అంతేకాక స్థానిక వివిధ శాఖల అధికారులు శాసనసభ్యుడు చొరవతో విజయవంతం చేయగల్గినాము.

**ఇంజనీరింగ్ విభాగం సేవలు అనిర్వచనీయం:ఇఇ**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం కావటానికి మరో పిల్లర్‌గా ఇంజనీరింగ్ విభాగం. తమను నడిపించటంలో ప్రణాళికాబద్ధంగా ఇఓ, శాసనసభ్యులు,ఎంతో సహకరించారు.మహాశివరాత్రి రోజు భక్తులకు సుదర్శనం ఏర్పాటుకు క్యూలైన్లు ఏర్పాటులో ఆయన చూపిన చొరవ ప్రశంసనీయం.అలాగే భక్తులకు కనీస సదుపాయాలు కల్పించటంలో ఎప్పటి కప్పుడు తన సిబ్బందిని పరుగులు తీయించారు.

**ప్రయాణీకులకు మెరుగైన సేవలందించాం**

శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలంటే జిల్లాలోనే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలి వస్తారు. వారికి ఈ సారి సేవలందించటంలో తన సిబ్బంది ఎంతో చొరవ చూపారు. ముఖ్యంగా తమిళనాడు నుంచి బస్సులు నడపటంలోనూ, మారుమూల గ్రామాలకు బస్సులు నడపటంలో విజయం సాధించాము.



# ఆగమోక్తంగా ధ్వజావరోహణం

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఆలయంలోని స్వామి గర్బగుడి ఎదురుగా ధ్వజావరోహణ కార్యక్రమాలు రాత్రి ఏడు గంటల వరకు జరిగాయి. ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్బంగా ప్రారంభంలో యాగశాలలో ఏర్పాటు చేసిన కలశాలకు ప్రత్యేక పూజలు జరిపారు. తరువాత స్వామి గర్భగుడి ఎదురుగా శాస్త్రోక్తంగా పూజలు జరిపారు.అక్కడ ఏర్పాటు చేసిన హోమాలు, కలశాలల్లోని నీటితో స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు అభిషేకాలు జరిపారు.తరువాత స్వామి అమ్మవార్లను ఊరేగింపుకు అలంకార మండపంలో రాజేష్ గురుకుల్, సూరి గురుకుల్‌లు చక్కగా ముస్తాబు చేసారు. అక్కడ నుంచి ఆలయ సంప్రదాయం ప్రకారం పాతాళ వినాయక ఆలయం నుంచి శివయ్యగోపురం గుండా రాజగోపురం నుంచి స్వామి అమ్మవార్లను వాహనాల మండపం వద్దకు చేర్చారు. అక్కడ స్వామివారిని సింహాసనం వాహనంపై అమ్మవారినిసింహావాహనంపై ప్రతిష్టించారు.

**ధ్వజావరోహణం**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో ఈ నెల 14న ధ్వజారోహణకు సంబంధించి ధ్వజ స్థంభంపై అధిరోహించిన భక్తులు సమర్పించిన చీరలను మళ్లీ భక్తులకు చేర్పించుటకు ధ్వజావరోహణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకులు సారధ్యంలో నిర్వహించారు. వేద పండితులు వేద మంత్రాలను చదువుతుండగా ఆలయ సంప్రదాయం మేరకు ఉత్సవాలను నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు అభిషేకం నైవేద్యం సమర్పించి ధ్వజావరోహణ కార్య క్రమాలను జరిపారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కార్య నిర్వహాణాధికారి వికె సాగర్‌బాబు, ఇఇ మురళీ ధర్‌రెడ్డి. ఎఇఓ సతీష్‌మాలిక్ టెంపుల్ సూరింటెండెంట్ లోకేష్‌రెడ్డి, ఇన్స్‌పెక్టర్ సుదర్శనం, తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## నేడు వెంకన్న ఆర్జితసేవా వర్చువల్ టిక్కెట్లు విడుదల

### రూ.300 ఎస్ఇడి కోటా విడుదల

**తిరుమల, ఫిబ్రవరి 23ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న మార్చి నెలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, మార్చినెలకు సంబంధించి వర్చువల్ ఆర్జితసేవల టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది.

300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లను శుక్రవారం(నేటి) ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో రోజుకు 25వేల టిక్కెట్లు విడుదల చేస్తుండగా, మార్చినెలకు సంబంధించి స్వామివారి వర్చువల్ ఆర్జితసేవల టిక్కెట్లును మధ్యాహ్నం 4గంటలకు విడుదల చేస్తోంది. ఈ టిక్కెట్లన్నీ పూర్తిగా సామాన్యభక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా టిటిడి అధికారులు చర్యలు తీసుకున్నారు. అలాగే ఏప్రిల్, మే నెలలకు సంబంధించిన అంగప్రదక్షణ టోకెన్లను నేటి మధ్యాహ్నం 2గంటలకు టోకెన్లు ఉచితంగా విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప) 750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. భక్తులు "తిరుపతిబాలాజీ.ఎపి.జివోవి,ఇన్" వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలి.

### ఎస్వీబిసి హిందీ ఛానెల్

## ప్రచారానికి జియో సహకారం

### టిటిడి ఇఓ ధర్మారెడ్డి


**తిరుమల, ఫిబ్రవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి వైభవాన్ని దేశమంతటా ప్రచారంచేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి అధికారులతో సమీక్షించారు. హిందూ సనాతన ధర్మప్రచారంలో భాగంగా తిరుమల, ఇతర అనుబంధ ఆలయాల్లో నిర్వహిస్తున్న వివిధ సేవలు, కైంకర్యాలు, పండుగలు, ధార్మిక కార్యక్రమాలను దేశవ్యాప్తంగా ఉన్న ప్రతి భక్తుని చెంతకు తీసుకెళ్లాలన్న ప్రధాన ఉద్దేశ్యంతో శ్రీవేంకటేశ్వర భక్తిఛానెల్ ప్రారంభమైందన్నారు. ఎస్వీబిసి తెలుగు,తమిళం,కన్నడ ఛానళ్లు ఇప్పటికే విశేష ప్రజాదరణ పొందాయన్నారు. ఎస్వీబిసి హిందీ ఛానల్‌కు కూడా ప్రాచుర్యం కల్పించేందుకు హిందీ మాట్లాడే ప్రాంతాలలో జియో వేదిక అవసరమన్నారు.

జియో ఫైబర్ నెట్ ప్లాట్‌ఫారమ్‌లో ఎస్వీబిసి హిందీ ఛానల్‌ను ప్రసారం చేయడం, ఎస్వీబిసి ఆన్‌లైన్ రేడియోకు ప్రాచుర్యం కల్పించడంపై జియో అధికారులతో చర్చించాలని ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, .జియో ప్రతినిధులు పాల్గొన్నారు.

# టిటిడి రెవెన్యూలో అవినీతి తిమింగలం!

## డిపాజిట్ నగదు తిరిగి ఇచ్చేందుకు లంచం

### విజిలెన్స్‌కు చిక్కిన సీనియర్ అసిస్టెంట్



**తిరుపతి,ఫిబ్రవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం రెవెన్యూ విభాగంలో అవినీతి తిమింగలం ఉద్యోగి బాగోతం తాజాగా వెలుగుచూసింది. బ్రతుకు దెరువుకోసం అద్దెకు తీసుకున్న దుకాణానికి చెల్లించిన సెక్యూరిటీ డిపాజిట్ నగదును దుకాణం ఖాళీచేసినా తిరిగి ఆ వ్యాపారికి ఇవ్వడానికి లంచం డిమాండ్ చేసిన రెవెన్యూ ఉద్యోగి లీల ఇది. నియమనిబంధనల ప్రకారం చెల్లించిన భారీమొత్తం డిపాజిట్‌ను తిరిగి అందుకునేందుకు లంచం ఇవ్వాల్సి రావడంతో ఆ వ్యాపారి టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ విభాగంలో విజిలెన్స్ వింగ్‌కు ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదుతో విజిలెన్స్ వింగ్ అధికారులు పథకం ప్రకారం అవినీతి ఉద్యోగిని 40వేల రూపాయలు లంచం నగదు తీసుకుంటూ ఇటీవల పట్టుబడటం తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలోనే సంచలనంగా మారింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుమల,తిరుపతి, తిరుచానూరు. పరిసరాల్లోని ఆలయాలకు అనుబంధంగా వాణిజ్య సముదాయాలను నిర్మించి పలురకాలుగా దుకాణాలను అద్దెకు కేటాయిస్తుంది. ఇందుకోసం టిటిడి ఎస్టేట్ విభాగం, రెవెన్యూ విభాగాలు సంయుక్తంగా టెండర్లు పిలుస్తారు. నిత్యం యాత్రికులు, భక్తుల రద్దీగా ఉండే తిరుపతిలోని శ్రీనివాసం వసతి సముదాయం, గోవిందరాజస్వామి ఆలయం,భూదేవి కాంప్లెక్స్ ప్రాంతంలో,కళాశాలలు ,విశ్వవిద్యాలయాలకు అనుబంధంగా క్యాంటీన్‌లను, దుకాణాలు ఉన్నాయి.ఈ దుకాణాలను ఏడాదికో, రెండేళ్ళకో అద్దె ప్రాతిపదికన టెండర్ ద్వారా కేటాయిస్తారు. టిటిడి యాజమాన్యం సూచించిన నియమ నిబంధనల మేరకు టెండర్ దాఖలు చేసిన వ్యాపారికి దుకాణాలను కేటాయిస్తారు. ఇలా తిరుపతిలోని శ్రీనివాసం వసతి సముదాయంలో తిరుపతికి చెందిన జానకిరామ్ దుకాణం నంబర్ 6ను అద్దెప్రాతిపదికన పొందాడు. ఇందుకుగాను టిటిడికి 5లక్షల రూపాయలు నగదు సెక్యూరిటీ డిపాజిట్ రూపంలో చెల్లించాడు. దుకాణాన్ని 2022 ఆగస్టు వరకు నడుపుకున్నాడు. టెండర్ కాలం ముగియడంతో దుకాణాన్ని వ్యాపారి మూసేశాడు. గత ఏడాది ఆగస్టు నుంచి కట్టిన డిపాజిట్ నగదు ఫైల్ ప్రాసెస్ చేయడం కోసం తరచూ తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం చుట్టూ ,రెవెన్యూ విభాగం అధికారులను కలసి ప్రదక్షిణలు చేస్తున్నాడు. ఈ దుకాణాల టెండర్‌లు పర్యవేక్షించే రెవెన్యూ విభాగం సీనియర్ అసిస్టెంట్ నవీన్‌ను జానకిరామ్ సంప్రదించాడు.

కట్టిన డిపాజిట్ 5లక్షలు రూపాయలు తిరిగి ఇవ్వాలంటే 40 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశాడు. అసలే అప్పుల్లో కూరుకుని వడ్డీ చెల్లించలేని ఇబ్బందుల్లో ఉన్నవ్యాపారి తాను టిటిడికి చెల్లించిన డిపాజిట్ నగదుకు లంచం ఇవ్వాల్సి రావడంపై మథనపడ్డాడు. ఈ విషయంపై విజిలెన్స్ వింగ్ అధికారులను సంప్రదించి ఫిర్యాదు చేశాడు. ఈ వింగ్ అధికారులు విజిఓ గిరిధర్, విఐ సిబ్బంది నవీన్‌ను లంచం నగదుతోబాటు పట్టుకున్నారు. తదుపరి ఈ కేసు విషయంగా టిటిడి ఇఒ,జెఇఒలకు నివేదిక సమర్పించారు. నివేదిక ఆధారంగా శాఖాపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.

# బాలికలు, బాలింతల్లో రక్తహీనత నియంత్రణకు కార్యచరణ

## వైద్య ఆరోగ్యశాఖామంత్రి విడదల రజని



**విజయవాడ,ఫిబ్రవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** బాలికలు, బాలింతల్లో అత్యధికంగా కన్పిస్తున్న రక్తహీనత సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యచరణను చేపట్టినట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని తెలిపారు.ఇందుకు అనుగుణంగా విరివి బి-12 విటమిన్ మాత్రలను పంపిణీ చేసేందుకు ప్రత్యక్ష ప్రణాళికను అమలు చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి రజని మీడియాకు తెలిపారు.ఇందుకు సంబంధించి అంశాలపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించినట్లు వివరించారు.మూడు నెలల కోర్సుగా బి-12 విటమిన్ మాత్రలను వాడటం ద్వారా రక్తహీనతను తగ్గించవచ్చునన్నారు.ఈ విధానాన్ని మొదట ప్రయోగాత్మకంగా ఎంపిక చేసిన జిల్లాల్లో అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.పాఠశాల విద్యార్థినులకు న్యాప్‌కిన్స్ పంపిణీకి సంబంధించిన చర్యలపై విద్యాశాఖా అధికారులతో త్వరలో సమావేశం కానున్నట్లు వివరించారు. ఇంటర్ చదివే విద్యార్థినిలకు కూడా శానిటరీ నాప్‌కిన్స్ పంపిణీ చేయాలనుకుంటున్నామన్నారు. ప్రస్తుతం ఈ విషయం పరిశీలనలో ఉందని తెలిపారు.మాతా,శిశు ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ద చేపట్టామన్నారు.సురక్షిత ప్రసవాలను ప్రోత్సహించే దిశలో చర్యలు చేపట్టామన్నారు. మాతా శిశు మరణాలను నియంత్రించడంలో రాష్ట్రం జాతీయ స్థాయిలో ముందంజలో ఉందన్నారు. ఇది సుస్థిరాభివృద్ధి సూచీకలో కీలక అంశంగా గుర్తింపు పొందిందన్నారు.

రాష్ట్రంలో 99.66శాతం ప్రసవాలు ఆస్పత్రుల్లో జరుగుతున్నాయన్నారు. వీటిని వంద శాతం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ఆస్పత్రుల నుంచి బాలింతలను తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఇళ్లకు చేరుస్తున్నామన్నారు.గర్భిణీలను వారి ప్రసవాని నిర్దేశించిన తేదీ నాటికి ఆస్పత్రికి తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా తీసుకుని వచ్చే ప్రయత్నం జరుగుతుందన్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బందిని పూర్తి స్థాయిలో భాగస్వాములను చేసినట్లు తెలిపారు. ఇప్పటికే వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలను సిఎం జగన్ ఆదేశాలకనుగుణంగా అమలు చేస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి అందుబాటులో ఉండే విధంగా వైద్యశాలలను ఏర్పాటు చేసామన్నారు.ప్రతి పల్లెలోను,పట్టణాలు,నగరాల్లోను క్షేత్ర స్థాయిలో వైద్యం అందించేందుకు విలేజీ/వార్డు క్లినిక్‌లు అందుబాటులోకి వచ్చాయన్నారు.ఈ విషయంలో ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహిస్తున్నామన్నారు.మార్చి నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.వైద్యం సేవలపై పూర్తి దృష్టి పెట్టి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

## చెన్నై పద్మావతి అమ్మవారి ఆలయంలో నూతన ధ్వజస్తంభం ప్రతిష్ట

**తిరుమల,ఫిబ్రవరి 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న తమిళనాడు చెన్నైలోని జిఎన్‌టి రోడ్డులో ఉన్న పద్మావతి అమ్మవారి ఆలయంలో నూతన ధ్వజస్తంభం ప్రతిష్టాపన జరిగింది. గురువారం ఉదయం సుముహూర్తాన శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణల నడుమ నూతన ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించారు. టిటిడి పాంచరాత్ర ఆగమ సలహాదారుడు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, చెన్నై స్థానిక సలహామండలి అధ్యక్షుడు ఎజె శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ధ్వజస్తంభానికి రక్షాబంధనం, కళావాహనం చేసి నవధాన్యాలు, నవరత్నాలు, నవలోహాలతో ప్రతిష్ట చేశారు. అలాగే కూర్మ, కుబేర, మహాలక్ష్మి యంత్రస్థాపన జరిగింది.

## ఆల్ ఇండియా చిత్రలేఖన పోటీల్లో బంగారు పతకాలు



రాజవొమ్మంగి విద్యార్థులకు పత్రాలను అందిస్తున్న హెచ్.ఎం శ్రీనివాసరావు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** నెల్లూరు అమీర్ ఆర్ట్ అకాడమీ వారు జనవరిలో ఆంధ్ర, తెలంగాణా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 3వేల మంది విద్యార్థులకు నిర్వహించిన ఆల్ఇండియా చిత్రలేఖన పోటీల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి బంగారు పధకాలు, బాలచిత్ర కళాశ్రీ అవార్డులను సాధించారు. ఈబంగారు పధకాలు, అవార్డు పత్రాలను గురువారం రాజవొమ్మంగి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు హెచ్.ఎం. శ్రీనివాసరావు అందించారు. ఈఉన్నతపాఠశాల నుండి 45 మంది విద్యార్థులు చిత్రలేఖన పోటీలకు తలపడ్డారు. చిత్రలేఖన ఉపాధ్యాయుడు మిరియాల కొండబాబుకు కూడా ఆర్ట్ గురు అవార్డు రావడంతో ప్రధానోపాద్యాయులు అభినందించారు. ప్రతిభను చాటిన విద్యార్థినులు టి.హారిక, ఇ.యస్.యస్.యస్. హనిప్రియ, టి.కామేశ్వరి, ఎన్.శ్రీదుర్గ, కె.వీరలక్ష్మి, పి.అపర్ణలను ఉపాధ్యాయులు అందరూ అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్.వి.వి.యస్.మూర్తి, బొరగా అర్జమ్మ, జి.నూకరాజు, యం.సన్యాసమ్మ, కె.నాగరాజు, లోవయ్య, కె.సత్యంబాబు పాల్గొన్నారు.

### చిగిచెర్ల-ధర్మవరం డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గాలపై

## రైళ్ల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్



చిగిచెర్ల-ధర్మవరం డబ్లింగ్, విద్యుదీకరణ ప్రాజెక్టును విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్న రైల్వే భద్రతా కమిషనర్ అభయ్‌కుమార్ రాయ్

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో మరో కీలక రైల్వే సెక్షన్‌లో డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గాలు తాజాగా అందుబాటులోకి వచ్చాయి. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని గుత్తి-ధర్మవరం సెక్షన్, దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో కీలకమైన సెక్షన్లలో ఒకటి. ఈ సెక్షన్ మొత్తం నిడివి 90 కిలోమీటర్లు. ఈ సెక్షన్‌లో డబ్లింగ్ విద్యుత్ రైలు మార్గం పనులను పూర్తి చేసేందుకు రైల్వే శాఖ రూ.636.38కోట్ల రూపాయలను మంజూరు చేసింది. దీంతో ఈమార్గంలో కల్లూరు-గార్లదిన్నెల మధ్య 13 కిలోమీటర్ల డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గం పనులను 2019 సెప్టెంబర్‌లో పూర్తి చేయగా, చిగిచెర్ల-జంగాలపల్లి మధ్య 11 కిలోమీటర్లను 2020 జూన్‌లోను, గార్లదిన్నె-తాటిచెర్ల మధ్య 09 కి.మీ.లను 2020 నవంబర్‌లోను, తాటిచెర్ల-జంగాలపల్లిల మధ్య 19 కి.మీ.లను 2022 ఆగస్టులో, కల్లూరు-గుత్తిల మధ్య 27 కి.మీ.లను కూడా 2022 ఆగస్టులోనే పూర్తి చేయగా, తాజాగా ప్రస్తుతం చిగిచెర్ల-ధర్మవరం మధ్య 10.55 రూట్ కిలోమీటర్లు (12.66ట్రాక్ కిలోమీటర్లు)లో డబ్లింగ్ రైలు మార్గాన్ని దక్షిణ మధ్య రైల్వే నిర్మాణాల విభాగం, విద్యుత్ రైలు మార్గం పనులను రైట్స్ సంస్థలు పూర్తి స్థాయి నిబద్ధతతో, రేయింబవళ్లా యుద్ధ ప్రతిపాదికన పనులను పూర్తి గావించారు. దీంతో రైల్వే భద్రతా కమిషనర్ అభయ్‌కుమార్‌రాయ్, డిప్యూటీ సిఆర్ఎస్ శ్రీనివాసరావులు తన బృందంతో కలిసి రైల్వే భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా పనులు జరిగాయా, లేదా అనే అంశంపై విస్తృత తనిఖీలు నిర్వహజంచారు.

దక్షిణ మధ్య రైల్వే జోన్‌కు చెందిన సంబంధిత ఉన్నతాధికా రులు, పిడి మిశ్రా, నీరజ్ అగర్వాల్, సాయి ప్రసాద్, వరుణ్‌బాబు, సిహెచ్ఎస్ రెడ్డి, బికె.అగ ర్వాల్, బి.బ్రమ్హానందారెడ్డి, యం.రణధీర్ రెడ్డి, గుంతకల్లు రైల్వే డిసెంబర్‌కు చెందిన డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డి, అదనపు డిఆర్ఎం సుధాకర్, డివిజన్‌కు చెందిన ఆయా విభాగల సంబంధిత ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినేటర్లు అధిక సంఖ్యలోరైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో ముగిసిన లోకేష్ పాదయాత్ర

## నియోజకవర్గ ప్రజలకు హామీల వరద



పాదయాత్రలో రైతులు రోడ్డపై ఎండబెట్టిన వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలో కేష్‌బాబు 'యువగళం' పాదయాత్ర మూడు రోజుల పాటు శ్రీకాళమస్తి నియోజకవర్గంలో ఆటు పోటుల మధ్య సాగింది. అయితే ఆయన పాదయాత్రకు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి చక్కటి ఏర్పాట్లు చేసారు. ఈ పాదయాత్రకు పోలీసులు అడుగడుగునా ఆటంకాలు కల్పించారు. నియోజకవర్గంలో ప్రవేశించినప్పటి నుంచి పోలీసుల ఆంక్షలు పెరిగాయి. గతంలో ఏ రాజకీయ పార్టీకి ఎదురుకాని చేదు అనుభవాలు నారాలోకేష్‌కు ఎదురైంది. మాట్లాడటానికి మైకులు అనుమతించలేదు. ఇక పాదయాత్ర ఈ మర్గాంలో సాగకూడదని ఆంక్షలు.మరో వైపు ప్లేక్సీలు ఏర్పాటు చేయరాదని మరో ఆంక్ష. ఇలా ఆంక్షలు విదించారు. అంతేకాక స్వామి అమ్మవార్ల దర్శనాలకు కూడా ఆంక్షలు విధించారు. స్వామి అమ్మవార్లను దర్శనాలకు బందోబస్తు కల్పించలేమంటూ తిరస్కరించారు.దాంతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకోలేకపోయారు. పైగా రూట్ మారి పయనించారని పోలీసులు కేసులు కూడా నమోదు చేసారు.ఎన్ని అడ్డంకులు వచ్చినా తగ్గేదేలే అంటూ ముందుకు సాగారు.అయితే ఆయన పాదయాత్రకు గ్రామాల్లో ప్రజలు భారీ ఎత్తున స్వాగతం పలికారు.

**శ్రీకాళహస్తి ప్రజలకు లోకేష్ ఇచ్చిన హామీలివే!**

- మైనారిటి ముస్లింలకు అత్యధిక ప్రాధాన్యత: ఆర్థిక,సామాజిక గుర్తింపుకు భరోసా, ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు
- మైనారిటి ముస్లిం మహిళలకు ప్రత్యేక రెసిడెన్షియల్ పాఠశాల
- షాది తోఫా, రంజాన్ తోఫాలను పునరుద్ధరణ
- రైతులకు వ్యవసాయాన్ని ఉపాధి పథకంతో లింక్ చేయటం
- తొండమనాడుచెరువులో చేపలు పట్టుకొనుటకు టెండర్ విధానం పునరుద్ధరించుట
- రైతులకు సాగునీరందించుటకు ఎంతో కాలంగా ఆచరణకు నోచుకొని సోమశిల-స్వర్ణముఖి కాలువను ఏడాది లోపల పూర్తి చేయిస్తాం.
- రైతులకు సేంద్రీయ వ్యవసాయాన్ని అందించటం. అంతేకాక రైతులకు గిట్టుబాటు ధరలు, పంట వేసినప్పటి నుంచి అమ్ముకునే వరకు ఒకే ధర
- రైతులు పండించిన పంటలను దాచిపెట్టుకొని మద్దతు ధర వచ్చినపుడు అమ్ముకోవటానికి కోల్డ్ స్టోరేజ్
- అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోప్రతి గ్రామానికి మంచినీటి సదుపాయం.
- ఇసుక అక్రమరవాణాపై ఉక్కుపాదం: స్వర్ణముఖి పరిరక్షణకు ప్రణాళిక
- వన్నెకుల క్షత్రియులకు రేణిగుంట వద్ద 5 ఎకరాల భూమి కేటాయించి. చేతి వృత్తుల వారికి ప్రోత్సహం
- స్కిట్ కళాశాల పునరుద్ధరణ: ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు సర్టిఫికేట్లు జారి
- గాండ్ల తేలికులకు ఆర్థిక వెసులుబాటు కల్పించుటకు భరోసా.

ఇలా భరోసా ఇస్తూ అధికార పార్టీ విధానాలను దుయ్యబడుతూ ముందుకు సాగారు. నియోజకవర్గంలో చివరి సమావేశం సందర్బంగా రభస చోటు చేసుకుంది. అక్కడ ఓ సిఐ తీరును తీవ్రంగా పరిగణించారు. మా ఓర్పును సహనాన్ని పరీక్షించవద్దంటూ, చంద్రబాబునాయుడు చిటికేస్తే మా ప్రతాపం ఏమిటో చూపుతామంటూ పౌరుషంగా ఛాలెంజ్ విసిరారు. పాపానాయుడుపేట సభతో ఆయన పాదయాత్ర ముగిసింది.

వార్త

ఉపయోగపడని శాంతికంటే
ఉపయోగపడే సంఘర్షణ మేలు.
–గోర్కి

# ఉల్లి రైతుల ఇక్కట్లు!

వర్షం వస్తుంది తల కడుక్కుందామని వెళ్లితే వడగండ్లు పడ్డాయట అలావుంది దేశంలో రైతుల పరిస్థితి. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని, వారి అభ్యున్నతే తమ లక్ష్యమని, వ్యవసాయం లేనిదే ప్రగతి లేదని, రైతుల ఆదాయాన్ని ఐదేళ్లలో రెట్టింపుచేస్తామని లాంటి మాటలు, హామీలతో మోసపోవడం పరిపాటిగా జరుగుతున్నది. పాలకుల మాటలకు, చేతలకు పొంతనలేకుండాపోతున్నది. విత్తే దగ్గర నుండి విక్రయించేవరకు అన్నీ ఇబ్బందులే. గతంలో పంటలు దిగుబడి వచ్చిన తర్వాత ఊపిరి పీల్చుకునేవారు. ఇప్పుడు విక్రయించి డబ్బులు చేతికి వచ్చేవరకు నమ్మకం లేని పరిస్థితులు ఏర్పడ్డాయి. అన్ని సమస్యలు ఎలా ఉన్నా గిట్టుబాటు కాకపోవడం వ్యవసాయం నష్టాల ఊబిలో దిగబడిపోతున్నది. ఎరువులు, క్రిమిసంహారక మందులతోపాటు కూలీల రేట్లు ఒకటేమిటి పెట్టుబడుల్లో అన్నిరకాలుగా వ్యయం పెరిగిపోయింది. అందుకు తగినట్టుగా రైతుల ఉత్పత్తులకు ధరలు పెరగలేదు. ఫలితంగా వ్యవసాయం చేస్తేనే నష్టం వచ్చే పరిస్థితులు దాపురించాయి. ఈ పంట, ఆ పంట అనికాదు. ఏ పంటనైనా తీసుకున్నా రైతుల వద్ద ఉత్పత్తులు ఉన్నప్పుడు ధరలు పాతాళలోకంలో ఉంటాయి. రైతుల నుండి దళారులకు, వ్యాపారుల గోదాముల్లోకి చేరిన తర్వాత ఆకాశానికి చేరుతున్నాయి. ఇది ఇప్పటికిప్పుడు ఆరంభం కాకపోయినా ఏనాటి నుంచో కొనసాగుతున్నది. మొన్న పత్తిరైతులు, పొగాకు రైతులు నిన్న మిర్చి రైతులు, ఒకరేమిటి అన్ని పంటల రైతుల పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ఇప్పుడు దేశంలో ఉల్లిరైతుల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. మహారాష్ట్రలో ఉల్లిరైతులు ధర్నాకు దిగారు. మొన్నటి వరకు కిలో ఎనభై రూపాయల వరకు ఉన్నఉల్లిధర నేడు ఒక్కసారిగా ఇరవై రూపాయలకు పడిపోయింది. ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ప్రకారం ఈ పంటల సాగు, ఉత్పత్తుల నిల్వలు క్రమబద్ధీకరణ చేయకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయేమోననిపిస్తున్నది. వాస్తవంగా ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లో రైతులు ఉల్లి పండిస్తున్నారు. ఉల్లి దిగుబడుల్లో దాదాపు సగం వాటా చైనా, భారత్‌దే. ప్రపంచంలో ఐదోవంతు పంట పండించే భారత్‌లో ఉల్లి రైతులు ఇప్పుడు భారీ నష్టాల ఊబిలో కూరుకుపోయారు. దిగుబడుల్లో రెండోస్థానంలో ఉన్న భారత్ ఉత్పాదకతలో 90వస్థానంలో వెలవెల్లాడుతున్నది. సాంకేతికమైన సహాయం లేక ఏనాటి నుంచో కొనసాగుతున్న పాతకాలపు విధానాలతో సాగు చేస్తూ మనదేశంలో రైతులు హెక్టారుకు దాదాపు పదిహేను టన్నులు పండిస్తుంటే ఐర్లాండ్‌లో ఆ రైతులు అరవైఏడు టన్నులకు పైగా పండిస్తూ అగ్రస్థానంలో ఉన్నారు. భారత్‌లో ప్రస్తుతం తలసరి వార్షిక ఉల్లి వినియోగం దాదాపు ఏడు కిలోలని జాతీయ ఉల్లి,అల్లం పరిశోధనా సంస్థ (డీఓజీఆర్) గతంలో వెల్లడించింది. దేశజనాభా 2020–50 నాటికి 170 కోట్లకు చేరుతుందని అప్పటికీ తలసరి వినియోగం దాదాపు పన్నెండు కిలోలకు చేరుతుందని అంచనా. అప్పటి అవసరాలకు తగినట్టుగా ఉల్లిసాగు, ఉత్పాదకత పెరిగే అవకాశాలు కన్పించడం లేదు. అధికారిక లెక్కల ప్రకారమే ఆనాటి దేశప్రజల అవసరాలు తీరాలంటే యేటా దాదాపు రెండుకోట్ల ఎనభైఐదు లక్షలటన్నుల ఉల్లిపాయలు మన రైతులు పండించాలి. ఉత్పాదకత రేటు కనీసం ఇరవైఒక్క టన్నులకు చేరాలి. ఐరోపా, అమెరికా దేశాల్లో వచ్చినంత ఉత్పాదకత భారతదేశంలో రాకపోవడానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. అందులో ప్రధానమైనది ఆదేశాల్లో దీర్ఘకాలంగా సాగుచేసే సంకరజాతి (హైబ్రీడ్) వంగడాలు తక్కువ ధరలకే రైతులకు లభిస్తున్నాయి. దీనికితోడు ఆధునిక యంత్రాల వినియోగంతో సాగు చేయడం వల్ల కోత అనంతరం నష్టాలు తగ్గించగలుగుతున్నారు. మన దేశంలో పురాతన సంప్రదాయ పద్ధతుల్లో తక్కువ కాల వ్యవధి గల వంగడాలను సాగు చేస్తున్నారు. దీర్ఘకాలం సాగువల్ల ఉల్లిగడ్డ పరిమాణం, బరువు, పెరిగి దిగుబడి అధికంగా వస్తున్నది. భారత్‌లో రైతులకు దిగుబడి వచ్చే సంకరజాతి వంగడాలు తక్కువ ధరలో లభించకపోవడం రైతులకు శాపంగా పరిణమిస్తున్నది. మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తదితర రాష్ట్రాల్లో పండిస్తున్నా మహారాష్ట్ర, కర్ణాటకలోనే అధికశాతం దిగుబడులు వస్తున్నాయి. సాధారణంగా యేడాదికి మూడు సీజన్లల్లో ఉల్లిసాగు చేసే అవకాశం ఉంది. కానీ మనదేశంలో రెండు పంటలకే రైతులు పరిమితమవుతున్నారు. ఇక మార్కెటింగ్ విషయానికి వస్తే మహారాష్ట్రలోని లాసల్‌గాంవ్ దేశంలోనే ఉల్లిపాయల టోకు వ్యాపారంలో అతిపెద్దది. అక్కడే ఉల్లిపాయల ధర నిర్ణయిస్తున్నారు. ఇది యేనాటి నుంచో కొనసాగుతున్నది. కొందరు బడావ్యాపారవేత్తలు, మరికొందరు దళారులు అక్కడ భారీ గోదాముల్లో నిల్వ చేసుకుంటున్నారు. కృత్రిమంగా కొరత సృష్టించి ధరలను పెంచుకుంటున్నారు. రైతుల వద్ద ఉన్నప్పుడు మాత్రం ధరలను బాగా నియంత్రించేస్తున్నారు. ఈ అక్రమ నిల్వలకు అడ్డుకట్ట వేసి దళారులురింగ్ కాకుండా పర్యవేక్షించి కట్టుదిట్టం చేయాల్సిన పాలకులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. దేశ ప్రజల అవసరాలకు తగ్గట్టుగా పంట సాగు, విస్తీర్ణం, దిగుబడుల పెంపుపై ఏమాత్రం శ్రద్ధ తీసుకోవడం లేదనేది వాస్తవం. పంట పండించేందుకు ఇతర దేశాల్లో ఇస్తున్నట్లుగా ప్రభుత్వం తరపున ప్రోత్సాహకాలు కూడా లేవని చెప్పొచ్చు. పంట ఇబ్బడిముబ్బడిగా పండిస్తే గిట్టుబాటు ధర ఇప్పించే నాధుడే కన్పించడు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉల్లిధర క్వింటాలుకు మూడువందల యాభైకి పడిపోవడంతో రవాణా ఖర్చులుకూడా రావని రైతులు వాపోతున్నారు. పంటసాగు, దిగుబడులు, వినియోగాలను సమన్వయం పరిచేవ్యవస్థ సమర్థవంతంగా వ్యవహరించకపోవడం వల్ల ఇటు రైతులు, అటు వినియోగదారులు భారీగా నష్టపోతున్నారు. రెట్టింపు ఆదాయం సంగతి దేవుడెరుగు కనీసం నష్టాల ఊబి నుండి కాపాడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

తాను చెప్పిన మాటలపై రాజకీయవేత్తకు నమ్మకం ఉండదు. కాబట్టి ఇతరులు వాటిని నమ్మితే అతను ఆశ్చర్యపోతాడు.



చార్లెస్ డిగాల్

మారణాయుధాలు మనల్ని నాశనం చేయకముందే మనం వాటిని నాశనం చేయడం మంచిది.



జాన్ కెనెడీ

## ప్రజావాక్కు



### వైద్యకళాశాలల ఏర్పాటు

విజయనగరంలో నూతనంగా నిర్మించబడుతున్న ప్రభుత్వ వైద్యకళాశాలకు జాతీయ వైద్యమండలి అనుమతులు మంజూరు కావడం హర్షణీయం. ఈ సంవత్సరమే 150 మంది వైద్య విద్యార్థులతో ప్రారంభం కావడానికి సర్వం సిద్ధం కావడంలో రాష్ట్ర ప్రభుత్వం చూపిన ప్రత్యేకశ్రద్ధ కనబడుతోంది. అవసరమైన నిధుల్ని, నిర్మాణాల్ని మౌలిక వసతుల్ని పరికరాల్ని, సిబ్బందినీ కేటాయించి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుని హామీకివాస్తవరూపం ఇచ్చారుముఖ్యమంత్రి జగన్. ప్రత్యేకించి ఉమ్మడి విజయనగరం జిల్లావాసులకు వైద్య కళాశాల ఏర్పాటు చిరకాల కోరిక, ఆధునిక వైద్యసేవలకు విశాఖపట్నం కెజిహెచ్‌కి వెళ్లక తప్పని పరిస్థితి. లేదా ఖరీదైన ప్రైవేట్ వైద్యమే గతి. అత్యధిక జనాభా పేదవారైన ఈప్రాంతానికే గాక, ఒడిశా వారికి కూడా ఈ వైద్య కళాశాల ఏర్పాటు ఊరటనిస్తుంది. ప్రాథమిక వైద్య సేవలు మొదలు ఆరోగ్యశ్రీ, ఫ్యామిలీ డాక్టర్ విధానం, మొబైల్ వైద్యసేవలు, టెలీ మెడిసిన్, విలేజ్ క్లినిక్స్, డాక్టర్లు, సిబ్బంది నియామకాలు, కొత్తగా 16 ప్రభుత్వ వైద్యకళాశాలల ఏర్పాటులో ప్రభుత్వం ముందంజ వేస్తోంది.

–డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### అటకెక్కిన ఆసరా?

వై.ఎస్.ఆర్ ఆసరాపథకంకింద 2019కుముందు స్వయం సహాయక బృందాలు తీసుకున్నరుణాలను నాలుగు వాయిదాలలో చెల్లిస్తామని ప్రతిపక్ష నేతగా జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. అయినా అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం ఇవ్వలేదు. ఇప్పటివరకు రెండుదఫాలు మాత్రమే ఇచ్చారు. మూడవ వాయిదాగడచిన జనవరి మాసంలో చెల్లించాల్సి ఉండగా ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ముఖ్యమంత్రి మాట తప్పరని మహిళలంతా ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. కనీసం రానున్న మార్చి మాసంలో చెల్లించినా మహిళలకు ఎంతో ఉపశమనం కలుగుతుంది. ముఖ్యమంత్రి చెల్లింపులకు వెంటనే ఆదేశాలు జారీ చేయాలి.

–జి.భారతీదేవి, ఏలూరు జిల్లా

### జర్నలిస్టు కుటుంబాలను ఆదుకోవాలి

ఆంధ్రప్రదేశ్‌లో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి. జర్నలిస్టులలో కొందరు ప్రమాదంలో మరణించడం, లేదా అనారోగ్యంపాలుకావడం జరుగుతుంది. ఇలా మరణించిన జర్నలిస్టు కుటుంబాలలోని ఒకరికి ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.

–శీరాపు శ్రీనివాసరావు, విజయనగరం జిల్లా

### ఆరేళ్ల నిబంధనతో పటిష్టంగా పునాది

చిన్నారుల విద్యా పునాదిని పటిష్టం చేయడానికి 1వ తరగతిలో ప్రవేశానికి కనీస వయస్సును ఆరేళ్లుగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించింది. ఈ నిబంధన అమలు చేయాలని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. జాతీయ విద్యావిధానం అమలులో భాగంగా పునాది దశలో విద్యార్థులకు ఐదేళ్లపాటు అభ్యాస అవకాశాలు కల్పించాల్సి ఉంది. పునాదిస్థాయి బోధనలో అర్హులైన ఉపాధ్యాయులను ఉపయోగించడానికి వీలుగారెండేళ్ల డిప్లమా కోర్సులు ప్రారంభించాలనిరాష్ట్రాలకు సూచించింది. ఆటపాటలతో కూడిన ప్రీస్కూల్ ఎడ్యుకేషన్‌లో చిన్నారులు మరో యేడాది అదనంగా ఉండడంద్వారా చదువుపైఆసక్తి పెరుగుతుంది. ప్రస్తుతం ప్రభుత్వబడుల్లో ఐదేళ్లనిండిన వారిని ఒకటో తరగతిలో చేర్చుకుంటున్నారు. ప్రైవేట్ స్కూళ్లల్లోనైతే మూడు లేదా నాలుగు ఏళ్లకు నర్సరీ కోర్సుల్లో చేరిన చిన్నారులు ఆరేళ్ల వరకు కూడా ఒకటో తరగతిలోనే ఉంటున్నారు.

–చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఓటు వేయడం తప్పనిసరి చేయాలి

సాంకేతికంగా దేశం ఎంతో అభివృద్ధిచెందింది. ఒక మొబైల్ నంబర్‌ను రిజిస్ట్రేషన్ చేసుకొనడం ద్వారా వన్‌టైం పాస్‌వర్డు నంబరు పొంది ఎటియంలో నగదు పొందడం, లక్షల రూపాయలుఆన్‌లైన్‌లో ఒక అకౌంట్‌నుంచి మరొకరికి పంపడం క్షణాలలో వీలవుతున్నది. ఓటరుగాఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడం కూడా సులువైంది. పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగి ఒకసారి సమర్పించే లైఫ్ సర్టిఫికేట్‌ను సెల్ఫీ తీసి పంపే విధానం అమలులోకి వచ్చింది. నిరక్షరాస్యులకు కాదు కానీ చదువుకున్నవారు ఆన్‌లైన్‌లో ఓటు వేయడానికి అనుమతి ఇవ్వాలి. అంతేకాదు ఓటువేయడం తప్పనిసరి చేయాలి. అప్పుడు అసెంబ్లీలో చేసే వ్యవహారాలు, నియోజకవర్గాల్లో చేసే పనులు నియంత్రణకు వస్తాయి.

–వి.ఆర్.ఆర్.రాజు, హైదరాబాద్

### భారతదేశ అభివృద్ధి

భారతదేశాన్ని రాజులు 800సంవత్సరాల పాటు పరిపాలించారు. ఆతర్వాత 200సంవత్సరాలు ఆంగ్లేయులు పరిపాలించారు. 1947ఆగస్టు 15 భారతదేశానికి స్వాతంత్య్రం లభించింది. ప్రజాస్వామ్య భారతదేశంలో ఎన్నికల ద్వారా వివిధ రాజకీయ పార్టీలు పరిపాలిస్తూ అభివృద్ధి చెందిన అగ్రరాజ్యాల సరసన సమగ్ర అభివృద్ధి చేయాలని కృషి చేస్తున్నాయి. గల్లీ నుండి ఢిల్లీ వరకు భారత రాజ్యాంగం ప్రకారం పరిపాలన కొనసాగుతున్నది. వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది.

–ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పేదరికంలో అగ్రస్థానంలో భారత్!

*దేశ సంపదలో ఒక శాతం మంది వద్ద 25శాతంపైగా ఉంటే 60శాతం ప్రజల వద్ద 19శాతం సంపద మాత్రమే ఉంది. 28 శాతం ప్రజల రోజువారీ ఆదాయం 160 రూపాయలు మాత్రమే. దీన్ని గమనిస్తే ఆర్థిక వ్యత్యాసాలు ఏ స్థాయిలో ఉన్నాయో వెల్లడవుతుంది. ఈ ఆర్థిక వ్యత్యాసాలు తొలగినప్పుడే పేదరికం తొలగటం మొదలవుతుంది. అందుకు విప్లవ భూసంస్కరణల ద్వారా గ్రామీణ పేదలకు భూ పంపిణీ, పారిశ్రామిక రంగంలో కార్మికులకు భాగస్వామ్యం, శ్రమకు తగ్గవేతనం అమలు జరిగి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. బడా భూస్వామ్య, బడా పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న దేశ పాలకులకు వీటిని అమలు జరపరు. వీటి కోసం ప్రజలు ఉద్యమాలు చేయకుండా పక్కదారి పట్టించడానికి సంక్షేమపథకాలను ముందుకు తెస్తున్నారు. తమ పేదరికానికి కారణ మైన మౌలికసమస్యల పరిష్కారానికి పేదలు ఉద్యమించాలి.*

**బొల్లిముంత సాంబశివరావు**

ప్రపంచవ్యాప్తంగా 2030 నాటికి పేదరికాన్ని నిర్మూలించాల్సిన లక్ష్యం చేరుకోవడం సాధ్యంకాదని ప్రపంచ బ్యాంక్ స్పష్టం చేసింది. ప్రపంచ జనాభాలో ఇప్పటికీ 72 కోట్ల మంది అత్యంత పేదరికంలో జీవిస్తున్నారని ప్రపంచ బ్యాంక్ నివేదిక వెల్లడించింది. ఆఫ్రికా ఖండంలోని దేశాలలో ఎక్కువ పేదరికం ఉన్నదని పేర్కొంది. ప్రపంచ బ్యాంక్ వెల్లడించిన పేదరికం లెక్కలు కూడా వాస్తవ విరుద్ధంగా ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా పేదరికం తీరుతెన్నులపై బహుముఖ పేదరిక సూచీ మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ ఎంపిఐని యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ (ప్రోగ్రామ్ యూఎన్‌డిపి) ఆక్స్‌ఫర్డ్ పావర్టీ అండ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనీషియేటివ్ ఇటీవల వెల్లడించింది. ప్రపంచ వ్యాప్తంగా పేదలు ఎదుర్కొనే అనేక రకాల అంశాలను, అంటే చదువు లేకపోవడం, పోషకాహారం లేకపోవడం, సరైన వైద్య సహాయం అందకపోవడం, రక్షిత మంచినీరు లేకపోవడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈసూచీ రూపొందించామనిఒపిహెచ్ ప్రచురించిన నివేదిక పేర్కొంది. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న 105దేశాల్లో 130కోట్ల మంది పేదలు ఉన్నారని నివేదికపేర్కొంది. పేదరికం బాధ గురించి అనేకమంది ప్రముఖులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు ఇలాఉన్నాయి. పేదరికం అనుభవించే వారి బాధను గుడ్డివారు కూడా చూడగలరని ఆర్థిక వేత్త నోబెల్ అవార్డు గ్రహిత అమర్త్యసేన్ అన్నారు. అలాగే పేదరికం అత్యంత తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘన అని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కెజి బాలక్రిష్ణన్ అన్నారు. భారతదేశంలో పేదరికం లెక్కలు తీవ్ర గందరగోళంగా ఉన్నాయి. భారత పాలకులు పేదరికాన్ని ఉద్దేశపూర్వకంగా తక్కువ చేసిచూపుతున్నారు. భారతదేశంలో సుమారు 60కోట్ల మంది రోజుకి 3.65 డాలర్ల కంటే తక్కువ సంపాదనతో జీవిస్తున్నారని ఐక్యరాజ్యసమితి పేర్కొంది. ఇది కూడా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి చెప్పింది కాదు. చాలా మంది పేదలకు వంద రూపాయలకు మించి సంపాదనలేదు. తినితినక బతుకుతున్నారు. 2005-06, 2015-16 మధ్య 63.5కోట్ల నుంచి 36.4 కోట్లకు పేదరికం తగ్గిందనే లెక్కలు చెబుతున్నారు. నీతి ఆయోగ్ 2021 నివేదిక ప్రకారం భారతదేశంలో మొత్తం పేదరికం 25 శాతంగా ఉంది. అంటే దేశ జనాభారీత్యా సుమారు 35కోట్ల మంది పేదరికంలో ఉన్నారు. పేదరికం అనేది ఆర్థిక అసమానతల ఫలితంగా ఏర్పడినది. కనీస అవసరాలైన తిండి, గూడు, బట్టలు, వైద్యం, విద్యను పేదరికం దూరం చేస్తుంది. ఒక వ్యక్తి రోజుకి 2300 కేలరీల కంటే తక్కువ ఆహారం తీసుకుంటే దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నట్లుగా చెబుతున్నారు. భారతదేశంలోని గ్రామీణ ప్రాంతంలో 2400 కేలరీలు, పట్టణ ప్రాంతాల్లో 2100 కేలరీల ఆహారం అవసరమని ప్రణాళికా సంఘం తెలిపింది. ఇది ప్రపంచ బ్యాంకు చెప్పిన ప్రమాణాల కన్నా తక్కువ. స్వాతంత్య్రానికి పూర్వం దాదాబాయ్ నౌరోజీ జైళ్లలోని కనీస పౌష్టికాహారం ఆధారంగా పేదరికాన్ని అంచనా వేశారు. పావర్టీ అండ్ ఇన్ బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా అనే పుస్తకంలో మనదేశం నుంచి బ్రిటన్‌కు సంపద తరలిపోవటమే భారతదేశంలో పేదరికానికి కారణమని పేర్కొన్నారు. 1960కి పూర్వం పేదరికానికి సంబంధించిన అంచనాల్లో వ్యత్యాసాలు ఉన్నాయి. మన్హాస్ 37 శాతం, అహ్లువాలియా 56 శాతం, పికె బర్ధన్ 54శాతంగా పేదరికాన్ని పేర్కొన్నారు. 1950లో జాతీయ నమూన సర్వే సంస్థ భారతదేశంలో ఏర్పాటైంది. ఈ సంస్థ 1950 నుంచి 1973 వరకు ప్రతి సంవత్సరం పేదరిక గణాంకాలను అంచనావేసింది. నెలసరి తలసరి వినియోగవ్యయాన్ని గ్రామీణ ప్రాంతంలో రూ.49, పట్టణప్రాంతంలో 56 రూపాయలుగా నిర్ణయించారు. 1972-73 నుంచి ప్రతి ఐదు సంవత్సరాలకొకసారి పేదరిక గణాంకాలను సేకరించింది. 2019లో జాతీయ నమూనా సర్వే సంస్థను, కేంద్ర గణాంకాల సంస్థ (సిఎస్ఒ)ను విలీనం చేసి జాతీయ గణాంకాల (ఎన్ఎస్ఒ) సంస్థను ఏర్పాటు చేశారు. నాలుగోవ పంచవర్ష ప్రణాళిక కాలంలో 1969-74 ఇందిరాగాంధీ 1971లో గరీబో హఠావో నినాదం ఇచ్చింది. ఐదవ ప్రణాళికలో 1974-79 పేదరిక నిర్మూలనకు ప్రాధాన్యతఇచ్చినట్లు చెప్పారు. 1975లో దేశంలో అత్యవసర పరిస్థితి విధించి ఇందిరాగాంధీ 20 సూత్రాల పథకాన్ని ప్రకటించింది. దీని ద్వారా పేదరిక నిర్మూలన చేస్తానని ప్రకటించింది. పాలకుల పేదరిక నిర్మూలనకు చేపట్టిన కార్యక్రమాలు, పథకాలు ఆచరణలో విఫలమైనాయి. దీన్ని మభ్యపెట్టడానికి పేదరిక అంచనాకు కమిటీల పరంపర ప్రారంభమైంది. 1979లో వైకె ఆలఘ్ కమిటీ, 1993లో డాక్టర్ లక్డావాలా కమిటీ, 2005లో సురేష్ డి.తెందూల్కర్ కమిటీ అందులోభాగమే. 1993లో లక్డావాలా అధ్యక్షతన ఉన్నకమిటీ రాష్ట్రాల మధ్య ధరల వ్యత్యాసాన్ని, రాష్ట్రాల ప్రత్యేక వినియోగ ధరల సూచి ఆధారంగా పేదరికాన్ని సూచించింది. తెందూల్కర్ కమిటీ తన నివేదికను 2009కేంద్రప్రభుత్వానికి అందచేసింది. నివేదికలో పేదరిక దిగువ ఉన్నవారి రోజువారి ఖర్చుపట్టణ ప్రాంతాల్లో 32, గ్రామీణ ప్రాంతంలో 26 రూపాయలుగా పేర్కొంది. ఆపైన ఆదాయం ఉన్నవారు పేదరికానికి ఎగువనఉన్న వారిగాపేర్కొంది. ఇది పేదరికాన్ని అపహాస్యం చేయడమే. నివేదిక ఇచ్చిన తెందూల్కర్‌గాని, మంత్రులు కానీ, ఒకరోజు ఈ ఖర్చుతో జీవిస్తే తెలుస్తుంది. పేదరికం అంటే ఎలా ఉంటున్నది. టెండూల్కర్ కమిటీ నివేదికపై సర్వత్రా విమర్శలు రావడంతో, ఆయన సూచించిన పేదరిక అధ్యయన పద్ధతిని సమీక్షించేందుకు 2012లో రంగనాథన్ అధ్యక్షతన కమిటీని ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీ ప్రతిపది మందిలో ముగ్గురు పేదరికంలో ఉన్నట్లు పేర్కొంది. సురేష్ టెండ్యూలర్ కమిటీ పేదరికాన్ని 21.9 శాతంగా పేర్కొనగా రంగరాజన్ కమిటీ 29.5 శాతంగా పేర్కొంది. కేంద్రంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం కూడా టెండూల్కర్ నివేదికపై మొగ్గు చూపింది. ఫలితంగా ఎనిమిది సంవత్సరాల ఎన్డీయే ప్రభుత్వ పాలనలో ఏడు కోట్ల 60 లక్షల మంది అదనంగా నిరుపేదల జాబితాలో చేరారు. ఇప్పటికీ భారతదేశంలో పేదలు అత్యధికంగా ఉన్నారని అనేక నివేదికలు తెలుపుతున్నాయి. ప్రపంచ దేశాల్లో తమ పరువుపోయి, అవమానం పాలు కావాల్సి వస్తుందని పేదరికాన్ని తగ్గించి చూపేందుకు తమకు అనుకూలమైన వారితో యూపిఏ, ఎన్డీయే ప్రభుత్వాలు కమిటీల నాటకాన్ని తెరపైకి తెచ్చాయి. ఈ కమిటీలేవీ క్షేత్రస్థాయిలోకి వెళ్లి లోతుగా పరిశీలన జరిపి పేదరికాన్నిఅంచనా వేయకుండా ప్రభుత్వాలు అనుకూలంగా పేదరికాన్ని తగ్గించి నివేదికలు ఇచ్చాయి. కనీస రోజువారి జీవన వ్యయం వీరికి తెలిసినా కూడా తక్కువ చేసి చెప్పారు. యూపిఏ, ఎన్డీయే ప్రభుత్వాలు పేదరికాన్ని నిర్మూలించేందుకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాయి. ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఐఆర్‌డిపి), జవహర్ గ్రామ అభివృద్ధి యోజన, రూరల్ హౌసింగ్, ఇందిరా ఆవాస్ యోజన, పని కోసం ఆహార కార్యక్రమం, జాతీయ వృద్ధాప్య పెన్షన్, సంపూర్ణ రోజ్‌గార్ యోజన, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీపథకం. జాతీయ పట్టణ జీవనోపాధి పథకం, ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన, జాతీయ ఆహార భద్రతాచట్టం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ప్రధాన మంత్రి గ్రామసడక్ యోజన మొదలైన పథకాలు అందులోనివే. ఈ పథకాలేవీ పేదరికాన్ని రూపుమాపలేకపోతున్నాయి. పేదరికానికి మౌలిక కారణం ఆర్థిక వ్యత్యాసాలు. భారత సామాజికవ్యవస్థ వర్గ వైరుధ్యాలతో కూడి ఉంది. గ్రామీణ పేదల జీవనోపాధి అయిన భూమి, కార్మికుల శ్రమశక్తితో పనిచేసే పరిశ్రమలు కొద్దిమంది భూస్వాములు, బడాపెట్టుబడిదారుల ఆధీనంలో ఉన్నాయి. ఫలితంగా దేశ సంపదలో ఒక శాతం మంది వద్ద 25శాతంపైగా ఉంటే 60శాతం ప్రజల వద్ద 19శాతం సంపద మాత్రమే ఉంది. 28 శాతం ప్రజల రోజువారీ ఆదాయం 160 రూపాయలు మాత్రమే. దీన్ని గమనిస్తే ఆర్థిక వ్యత్యాసాలు ఏ స్థాయిలో ఉన్నాయో వెల్లడవుతుంది. ఈ ఆర్థిక వ్యత్యాసాలు తొలగినప్పుడే పేదరికం తొలగటం మొదలవుతుంది. అందుకు విప్లవ భూసంస్కరణల ద్వారా గ్రామీణ పేదలకు భూ పంపిణీ, పారిశ్రామిక రంగంలో కార్మికులకు భాగస్వామ్యం, శ్రమకు తగ్గవేతనం అమలు జరిగి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. బడా భూస్వామ్య, బడా పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న దేశ పాలకులకు వీటిని అమలు జరపరు. వీటి కోసం ప్రజలు ఉద్యమాలు చేయకుండా పక్కదారి పట్టించడానికి సంక్షేమపథకాలను ముందుకు తెస్తున్నారు. తమ పేదరికానికి కారణమైన మౌలికసమస్యల పరిష్కారానికి పేదలు ఉద్యమించాలి. ●



# గ్రెగేరియన్ క్యాలెండర్ ఇలా మొదలైంది

**రామ కిష్టయ్య సంగనభట్ల**

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అనుసరిస్తున్న గ్రెగేరియన్ కేలండర్ ఎప్పుడు రూపకల్పన చేయబడి అమలుకు నోచుకున్నదో తెలుసా? క్రీస్తు శకం 1582 ఫిబ్రవరి 24వ తేదీన. నేపుల్స్‌కు చెందిన ఆలోయిసియస్ లిలియస్ అనే వైద్యుడు జూలియన్ కాలెండర్‌కు చేసిన సవరణలు ఫలితమే నూతన గ్రెగేరియన్ క్యాలెండర్. దీన్ని పోప్ గ్రెగొరీ 13 తయారు చేయించి, 1582 ఫిబ్రవరి 24న అమలుపరచాడు. ఆయన పేరుమీదుగా దీనికి గ్రెగేరియన్ క్యాలెండర్ అనే పేరు వచ్చింది. ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో సంవత్సరాది పండుగను వివిధదినాలలో జరుపుకుంటారు. ఇలా జరుపుకోవడానికికారణం సంవత్సర పరిగణన వేర్వేరు మాసాలలో జరగడమే. ప్రపంచంలో అత్యధికులు ఆచరించేది ప్రస్తుత గ్రెగేరియన్ క్యాలెండర్ క్రీ.శ. 1582లో రూపొందించింది. జనవరి 1వ తేదీన నూతన సంవత్సర తొలి రోజును పండగలా జరుపుకోవడం నాటికి కొత్త విషయం. క్రీ.పూ. 2000లో వసంత సమరాత్రి సమయాన మార్చి మధ్యకాలంలో మెసపొటేమియాలో నూతన సంవత్సర ఉత్సవాలు తొలినాళ్లలో జరుపుకునేవారు. అలాగే వివిధ ప్రాంతాలలో రుతు సంబంధంగా ప్రాచీనులు విభిన్న రోజులలో సంవత్సరాదిని పాటించేవారు. ఈజిప్టియన్లు, ఫొయెనిషియన్లు, పర్షియన్లు సమరాత్రి ప్రారంభం, గ్రీకులు శీతకాల ఆయనాంత సమయాన జరుపుకునేవారు.




పూర్వపురోమన్లు మార్చి నెల 1వ తేదీనికొత్త సంవత్సర ఆరంభ దినంగా నియమం పెట్టుకున్నారు. ఆనాటి క్యాలెండర్ మార్చితో ప్రారంభమై 10 నెలలతో కూడి ఉండేది. లాటిన్‌లో 'సెప్టెం' అనాగా ఏడుఅని. అక్టో' అనగా ఎనిమిది అని 'నొవం' అనగా తొమ్మిది అని దశం' అనగా పది అని అర్థం. క్రీ.పూ 153లో ప్రప్రథమంగా జనవరి 1న నూతన సంవత్సర తొలిరోజుగా పరిగణించారు. వాస్తవానికి క్రీ.పూ 700వరకు జనవరి మాసం ఉనికే లేదు. రోమ్ రెండవ రాజైన నుర్మా పొంటిలియస్ జనవరి, ఫిబ్రవరి మాసాలను జతచేయడం జరిగింది. రోమ్ సామ్రాజ్యంలో పౌర యుద్ధం చోటు చేసుకొని గణతంత్ర రాజ్యంలో ఇరువురు ఉన్నతాధికారులైన అమాత్యులు కొత్తగా ఎన్నికైన సందర్భాన వారి పదవీ కాలాన్ని ఏడాదిగా నిర్ణయించారు. ఆ సందర్భంగా మార్చి నుండి జనవరికి తొలి రోజును మార్చినా, అది ఖచ్చితంగా పాటించబడలేదు. అప్పటికీ మార్చి1ననే కొత్త సంవత్సరం వేడుకలు జరిగేవి. గ్రెగేరియన్ క్యాలెండర్ జనవరి 1వ తేదీని నూతన సంవత్సర తొలి రోజుగా ప్రకటింపగా వెనువెంటనే చాలా వరకు క్యాథలిక్ దేశాలు స్వీకరించాయి. తర్వాత క్రమంగా ప్రొటెస్టెంట్ దేశాలు కూడా స్వీకరించాయి. అయితే 1752 వరకు బ్రిటిషర్లు స్వీకరించలేదు. అప్పటికీ బ్రిటిష్ సామ్రాజ్యం, వారి అమెరికన్ కాలనీలు మార్చి మాసంలోనే నూతన సంవత్సరం వేడుకలు జరుపుకునేవారు. 1752 తర్వాత బ్రిటిష్ రాచరిక పాలకులు తమ ఆధీనంలోని దేశాలన్నింటిలో జనవరి 1వ తేదీని నూతన సంవత్సర తొలి రోజుగా ఆచరించే చర్యలు గైకొన్నారు. ●

# విమర్శలే పాదయాత్రల లక్ష్యమా?

**సంపత్ గడ్డం**

అధికారం కోసమే వారి ఆరాటం. పచ్చపడుతున్న తెలంగాణలో పెత్తనం కోసం భావోద్వేగాలతో పాదయాత్రలంటూ తిరుగుతున్నారు. ఇష్టం వచ్చినట్లు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. అటువంటి వారు గతంలో తెలంగాణ ఉద్యమంలో తామెక్కడున్నామనే సంగతిని గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ఇప్పుడిప్పుడే పునర్నిర్మాణం అవుతుంటే తుపాకులతో ధ్వంసం చేయాలంటూ మాట్లాడే మాటలు, మసీదులను తవ్వితే శివాలు ఎళ్లితే మావి. శవాలు ఎత్తే మీవి అంటూ మరొకరు. ఇంకొకరు ఎక్కడికెళ్లినా వ్యంగ్యంగా మాట్లాడుతూ భావోద్వేగాలను పెంచే పనిలో ఉంటున్నారు. అటువంటి మాటలు తెలంగాణ సమాజానికి చాలా ప్రమాదకరం. అరవై ఏళ్ల గోసను చెరుపుకొని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి దశాబ్దానికి ముందే అద్భుతమైన పథకాలతో ముందుకెళ్తుంది. పచ్చని పాడి పంటలతో ప్రగతివైపుకు సాగుతున్న తెలంగాణలో పాదయాత్ర ద్వారా అధికారం కోసం చిచ్చుకు వెనుకాడడం లేదు. తెలంగాణకు బద్ధ వ్యతిరేకిగా ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వ్యవహరించారు. ఆయన హయాంలో తెలంగాణ అభివృద్ధి అంతగా జరిగింది లేదు. కేవలం తన ప్రాంతమైన కడప, పులివెందుల చుట్టూ, ఆంధ్రప్రాంతానికి డిగ్రీ, వైద్య కళాశాలలను తన్నుకుపోయిన చరిత్ర. వైఎస్ రాజవేఖరరెడ్డి ఆశయాల కోసం రాజన్న రాజ్యం కోసమంటూ వైఎస్ఆర్ కూతురు వైఎస్ షర్మిల తెలంగాణలో వైఎస్ఆర్‌టిపిని ఏర్పాటు చేసిరాజకీయ ఆరంగ్రేటం చేశారు. పార్టీ ప్రారంభించిన నాటి నుంచి ఏకపక్షంగా బిఆర్ఎస్, కెసిఆర్ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని తనఇష్టం వచ్చినట్లుగా విమర్శలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమం జరుగుతున్న సమయంలో కనీసం తెలంగాణ ప్రజల డిమాండ్ సంఘీభావం తెలపకుండా అడ్డుపడిన వ్యక్తులు నేడు తెలంగాణలో కెసిఆర్ పాలనపై విమర్శలు చేయడం నిజంగా బాధాకరం. రాజకీయ పార్టీ పెట్టే స్వేచ్ఛా భారత రాజ్యాంగం ద్వారా ఉన్న అవకాశమే రాజకీయ పార్టీని ఏర్పాటు చేయడంలో తప్పులేదు. కానీ రాజకీయ పార్టీకి కనీస సిద్ధాంతం ఉండాలి. అటువంటి సిద్ధాంతం లేకుండా రాజన్న రాజ్యమే లక్ష్యం అటూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ షర్మిల పాదయాత్రతో తిరుగుతుంది. అయినప్పటికీ ఎక్కడా అధికార పార్టీ ప్రభుత్వం ఇబ్బందికి గురి చేసిన దాఖలాలు లేవు. ఇదే అలుసుగా తీసుకొని తెలంగాణలో బలపడడానికి కెసిఆర్, వారి కుటుంబసభ్యులపట్ల వ్యక్తిగత విమర్శలు చేయడం సిగ్గుచేటు. ఆంధ్ర ప్రాంతం వారి పాలకుల చేతిలో అడుగడునా మోసపోయినా తెలంగాణ ఇప్పుడిప్పుడే ఒక్కోరంగంలో క్షేత్రస్థాయి నుంచి బలోపేతం అవుతున్నాయి. అందులో భాగంగా పుట్లకొద్ది పంటరాసులు పండుతున్నాయి. పల్లేర్లు మొలసిన పల్లెలన్నీ నేడు పచ్చదనం పరుచుకున్నాయి. తెలంగాణ ప్రాంతంలో కెసిఆర్ మీద టిఆర్ఎస్ పార్టీ మీద వ్యతిరేకత వచ్చేలా చేయడమే వీరి పాదయాత్ర ఉద్దేశం



తప్పా తెలంగాణ ప్రజలపట్ల ప్రేమతో కాదనే సందర్భమని చెప్పవచ్చు. గతంలో నిరుద్యోగుల కోసం మంగళవారం నిరాహారదీక్ష పేరుతో కెసిఆర్‌ను, టిఆర్ఎస్‌ను విమర్శించింది. అప్పటికీ తెలంగాణలో జోన్లవ్యవస్థకు సంబంధించిన సమస్య అయితే ఉండేది. ప్రస్తుతం ఆ సమస్య కెసిఆర్ తీర్చి జోన్లు, మల్టీ జోన్లను ఏర్పాటు చేశారు. ఈ విషయంలో కనీసం కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారా అంటే లేదు. అలాగే తెలంగాణ విభజనకు సంబంధించి తెలంగాణకు కేంద్రం నుంచి రావాల్సిన వాటాపై ఎందుకు ప్రశ్నించరు. బిసిల సమస్యల కోసం ఉద్యమ సమయంలోనే కెసిఆర్ ఆనాటి ప్రధాన మంత్రికి వివరించిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా ప్రతియేటా రెండు కోట్లఉద్యోగాలు ఇస్తామని చెప్పి ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరును ఎందుకు ప్రశ్నించరు. కేవలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిఆర్ఎస్‌ను పక్కాగా టార్గెట్ చేస్తున్నారంటే ప్రజలు ఈవిషయాన్ని అతి జాగ్రత్తగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. మరోవైపు బిజెపి నాయకుడు బండి సంజయ్ పాదయాత్ర అంటూ తెలంగాణలో విద్వేషాలు రెచ్చగొట్టి తద్వారా లబ్ధి పొందాలనే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణను బాగు చేసే పనిలో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంటే తెలంగాణలో పెత్తనం చెలాయించాలని ఎదురు చూస్తున్నారు. అందుకు పాదయాత్రలను అడ్డంపెట్టుకొని గ్రామాలకు వస్తున్నారు. అయినా ఎక్కడ కూడా ప్రభుత్వం ఆపింది లేదు. ప్రభుత్వానికి నిలువరించే శక్తి ఉన్నప్పటికీ పాదయాత్రలను ఆపే ప్రయత్నం చేసింది లేదు. ఎందుకంటే తెలంగాణ గడ్డ అంటేనే గొప్ప సంస్కృతి, సాంప్రదాయాలకు చిహ్నం. అందరినీ సోదర భావంతో గౌరవించడమే ఈ గడ్డకు తెలుసు. అందుకే ఎక్కడో పంజాబ్ రాష్ట్రానికి చెందిన రైతులు గత యేడాది క్రితం కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా ఢిల్లీ ఆందోళనకు దిగారు. అందులో కొందరు మరణించిన రైతు కుటుంబాలను ఆదుకున్న చరిత్ర కెసిఆర్‌ది. అటువంటిది ప్రాణాలను పణంగా పెట్టి బీడు భూములను పచ్చని పైర్లుగా, హైదరాబాద్‌ను విశ్వనగరంగా ఆధునికతకు కేరాఫ్‌గా మార్చే ప్రయత్నం చేస్తే షర్మిల పాదయాత్రలో ప్రతి అడుగు స్వార్థపు అడుగే. ఎక్కడ మాట్లాడినా వ్యంగ్యంగా మాట్లాడుతూ తెలంగాణ నాయకత్వాన్ని చిన్నచూపు చేస్తూ ఆమె ఆంధ్ర భావజాలాన్ని ప్రదర్శిస్తుంది. షర్మిల ఏనాడు జై తెలంగాణ అని నినదించుకున్నా ఈ గడ్డపై విషం చిమ్మే మాటలు మాట్లాడడం నిజంగా బాధాకరం. అధికార దాహంతో పాదయాత్రలతో ఇలాంటి చిచ్చుపెట్టేవారి పట్ల తెలంగాణ సమాజం జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. మరోపక్క ఇటీవల తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రగతి భవన్‌ను నక్సలైట్లు ధ్వంసం చేయాలంటూ రెచ్చగొట్టే మాటలు మాట్లాడడం సరైంది కాదు. రాజకీయ స్వార్థం కోసం పచ్చని తెలంగాణలో అలజడులు సృష్టించేలా మాట్లాడడం సరికాదు. రాజకీయ నాయకునిగా ప్రభుత్వ వైఫల్యాలు ఉంటే ప్రజలకు వివరించుకునే ప్రయత్నంచేసి ప్రజల మన్ననలు పొందాలనుకోవడం తప్పులేదు. కానీ కేవలం కెసిఆర్‌ను టార్గెట్ చేస్తూ అటువంటి వ్యాఖ్యలు చేయడం ఓ రాజకీయ నాయకునిగా సరైంది కాదు. ఇప్పుడిప్పుడే తెలంగాణలో శాంతియుత మానవతా విలువలతో సాగుతున్నది అటువంటి తెలంగాణలో మరోసారి అధికార పాగా కోసం ఇటువంటి వ్యాఖ్యలు సరికాదు. దానిని ప్రతీ ఒక్క తెలంగాణ బిడ్డలు వ్యతిరేకించాల్సిన అవసరం ఉంది. ●

# సైనిక బలగాల్ని అవమానిస్తారా? చరిత్రలోనే చెత్త విదేశాంగ మంత్రి: కాంగ్రెస్ ధ్వజం



**చైనా, ఫిబ్రవరి 23:** చైనా సరిహద్దుల్ని కాపాడడంతో కేంద్రం వైఫల్యంపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలపై తాజాగా స్పందించిన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ప్రధాని మోడీ సరిహద్దులకు సైన్యాన్ని పంపారని, రాహుల్ గాంధీని కాదంటూ వ్యాఖ్యానించారు. దీనిపై కాంగ్రెస్ మండిపడు తోంది. జైశంకర్‌ను భారతదేశంలోనే అత్యంత విఫలమైన విదేశాంగ మంత్రిని కాంగ్రెస్ విమ ర్శించింది. చైనాను ఉద్దేశించి చేసిన ఆరోపణలతో ఇండో- చైనా సరిహద్దులో అన్ని అసమానతలను ధైర్యంగా ఎదుర్కొంటూ మన ప్రాదేశిక సమగ్రతను కాపాడుతున్న భారత సాయుధ బలగాలను అవమానించారని ఆరోపించింది. ఈ మేరకు కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనటే తీవ్ర విమర్శలు చేశారు. భారతదేశంలో అత్యంత విఫలమైన విదేశాంగ మంత్రి ఒక ఏజెన్సీకి ఇచ్చిన ఇంట ర్వ్యూలో మనది అతి చిన్న ఆర్థిక వ్యవస్థ అని ఆయన అంటే చైనా పెద్ద ఆర్థిక వ్యవస్థ అని అన్నారు. వెళ్లి వారితో గొడవ పెట్టుకోలేనన్నారు. దీనర్థం ఏంటీ? మనల్ని కాపాడుకోలేమని చెబుతున్నారా అని ఆమె ప్రశ్నించారు. సరిహద్దుల్లో నిలబడి మన ప్రాదేశిక సమగ్రతను కాపాడుకునే ప్రజలకు, మనది చిన్న ఆర్థిక వ్యవస్థ అని, వారే పెద్ద ఆర్థిక వ్యవస్థ అని చెప్పాల్సిన అవసరం లేదని జైశంకర్‌కు సుప్రియా హితవు పలికారు. వారితో మనం పోరాటం చేయకూడదట, విదేశాంగ మంత్రి చేసిన ప్రకటనలలో ఇది కూడా ఒకటన్నారు. చైనాలో ఎక్కువ కాలం పనిచేసిన భారత రాయబారి తానేనని జైశంకర్ చెబుతున్నారని, 2020 ఏప్రిల్‌లో యధాతథ స్థితిని ఎప్పుడు పునరుద్ధరిస్తారో, వాణిజ్యలోటును 100 బిలియన్ డాలర్లకు ఎందుకు పెంచుకున్నామో చెప్పాలని శ్రీనటే కోరారు.

# వేడెక్కుతున్న ఢిల్లీ లిక్కర్ స్కాం

## అరవింద్ కేజ్రీవాల్ పిఎకి ఇడి సమన్లు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఉచ్చు బిగిస్తోంది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పిఎకి ఈడీ గురువారం సమన్లు జారీచేసింది. ఆయన ఈడీ అధికారుల ముందు హాజరయ్యారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం నిబంధనల మేరకు సిఎను అధికారులు ప్రశ్నిస్తున్నారు. మద్యం కుంభకోణం కేసుకి సంబంధించి చార్జ్‌షీట్‌లో కేజ్రీవాల్‌ను పేరును ఈడీ ప్రస్తావించింది. తాజాగా ఆయన వ్యక్తిగత కార్యదర్శిని విచారించడం చర్చనీయంశంగా మారింది. కాగా సౌత్ గ్రూప్ నుంచి రూ.100 కోట్లు తీసుకున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న విజయ్‌నాయర్ తన మనిషి అని, విజయ్‌ను నమొచ్చని ఫేస్‌టైం కాల్‌లో సమీర్ మహేంద్రుతో కేజ్రీవాల్ అన్నారని పేర్కొంది. కేజ్రీవాల్‌ను ఎవరెవరు కలిసింది, ఎవరెవరు ఫోన్‌లో మాట్లాడింది తెలిపింది. స్కామ్‌లో కీలక వ్యక్తులతో పాటు ఆయా సంస్థల్లో పనిచేస్తున్న వారి స్టేట్‌మెంట్లను చార్జ్‌షీట్‌కు ఈడీ జత చేసింది. అరుణ్‌పిళ్లై కవిత తరపు ప్రతినిధిగా ఇండో స్పిరిట్స్‌లో చేరారని తెలిపింది. సౌత్ గ్రూపునకు చెందిన కవిత, మాగుంట, అభిషేక్ బోయినపల్లి, శరత్ చంద్రారెడ్డిలు ఎవరెవరితో మాట్లాడారు? ఎవరెవరితో ఎక్కడ సమావేశమయ్యారన్న అంశాలు పొందుపరిచింది. కిక్‌బ్యాక్‌ల రూపంలో ముందుగా పెట్టుబడి ఎలా తిరిగి రాబట్టాలనే అంశాన్ని పెట్టుబడిదారులు చర్చించారని పేర్కొంది.

విజయ్‌నాయర్ పాలసీ రూపకల్పనలో కీలకపాత్ర పోషించాడని పేర్కొంది. మనీలాండరింగ్ కేసు పెట్టడానికి తగిన కారణాలున్నాయని తెలిపింది. సౌత్ గ్రూపు నుంచి ఆప్ నేతలకు సొమ్ములు ఎలా చేరాయో వివరించింది. ఎవరెవరిని ఏయే కారణాలతో అరెస్టు చేసిందీ తెలియచేసింది. సౌత్‌గ్రూపు నుంచి తీసుకున్న రూ.100 కోట్లలో రూ.30కోట్లు గోవా ఎన్నికలకు ఆప్ ఖర్చు చేసినట్లు ఆరోపించింది.

# నేను కూడా బీఫ్ తింటా దానిపై ఆంక్షల్లేవు

## మేఘాలయ బిజెపి అధ్యక్షుడి సంచలన ప్రకటన

**షిల్లాంగ్, ఫిబ్రవరి 23:** మేఘాలయలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో రాష్ట్ర రాజకీయాలు రసవత్తంగా మారాయి. అధికార, ప్రతిపక్ష నాయకులు ఒకరిపై ఒకరు విమర్శల దాడికి దిగుతున్నారు. ఈ క్రమంలో తాజాగా మేఘాలయ బిజెపి అధ్యక్షుడు ఎర్నెస్ట్ మౌరీ సంచలన ప్రకటన చేశారు. మేఘాలయాలో దాదాపు ప్రతిఒక్కరూ గొడ్డు (బీఫ్) మాంసం తింటారని వెల్లడించారు. బీఫ్ తినడంపై రాష్ట్రంలో ఎలాంటి ఆంక్షలే లేవని తెలిపారు. ఇది తమ ఆహార అలవాటు, సంస్కృతిలో భాగమని పేర్కొన్నారు. రాష్ట్రంలో అందరూ తమకు కావాల్సింది తినే స్వేచ్ఛ ఉందని వ్యాఖ్యానించారు. దీనిని ఎవరూ ఆపలేరని అన్నారు. ఈ విషయంలో పార్టీకి ఎలాంటి ఇబ్బందిలేదని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలు ఆమోదించిన తీర్మానంపై తనేం మాట్లాడదలుచుకోలేదని చెప్పారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మేఘాలయలో ఉన్న వారందరూ బీఫ్ తింటారు. దానిపై ఎలాంటి నియంత్రణ లేదు. నేను కూడా తింటాను. మేఘాలయాలో బీఫ్‌పై నిషేధం లేదు. ఇది ప్రజల జీవనశైలి, దీనిని ఎవరూ ఆపలేరు. భారతదేశంలో కూడా అలాంటి నియమం లేదు. అయితే కొన్ని రాష్ట్రాలు కొన్ని చట్టాలను ఆమోదించాయి. మేఘాలయాలో, మాకు కబేళా ఉంది. ప్రతి ఒక్కరూ ఆవు లేదా పందిని తీసుకొని మార్కెట్‌కు తీసుకువస్తారు. వీటిని పరిశుభ్రంగా ఉంచుతారు. అందుకే ఇక్కడి వారికి తినే అలవాటు ఉంది అని అన్నారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో వచ్చి తొమ్మిదేళ్లు అవుతోందని, ఈ కాలంలో దేశంలో ఏ చర్చిపై కూడా దాడులు జరగలేదని ప్రస్తావించారు. అలాగే బిజెపి అధికారంలో ఉన్న గోవా, నాగాలాండ్‌లో కూడా చర్చిలపై అలాంటి ఘటనలేవి చోటు చేసుకోలేదని గుర్తు చేశారు. బిజెపి క్రైస్తవ వ్యతిరేక పార్టీగా ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. కొన్ని రాజకీయ పార్టీలు ముఖ్యంగా కాంగ్రెస్, టిఎంసి చేస్తున్న ఆరోపణలు కేవలం ఎన్నికల ప్రచారం కోసమేనని మండిపడ్డారు. మేఘాలయలో క్రిస్టియన్లే అధికంగా ఉంటారని అందరూ చర్చికి వెళ్తారని ఎర్నెస్ట్ తెలిపారు. ఈ సారి తప్పకుండా బిజెపి ప్రభుత్వమే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఎన్నికల్లో తమ పార్టీ ప్రభుత్వానికి కావాల్సిన మెజార్టీ సాధిస్తుందన్నారు. కాగా మేఘాలయలో ఫిబ్రవరి 27న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.



# మరోసారి మంచు గుప్పిట్లో అమెరికా 1500కుపైగా విమానాలు రద్దు!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 23:** అమెరికా మరోసారి శీతాకాలపు మంచు తుపాను గుప్పిట్లో చిక్కుకుంది. అగ్రరాజ్యం పశ్చిమ తీరం నుంచి గ్రేట్ లేక్స్ వరకు భారీగా మంచు కురుస్తోంది. దీంతో లక్షలాది ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వేలాది విమానాలు రద్దయ్యాయి. లాస్‌ఏంజెల్స్ సమీపంలో సాధారణంగా వెచ్చగా ఉండే ప్రాంతాలకు భారీ హిమపాతం హెచ్చరికలు జారీఅయ్యాయి. మిన్నెసోటాలో పరిస్థితులు తీవ్రమయ్యే అవకాశం ఉందని జాతీయ వాతావరణ సేవల విభాగం హెచ్చరించింది. గంటకు 55 నుంచి 70 కిలోమీటర్లతో వీచే గాలులతో కలిపి భారీగా మంచు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రహదారులపై ప్రయాణించాల్సి వస్తే తప్పనిసరిగా సేఫ్టీ కిట్‌ను వెంట ఉంచుకోవాలని సూచించింది. డెన్వర్, సాల్ట్ లేక్ సిటీ, మినియాపొలిస్, సెయింట్ పాల్, వ్యోమింగ్‌లలోనూ పరిస్థితులు దారుణంగా మారాయి. ఫ్లైట్‌అవేర్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం తెల్లవారుజాము నాటికి దేశవ్యాప్తంగా 1,550 విమానాలు రద్దయ్యాయి. దాదాపు 2.80 లక్షల ఇళ్లకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయాయి. వాటిలో దాదాపు సగం మిచిగాన్‌లోనే ఉన్నాయి. ప్రమాదకర శీతాకాలపు తుపానును ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలని లాస్ ఏంజిల్స్‌లోని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇలా ఒకవైపు అమెరికా పశ్చిమ, ఉత్తర ప్రాంతాలు చలితో వణుకుతుంటే, తూర్పు ప్రాంతాల్లో అసాధారణ ఉష్ణోగ్రతలు నమోదవుతుండడం విశేషం. ముఖ్యంగా ఒహైయో వ్యాలీ, మధ్య అట్లాంటిక్‌లలో సగటు కంటే 40 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని జాతీయ వాతారణ శాఖ తెలిపింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 193, మృతి ఒకరు దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,85,450

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 193 కేసులు నమోదయ్యాయి. మృతి ఒక్కరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,85,450కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,52,687 మంది కోలుకోగా 2000 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,763కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,463కి చేరగా, 79,88,918 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,487కి చేరింది. అందులో 67,57,639మంది కోలుకున్నారు. 71,581మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,519చేరింది. అందులో 40,33,017మంది కోలుకున్నారు. 40,310మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,801కి చేరింది. అందులో 35,56,695 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# కరోనా భయంతో 3 యేళ్లుగా గదిలోనే..

## భర్తను కూడా రానివ్వకుండా పదేళ్ల కొడుకుతో జీవిస్తున్న భార్య



**గురుగావ్, ఫిబ్రవరి 23:** కొవిడ్ భయం వీడడం లేదు. మూడేళ్లు గడుస్తున్నా బయటకు వచ్చేందుకు బయపడుతున్నారు కొందరు జనం. బయటకి రాకుండా ఇంట్లోనే ఉండిపోతున్నారు. ఇలాంటి ఘటనే ఒకటి తాజాగా గురుగావ్‌లో వెలుగులోకి వచ్చింది. తన 10యేళ్ల కుమారుడిని కూడా ఇంట్లో నుంచి బయటకు రానియ్యకుండా ఇంట్లోనే ఉంటోంది ఓ మహిళ. భర్త ఎంత చెప్పినా వినలేదు. దీంతో భర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అప్పుడు తల్లీకుమారుడిని పోలీసులు ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన ఇప్పుడు సంచలనంగా మారింది. హరియాణా రాష్ట్రంలో జరిగిన ఈ ఘటన అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. గురుగావ్‌లోని మారుతీ విహార్‌కు చెందిన మున్‌మున్ అనే మహిళ తన భర్త, 10 యేళ్ల కుమారుడితో కలిసి ఉంటోంది. అయితే కొవిడ్ వచ్చినప్పటి నుంచి ఆమె తన కుమారుడితో కలిసి ఇంట్లో నుంచి బయటకు రావడం లేదు. చివరికి తన కుమారుడిని కూడా బయటకు వెళ్లేందుకు నో చెప్పడంతో పాటు, తన భర్త బయటికి వెళ్లి వస్తాడని, తమకు కరోనా వస్తదేమోనని తనను కూడా ఇంట్లోకి రానివ్వకుండా లోపలి నుంచి తాళం వేసుకుంది. గత మూడేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగు తుండడంతో బంధువులు, స్నేహితుల ఇంట్లో కొన్నాళ్ల పాటు తలదాచుకున్న భర్త చివరికి పోలీసులకు ఫిర్యాదుచేశాడు. దీంతో పోలీసులు ఆరోగ్య సిబ్బందిని వెంటబెట్టుకుని ఇంటి తలుపులు పగలగొట్టి తల్లీకుమారుడిని ఆస్పత్రికి తరలించారు. మున్‌మున్ భర్త ఆమెకు, కుమారుడికి భోజనం, నీరు అందించి అనంతరం ప్రాథమిక చికిత్స అందించారు. కొవిడ్ ముగిసిందని తన భార్యను ఒప్పించే ప్రయత్నం చేసినా ఆమె వినలేదని ఆవేదన వ్యక్తం చేశాడు.

**అసలేం జరిగిందంటే:** 2020లో మొదటి లాక్‌డౌన్ ఆంక్షలు ఎత్తివేసిన తర్వాత ఆమె మరింత అప్రమత్తమైంది. రోజూ భోజనానికి భర్త సాయం తీసుకుంది. విచిత్రమేమిటంటే, లాక్‌డౌన్ ఎత్తివేసినప్పుడు ఇంట్లో నుంచి బయటకు వచ్చిన భర్తను ఇంట్లోకి రానివ్వలేదు. ఓ ప్రైవేట్ కంపెనీలో ఇంజినీర్‌గా పనిచేస్తున్న మహిళ భర్త సుజన్ మాజీ ఇంటి మెయిల్ డోర్ వద్దకు కిరాణా సామాన్లు తెచ్చేవాడు. ఇంటి అద్దె, కరెంటు, నీటి బిల్లులు సహా అన్ని అవసరాలను బయటి నుంచి తీర్చుకునేవారు. విడియో కాల్ ద్వాఆర మాత్రమే మాట్లాడుకునేవారు. మూడేళ్లుగా ఆమె, కొడుకు ఇంటికే పరిమితమయ్యారు. భర్త ఎన్నిసార్లు విన్నవించినా ఆమె ఒంటరిగా ఇంటి నుంచి బయటకు రాలేదు. మూడేళ్లుగా తల్లికొడుకులు బయటకు రాకపోవడంతో ఇంట్లో అనవసరమైన వస్తువులు, జుట్టు, కిరాణా సామాన్లు కుప్పలు తెప్పలుగా పోసి చెల్లకుండీగా మార్చేసింది. తన కొడుకు జుట్టును ఇంట్లో కత్తిరించింది. గ్యాస్ పొయ్యికి బదులుగా వారు ఇండక్షన్ ద్వారా వంటలు చేసుకునేవారు.

# జైలులో సుకేశ్ విలాస జీవితం

## ఆకస్మిక తనిఖీల్లో పట్టుబడ్డ విలువైన వస్తువులు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:** మనీ లాండరింగ్ కేసులో అరెస్టయిన సుకేశ్ చంద్రశేకర్ ఢిల్లీలోని మండోలీ జైలులో విలాస జీవితం గడుపుతున్నట్లు జైళ్లశాఖ ఉన్నతాధికారులు గుర్తించారు. జైలులోని అతని గదిలో ఆకస్మికంగా తనిఖీలు చేయగా..భారీగా నగదు, విలువైన వస్తువులు కనిపించాయి. అందులో రూ.లక్షన్నర విలువైన చెప్పులు, రూ.80 వేల విలువైన రెండు జీన్స్ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. తనిఖీలకు సంబంధించిన సిసిటివి ఫుటేజీలు లీకయ్యాయి. దాదాపు ఏడుగురు అధికారులు సుకేశ్ గదిలోకి వెళ్లి అతని బ్యాగుల్ని తెరిచి తనిఖీ చేస్తుండగా..అతడు ఓ మూలన నిల్చున్న దృశ్యాలున్నాయి. మరో వీడియోలో అధికారుల ముందు సుకేశ్ విలపిస్తున్న దృశ్యాలున్నాయి. సుకేశ్‌ను రూ.200 కోట్ల మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) విచారిస్తున్న విషయం తెలిసిందే. రాన్‌బాక్సీ మాజీ ప్రమోటర్ మల్వీందర్‌సింగ్‌ను జైలు నుంచి విడిపిస్తానంటూ అతని భార్య నుంచి రూ.మూడున్నర కోట్లకుపైగా వసూల్ చేసినట్లు కూడా సుకేశ్‌పై ఇడి అభియోగాలు మోపింది.

# కేరళ చిన్నారికి అరుదైన వ్యాధి

## పేరు చెప్పకుండా అకౌంట్‌కు రూ.11 కోట్లు బదలీ

**తిరువనంతపురం, ఫిబ్రవరి 23:** అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఓ చిన్నారి చికిత్స కోసం గుర్తుతెలియని ఓ వ్యక్తి రూ.11 కోట్లు విరాళంగా ఇచ్చి గొప్ప మనసు చాటుకున్నాడు. బ్యాంకు ఖాతాకు డబ్బు జమచేశాడు కానీ తన వివరాలేవీ చెప్పలేదు. విదేశాల్లో ఉండే ఆయన చిన్నారి ప్రాణాలను నిలబెట్టడానికి తన వంతుగా భారీ సాయం చేసి ఆ కుటుంబాన్ని ఆదుకున్నాడు. కేరళలోని ఎర్నాకుళానికి చెందిన నౌకాదళ అధికారి సారంగ్, అతిధి దంపతుల కుమారుడు 16 నెలల నిర్వాణ్ స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ టైప్2 అనే వ్యాధితో బాధపడుతున్నాడు. నిర్వాణ్ పుట్టి 15 నెలలైనా కూడా కాళ్లు కదపలేదు. దీంతో సారంగ్ దంపతులను జనవరిలో వైద్యులు సంప్రదించగా స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ టైప్2 ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. అరుదైన ఈ వ్యాధికి రెండేళ్లు నిండకుండా కొన్ని రకాల ఔషధాలు వాడితేనే చికిత్సకు వీలుతుందని వైద్యులు సూచించారు. ఈ ఔషధాలను అమెరికా నుంచి తెప్పించాల్సి ఉంటుంది. రూ.17.5 కోట్లు ఖర్చువుతుందని చెప్పారు. బాబుకు చికిత్స చేయించేందుకు అవసరమైన సొమ్ము లేకపోవడంతో తమ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా నిర్వాణ్ తల్లిదండ్రులు ఆర్థిక సహాయం కోసం క్రౌండ్ ఫండింగ్ ప్రారంభించారు. దీంతో పలువురు దాతలు బాబు ఖాతాలోకి విరాళాలను జమ చేస్తున్నారు. ఫిబ్రవరి 19 వరకు ఖాతాలో రూ.5.42 కోట్లు విరాళాలు రాగా ఫిబ్రవరి 20కి అది రూ.16 కోట్లు దాటింది. తన పేరు చెప్పకుండా ఓ వ్యక్తి రూ.11 కోట్లు జమచేసినట్లు సారంగ్ కుటుంబం ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేసింది. విదేశాల్లో ఉండే అతడు 1.4 మిలియన్ డాలర్లు జమచేశాడని చెప్పింది. దీంతో నిర్వాణ్ చికిత్సకు సరిపడే నగదు కష్టాలు దాదాపు తీరినట్లు. ఆర్థిక కష్టాలు దాదాపు ఓ కొలిక్కి వచ్చినట్లయింది.



మరో రూ.80 లక్షలు వస్తే నిర్వాణ్ చికిత్సకు సరిపడా డబ్బులు సమకూరినట్లే. ఇప్పటి వరకు 72 వేల మంది దాతలు విరాళాలు ఇచ్చారు. స్పైనల్ మస్క్యులర్ అట్రాఫీ టైప్2 ఇది ప్రపంచంలోనే అత్యంత అరుదైన వ్యాధి. మెడ నిలబడకపోవడమే దీని ప్రధాన లక్షణం. ఈ వ్యాధిని నయం చేయాలంటే నొవార్టిస్ ఫార్మా తయారు చేసిన రూ.16 కోట్లు ఖరీదైన జొల్జెన్స్మా ఇంజక్షన్. ప్రపంచంలోనే ఇది అత్యంత ఖరీదైన ఔషధం. ఎస్ఎంఎలో టైప్ 2 చాలా డేంజర్. జన్యుపరమైన ఈ వ్యాధికి జీన్ థెరపి అనే చికిత్సా విధానం అందుబాటులో ఉంది.

# చైనా సరిహద్దుల్లో భారీ భూకంపం రిక్టర్ స్కేల్‌పై 7.2గా నమోదు

**బీజింగ్, ఫిబ్రవరి 23:** చైనా సరిహద్దుల్లోని తజికిస్థాన్‌లో గురువారం ఉదయం భారీ భూకంపం సంభవించింది. తూర్పు తజికిస్తాన్‌లో సంభవించిన ఈ భూకంపం రిక్టర్ స్కేల్‌పై 7.2 తీవ్రతగా నమోదయింది. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 5.37 గంటలకు భూకంపం చోటు చేసుకోగా 20.5 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. అయితే, చైనా భూకంప నెట్‌వర్క్స్ కేంద్రం 10 కిలోమీటర్ల లోతులో ఉందని పేర్కొంది. అయినప్పటికీ అమెరికా జియోలాజికల్ సర్వే సహా వివిధ ఏజెన్సీలు భూకంపం పరిమాణాన్ని నివేదించడంలో విభిన్నంగా ఉంటాయి. ఆఫ్ఘనిస్తాన్, చైనా సరిహద్దులకు దాదాపు 67 కిలోమీటర్ల దూరంలో ఉండే స్వయంప్రతిపత్తి ప్రాంతం గోర్నోబదాక్షన్‌లోని పర్వత సానువుల్లోని చిన్న పట్టణం ముర్ఘోబ్‌వద్ద భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. తొలుత 7.2 తీవ్రతతో సంభవించగా మరో 20 నిమిషాల వ్యవధిలో 5.0, 4.6 తీవ్రతతో రెండు భూకంపాలు నమోదయ్యాయి. భూకంపం సంభవించిన ప్రాంతంలో జనాభా చాలా తక్కువగా ఉంటుంది. దాని చుట్టూ ఎత్తైన పామిర్ పర్వతాలు ఉన్నాయి. తజికిస్తాన్‌లోని అతిపెద్ద సరస్సులలో ఒకటైన సరెజ్ సరస్సు ఈ ప్రాంతంలో ఉంది. ఆక్వామారిన్ రంగులో ఉండే ఈ సరస్సు 1911లో సంభవించిన భూకంపం ఫలితంగా ఏర్పడింది. పామి ర్ పర్వతాలలో లోతైన సహజసిద్ధ ఆనకట్ట సరెజ్ సరస్సు వెనుక ఉంది. ప్రకృతి వైపరీత్యాలతో ఒక వేళ ఈ ఆనకట్టకు ఏదైనా ప్రమాదం జరిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మధ్య ఆసియాలో ఉండే తజికిస్తాన్ తరచూ వరదలు,



భూకంపాలు, కొండచరియలు, మంచుచరియలు, మంచు తుఫాన్ల ముప్పును ఎదుర్కొంటోంది. గోర్నో బదాక్షన్ ప్రాంతంలో ఫిబ్రవరి 15న మంచు చరియలు విరిగిపడి 9 మంది ప్రాణాలు కోల్పోయారు. అదే రోజున తజికిస్తాన్ రాజధాని దుషాంబేలో మరొకరు మంచుచరియలు కారణమన్నారు.

# రాజాజీ మనవడు కాంగ్రెస్‌కు గుడ్‌బై!




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి23:** అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ భారత్ జోడో యాత్ర తలపెట్టిన విషయం తెలిసిందే. మరోవైపు కాంగ్రెస్ పార్టీకి సీనియర్ లీడర్లు మాత్రం షాకిస్తూనే ఉన్నారు. ఇప్పటికే పలువురు సీనియర్ నేతలు కాంగ్రెస్‌ను వీడగా తాజాగా మరో నేత పార్టీకి గుడ్‌బై చెప్పారు. స్వతంత్ర భారత మొదటి గవర్నర్ జనరల్‌గా పనిచేసిన సి.రాజగోపాలాచారి మనమడు సిఆర్ కేశవన్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, తమిళనాడు కాంగ్రెస్ కమిటీ ఛారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ సీనియర్ నేత సిఆర్ కేశవన్ హస్తం పార్టీకి గుడ్‌బై చెప్పారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గేకు పంపించారు. ఈ లేఖలో కేశవన్ కీలక విషయాలను వెల్లడించారు. తనకు 20 ఏళ్లకు పైగా పార్టీకి సేవ చేసే బాధ్యతలు ఇచ్చినందుకు కాంగ్రెస్‌కు, సోనియాగాంధీకి కేశవన్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీలో ప్రతి ఒక్కరితోనూ తనకు మంచి సంబంధాలు ఉన్నాయని లేఖలో చెప్పుకొచ్చారు. ఇక తాను 2001లో కాంగ్రెస్ పార్టీలో చేరిన సమయాన్ని గుర్తుచేసిన కేశవన్ దేశానికి సేవ చేయడానికే విదేశాల నుంచి స్వదేశానికి వచ్చి పార్టీలో చేరినట్లు తెలిపారు. కానీ ఇప్పుడు ఆ అవకాశం పార్టీలో ఇవ్వడం లేదని కేశవన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పార్టీలో ప్రస్తుతం విలువలు లేవని ఆరోపించారు. పార్టీకి సేవ చేసినన్ని రోజు తన ప్రయాణం సవాలుగా, ఆకర్షనీయంగా ఉందని చెప్పారు. అలాగే తనకు శ్రీపెరంబుదూర్‌లోని రాజీవ్‌గాంధీ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యూత్ డెవలప్‌మెంట్‌కు వైస్ ప్రెసిడెంట్‌గా, ప్రసారభారతి బోర్డు సభ్యుడిగా సేవలందించే అవకాశం లభించిందని చెప్పారు. ఇదే సమయంలో తనకు వేరే పార్టీలో చేరే ఆలోచన ప్రస్తుతం లేదని స్పష్టం చేశారు.

# ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ కేసులు

## 67.91 కోట్లకు పెరిగిన వైరస్‌కేసులు 67.94 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఫిబ్రవరి 23:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులు పెరుగుతూనే ఉన్నాయి. ఉన్న కేసులకు తోడు కొత్తకేసులు నమోదవుతుండటంతోప్రజలు భయాందోళనలకు లోనవుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 67.91కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 67.94 లక్షలమందిచనిపోయారు. మరో 40,449 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తంకరోనా కేసులు 24.60 కోట్లమందికి సోకి 20.15 లక్షలమందిచనిపోయారు. మరో 6466 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.16 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.84లక్షలమంది పరిస్థితి విషమంగా ఉంది. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.43 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.09 లక్షలమందిచనిపోయారు. మరో 7602 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.95 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.74 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.41కోట్లమందికికరోనా సోకి వారిలో 15.35 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 19.87 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.79 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.49 లక్షలమంది చనిపోయారు. మరో 10,196 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.62 కోట్లకుపైగా



నమోదుకాగా మరో 40.08 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమందికి కరోనా సోకి వారిలో 2,58,576 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,57,754 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే వైరస్‌తో కొనసాగుతున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లమందికి కరోనాసోకి వారిలో 25,968 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# నా పరువు పోయింది..రూ.కోటి చెల్లించు!

బెంగళూరు, ఫిబ్రవరి 23: ఇద్దరు సీనియర్ అధికారిణుల మధ్య వ్యక్తిగత ఫైట్ కర్ణాటకలో తీవ్ర సంచలనంగా మారింది. రోహిణీ సింధూరి వ్యక్తిగత చిత్రాలను బయటపెడుతూ ఐపిఎస్ అధికారిణిఓ రూపా మౌద్గిల్ చేసిన ఆరోపణలు, ఎన్నికల ముందు బసవరాజ్ బొమ్మై ప్రభుత్వాన్ని చికాకు పెడుతున్నాయి. ఇక వీరి వివాదం ఇక్కడితో ఆగిపోలేదు. తన కుటుంబాన్ని కాపాడుకునేందుకే తాను పోరాడుతున్నట్లు రూప



తాజాగా పోస్ట్ పెట్టగా, సింధూరినేమో ఆమెకు లీగల్ నోటీసులు పంపారు. బేషరతుగా లిఃతపూర్వక క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. పరువుకు భంగం కలిగించినందుకు, ఆరోపణలతో మానసిక వేదన కలిగించినందుకు రూ.కోటి పరిహారం చెల్లించాలని ఆ నోటీసుల్లో వెల్లడించారు.' ఈ వ్యవహారం తనకు తెలిసిన వారి మధ్య ఒక చర్చనీయాంశంగా మారడంతో రోహిణీ కొద్దిరోజులుగా నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు' అని వాటిల్లో పేర్కొన్నారు. అలాగే సింధూరిని ఉద్దేశించి చేసిన ఫేస్‌బుక్ పోస్టులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కోర్టు విచారణను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. రూపా మౌద్గిల్‌తో పాటు సింధూరి ఇద్దరూ సామాజిక మాధ్యమాల్లో ఎలాంటి ఆరోపణలను చేసుకోవద్దని, బహిరంగ ప్రకటనలు ఇవ్వొద్దని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వందితాశర్మ ఇప్పటికే ఆదేశించారు. ఇద్దరినీ బదలీ చేసి, పోస్టింగులు ఇవ్వకుండా పెండింగ్‌లో ఉంచారు. అయినా రూపా మళ్లీ ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టడం విశేషం.

# దశాబ్దాలవుతున్నా ఆధునీకరణకు నోచుకోని యర్రకాల్వ

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** యర్రకాల్వ పేరుతో వైతరణిని మరిపించే విధంగా ఒక ప(పె)ంట కాల్వ పట్టణంలో సరిగ్గా దక్షిణ దిక్కుగా ప్రవహిస్తూ భూలోకంలో యమలోకం ఎలా ఉంటుందో తేటతెల్లంచేస్తోంది. ఈయర్రకాల్వలో పలు ఆసుపత్రుల వ్యర్థాలు, శస్త్రచికిత్సల అనంతరం మానవ సంబంధ ఖండిత శరీర శకలాలు, భ్రూణ హత్యల ఆనవాళ్ళు, ప్రాణాలు హరించే సిరంజీ సూదులు, కుళ్ళి కంపుకొట్టే రకరకాల జంతువుల మృత కళేబరాలు, మరుగుదొడ్ల నుండి నేరుగా కాల్వలోకి విడుదలయ్యే మలమూత్రాలు, రక్తమాంసాలతో కూడిన వస్త్రాలు ఇలా గుర్తించుకుంటే పోతే ఇంకా మరెన్నో దుర్గంధాలు వెదజల్లే అశుద్ధాలతో యర్రకాల్వ పారుతున్న చీమునెత్తురుల వాగులా జగ్గయ్యపేట పట్టణ వాసులకు తప్పని సరి దారిద్రంగా పరిణమిస్తోంది. ఇంతకు ముందు ఈకాల్వలోని మురుగు చేతులతో తొలగిస్తూ ఒక కాంట్రాక్టు కార్మికురాలు సిరంజీ సూది చేతి వేలికి గుచ్చుకుని గాయపడటం, అది ప్రాణాన్ని హరించే విధంగా పరిణమించటంతో తుదకు ఆమె చేతిని శస్త్రచికిత్సతో తొలగించిన సంఘటనలు ఈకాల్వ పరిస్థితిని తేటతెల్లం చేస్తున్నాయి. ఆక్రమణలతో, అశుద్ధాలతో, కాల్వలో పెరిగిపోయిన పిచ్చి మొక్కలతో దరిద్రాన్ని తలపించే యర్రకాల్వ గుండా ఈనీరు ఊరచెర్వుకు చేరుతుండటంతో చెరువు నీరంతా విషతుల్యంగా మారిపోతోంది. కాలుష్యానికే ఎగటుపుట్టే విధంగా నీటి కాలుష్యంతో ఊరచెర్వు పచ్చిబాలింతలా దర్శనమిస్తోంది. యర్రకాల్వలోని అడ్డంకులను తొలగించకుండా, భరించలేని కాలుష్యాన్ని నివారించకుండా ఇరిగేషన్‌శాఖ అధికారుల బాధ్యతా రాహిత్యం కారణంగా తెలంగాణా నుండి వచ్చే శుద్ధ సాగర్ జలాలు జగ్గయ్యపేటను చేరి అశుద్ధంగా మారి దోమల, ఈగల ఉత్పత్తి కేంద్రాలుగా వృద్ధి అవుతున్నాయి. నీటి ప్రవాహవేగం కూడా తగ్గిపోయి చెరువులోకి అతి తక్కువగా నీరు చేరుకుంటోంది. పట్టణంలోని ప్రధాన డ్రైన్ యర్రకాల్వను ప్రక్షాళనచేసేందుకు ఆధునీకరించేందుకు 2012 ఫిబ్రవరి నెలలో రూ.2.16 కోట్లతో ఇరిగేషన్ శాఖచేపట్టిన ఎర్రకాల్వ డ్రైన్ ఆధునీకరణలకు అరిష్టాలు వీడటంలేదు. నాడు విజయవాడ ఎంపి లగడపాటి రాజగోపాల్ శంకుస్థాపనచేసిన తర్వాత పట్టుమని రెండు నెలలు కూడా నిర్మాణ పనులు సక్రమంగా జరుగలేదు. కాల్వ ఆక్రమణల తొలగింపులో నెలకున్న సమస్యలను పరిష్కరించుకోవటంలో ఇరిగేషన్ శాఖ పూర్తిగా విఫలం అయ్యింది. ఒకపక్క ఆక్రమణలు ఏకపక్షంగా తొలగిస్తూ మరోపక్క ఆక్రమణలను ప్రోత్సహిస్తూ అధికార య ంత్రాంగంచేసిన తప్పిదాలతో రూ.2 కోట్ల బృహత్ ప్రాజెక్టుకు గ్రహణంపట్టింది. 2012 ఫిబ్రవరి 10వ తేదీన ఎంపి లగడపాటి ఎర్రకాల్వ ప్రాజెక్టుకు భూమిపూజచేసి పనులు ప్రారంభించారు. ఆర్టీసి బస్‌డిపో ప్రాంతం నుండి రైతుబజార్‌వెనుక ఊరచెర్వులో కాల్వ కలిసేవరకు 1.2 కిలోమీటర్ల మేరకు కాంక్రీట్ డ్రైన్ నిర్మాణాన్ని ఇరిగేషన్‌శాఖచేపట్టింది. అయితే అధికారులు ఎర్రకాల్వ తూర్పుభాగంలోని ఆక్రమణలు తొలగించకుండా వాటి పక్కనుండి కాంక్రీట్ డ్రైన్ నిర్మాణం మొదలుపెట్టారు. 7.6 మీటర్ల బెడ్ కా ంక్రీట్‌తో రెండు పక్కల అంచుగోడలను 5 మీటర్ల విడితితో నిరా ్మణం చేపట్టారు. చెరువు లెవల్ నుండి 0.3 మీటర్ల ఎత్తును మట్టంగాచేసుకుని పైఎత్తునుండి నీరు ఎక్కడా నిలవకుండా నేరుగా చెరువులోకి పారేవిధంగా బెడ్ కాంక్రీట్ నిర్మించాలని సంకల్పించారు. గతంలో ఎర్రకాల్వ పక్కన రోడ్డు నిర్మించేందుకు అక్కడి ఆక్రమణలు తొలగించి మున్సిపల్ అధికారులు మెటల్ రోడ్డు నిర్మించారు. ఈసందర్భంలో కేవలం కాల్వ పడమటి దిక్కులోని ఆక్రమణలు మాత్రమే తొలగించి అక్కడ రోడ్డువేశారు. కాల్వ తూర్పుదిక్కునకూడా చాలా ఆక్రమణలు జరిగాయి. 60 అడుగులు ఉండాల్సిన కాల్వ పరిస్థితి ఆక్రమణల పర్వంలో కొన్నిచోట్ల కేవలం 6 అడుగులకు పరిమితమైంది. ఆక్రమణలను మున్సిపల్, రెవిన్యూ శాఖల సమన్వయంతో తొలగించి నిర్వాసితులకు ప్రత్యామ్నాయంగా నివేశన స్థలాలు, పక్కాగృహాలు కల్పించి ప్రాజెక్టును ప్రజా ప్రయోజనకరంగా నిర్మించే దృక్పథం కొరవడింది. నాటి అధికార పార్టీకి చెందిన నాయకుల అవగాహన రాహిత్యం, ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టినా పట్టించుకోని అధికార గణం మధ్య ఈప్రాజెక్టు నిర్మాణం పాము మెలికల్లా కాంగ్రెస్ ప్రభుత్వకాలంలో కొనసాగింది. ప్రాజెక్టు డిజైన్ మారుస్తూ ఆక్రమణలు తొలగించకుండా అడ్డదిడ్డంగా నిర్మించటం ఏమాత్రం సమంజసం కాదని నాడు వైఎస్ఆర్‌సిపి జిల్లా కన్వీనర్‌గా సామినేని ఉదయభాను సైతం ఆక్షేపించారు.



అయ్యప్పనగర్ ప్రాంతంలో యర్రకాల్వ దుస్థితి

సీతారామపురం పరిసర ప్రాంతాల మురుగుతోపాటు సమీపంలోని పలు వైద్యశాలల వ్యర్థాలు ఎర్రకాల్వలోకి చేరి మురుగునీరు పారుదల లేక భరించలేని దుర్గంధాన్ని వెదజల్లుతోంది.

సీతారామపురం, ఇందు హోటల్ ప్రాంతాల నుండి బెతెస్థ ప్రార్ధనామందిరం వెనుక భాగంలోని ఎర్రకాల్వకు దాదాపు 90 శాతం మురుగుచేరుతోంది. మున్సిపల్, ఇరిగేషన్ శాఖల యంత్రాంగ అవగాహనాలోపం, నిర్లక్ష్యం కారణంగా పంటకాల్వ అయిన ఎర్రకాల్వ మురుగునీటి కాల్వగా రూపాంతరం చెందింది. యర్రకాల్వ ప్రక్షాళన ఎప్పుడు జరుగుతుందనేది మాత్రం ఆపెరుమాళ్ళకే తెలియాలని జగ్గయ్యపేట వాసులు ఆకాశంవైపు ఆశగా చూస్తున్నారు మరి..!

ఊర చెర్వును ట్యాంక్‌బండ్‌గా సుందరీకరణ చేస్తున్న క్రమంలో పట్టణవాసులకు దోమలు, అంటురోగాలను సంక్రమింపజేస్తున్న యర్రకాల్వను కూడా ఆధునీకరించాల్సిన అవసరం అత్యావశ్యమైవుంది.



పట్టాభిరామ్ సతీమణిని పరామర్శిస్తున్న మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్

## ఆంధ్రరాష్ట్రంలో అరాచక పరిపాలన సాగుతోంది

### - మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్రంలో అరాచక పరిపాలన కొనసాగుతోందని, వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ ఆరోపించారు. గన్నవరం ఘటనలో వైఎస్ఆర్‌సిపి గూండాలు దాడిచేస్తే ప్రభుత్వం గాయపడిన బాధితులను నేరస్తులుగా అక్రమ కేసులు బనాయించి నియంతృత్వ పోకడలు పోతోందన్నారు. గురువారం టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ సతీమణి చందనను ఆయన పరామర్శించారు. ఈసందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగానికి బదులు రాజారెడ్డి రాజ్యాంగం రాష్ట్రంలో అమల వుతోందన్నారు. పట్టాభి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని చందనకు ధైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలో నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీచైర్మన్ గుంటుపల్లి నాగేశ్వరరావు తదతర నాయకులు పాల్గొన్నారు.

## ప్రాణం పోయాక గంటన్నర ఆలస్యంగా వచ్చిన అంబులెన్స్

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** సకాలంలోరాని 108 అంబులెన్స్ వలన ఒక నిండు ప్రాణంపోయింది. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో ఈదుర్ఘటన జరిగింది. జగ్గయ్యపేట మండలంలోని అనుమంచిపల్లి గ్రామానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న ఒక వ్యక్తిని అత్యవసర పరిస్థితిలో గురువారం అతడి కుమార్డు జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చాడు. 108కు ఫోన్ చేస్తే బిజీగా ఉన్నట్లు సమాచారం వచ్చింది. అయితే అరకొర సౌకర్యాలతో ప్రభుత్వాసుపత్రి వైద్యసిబ్బంది చికిత్స చేసినా ఫలితం లేకపోయింది. గంటన్నరపాటు వైద్యంచేసినా ప్రాణాన్ని కాపాడటం సాధ్యం కాలేదు. వ్యక్తి ప్రాణం గాలిలోకలిసిపోయిన తర్వాత అంబులెన్స్ వారి నుండి ఫోన్ వచ్చిందని మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాలకు సరిహద్దులోగల జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలోని ప్రభుత్వవైద్యశాలలో అత్యవసర పరిస్థితిలో కాపాడేందుకు అంబులెన్స్ ఏర్పాటు లేకపోవటం, ఆధునిక వైద్య సదుపాయాలు కొరవడటం, ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు అనేది కేవలం కాగితాలకు, హామీలకు పరిమితం కావటం ఈప్రాంతవాసుల దురదృష్టంగా పలువురు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జగ్గయ్యపేట ప్రాంతవాసులకు భరోసా కల్పించే దిశగా ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుచెయ్యాలని కోరుతున్నారు.

## గ్రేడ్-2 విఆర్వోల ప్రొబెషన్‌లో న్యాయం చేయండి

### - గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు

**విజయవాడ,ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో రిటైర్డ్ పార్ట్ టైమ్ గ్రామ రెవెన్యూ అధికారుల రేషన్ కార్డుల సమస్యలపై ఎన్నోసార్లు సివిల్ సప్లయి ఉన్నత అధికారులకు, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలు పరిష్కరించడానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం చేసిన కృషి ఫలించింది. ఆ ప్రకారం పదివేల లోపు ఉన్న రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు రేషన్ కార్డులు ఇవ్వడానికి నిర్ణయం తీసుకొని మెమో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు మాట్లాడుతూ రిటైర్డ్ పార్ట్ టైమ్ గ్రామ రెవెన్యూ అధికారులకు, న్యాయం చేసినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావులకు ఏపి రాష్ట్ర గ్రామ రెవెన్యూ సంఘం కృతజ్ఞతలు తెలిపింది. అలాగే అపరిష్కృతంగా ఉన్న గ్రేడ్2 విఆర్‌వోల ప్రొబేషన్ విషయంలో కూడా న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలనాయుడు తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

# శ్రీ కనకదుర్గమ్మ హుండీ లెక్కింపులు

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో గురువారం రక్షక సిబ్బంది, బ్యాంకు అధికారులు సమక్షములో స్వీయ పర్యవేక్షణలో హుండీలు లెక్కించగా 14 రోజులకు గాను రూ.2,11,36,722లు నగదుగాను, 558 గ్రాములు బంగారం రూపకంగాను, 4 కేజీల 605 గ్రాములు వెండిరూపకం గాను, ఆన్‌లైన్ హుండీ ద్వారా రూ.22,989/-లు లభించిందని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. కార్యక్రమంలో పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, నంబూరి రవి, చింకా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆలయ పర్యవేక్షణలో భాగంగా ఆలయ చైర్మన్ చీరల కౌంటర్‌ను సందర్శించి, వివరాలు అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు.- నిత్యాన్నదానానికి విరాళం : దుర్గమ్మ సన్నిధిలోని నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన కె.సావిత్రి మరియు కుటుంబ సభ్యులు రు.2,90,000/-ల విరాళాన్ని ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందజేశారు. వీరితో పాలక మండలి సభ్యులు ఉన్నారు. దాతలకు అమ్మవారి దర్శనం కల్పించి, దర్శనానంతరం అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మొమెంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



ఆలయ చైర్మన్‌కు విరాళమందిస్తున్న దాతలు



చీరల కౌంటర్‌ను పరిశీలిస్తున్న ఆలయ పాలక మండలి చైర్మన్

## ముగిసిన ఎమ్మెల్సీ నామినేషన్ల ఘట్టం

**అనంతపురం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త బ్యూరో:** పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ స్థానానికి స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ల ఘట్టం గురువారం సాయంత్రం ముగిసింది. గురువారం రోజు టీచర్ల ఎమ్మెల్సీ స్థానానికి 12, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి 33, స్థానిక సంస్థల కోటా క్రింద ఎమ్మెల్సీ స్థానానికి రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. ఇప్పటి వరకు మొదటి నుండి నామినేషన్లు దాఖలైనవాటిని పరిశీలిస్తే పశ్చిమ రాయలసీమ టీచర్ల ఎమ్మెల్సీ స్థానానికి 29 నామినేష్లు, పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్‌ఎమ్మెల్సీ స్థానానికి 94 నామినేషన్లు, స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ స్థానానికి 4 నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం ఈ నామినేషన్ల స్క్రూటినీ కార్యక్రమం ఉంటుంది. ఈ నెల 27వ తేది వరకు నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం ఉంటుంది.

# మార్చి 3 నుండి లక్షమోదక లక్ష్మీగణపతి మహాయజ్ఞం

### - సహస్రనామార్చాన, ఉదయాస్తమయ సేవలు ప్రారంభం

### - ఆలయ చైర్మన్, ఇఒ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఇఒ ఎ.వెంకటేశులు

**కాణిపాకం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** సత్యప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీస్వయంభు శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో మార్చి 3 నుండి 5 వరకు విశాఖ శారదా పీఠాధిపతులు ఆధ్వర్యంలో లక్షమోదక లక్ష్మీ గణపతి హవనము మహాయజ్ఞం పూజా కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశులు తెలిపారు. గురువారం స్థానిక ఈఓ కార్యాలయం సమావేశ మందరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ లోక క్షేమం కోరుతూ దేశం సుభిక్షంగా వుండాలని రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా కాణిపాకం ఆలయంలో లక్షమోదక లక్ష్మీ గణపతి హవనము పూజా కార్యక్రమాలను పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు విశాఖ శారదాపీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపా నంద్రేంద్ర సరస్వతి మహాస్వామి, పీఠం ఉత్తరాధికారులు శ్రీశ్రీశ్రీ స్వాత్మానంద్రేంద్ర సరస్వతి స్వాముల వారి పర్యవేక్షణలో ఈపూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ప్రధాన ఆలయంలో నూనతంగా ప్రవేశపెట్టిన సహస్రనామార్చాన, ఉదమాస్తమయసేవ ఆర్జిత సేవలను స్వామీజీలు ప్రారంభోత్సవం చేయనున్నట్లు తెలిపారు. ఈమేరకు ప్రధాన ఆలయం మూలస్థానంలో నిత్యం నిర్వహించే "సహస్ర నామార్చన సేవ"ను మార్చి 4న ఉదయం 6 గంటలకు, భక్తుల కోరిక మేరకు టీటీడీ తరహాలో 5న వేకువజామున 4 గంటలకు "ఉదమాస్తమయసేవ" ఆర్జిత సేవా కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. సహస్రనామార్చన సేవలో వెయ్యి రూపాయలు టిక్కెట్ ధర చెల్లించి దంపతులు పాల్గొనవచ్చునని తెలిపారు. వీరికి స్వామివారి శేషవస్త్రం, రవిక, పెద్ద లడ్డు ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే ఉదయమాస్తమయసేవకు లక్ష రూపాయలను టిక్కెట్ ధరగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈటిక్కెట్ తీసుకున్న భక్తులు ఇద్దరు వేకువజామున 4 గంటలకు ప్రారంభమయ్యే బిందె తీర్థం అభిషేకం నుడి రాత్రి 9 గంటలకు జరిగే ఏకాంత సేవ వరకు జరిగే 13 రకాల ఆర్జిత సేవల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈవిధంగా పదేళ్ళ పాటు ఏడాదిలో ఒక్కరోజు ఈసేవలో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నట్లు చైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశులు తెలిపారు. అలాగే ఆసేవలో పాల్గొనే భక్తులకు ఉచిత ప్రసాదాలతో పాటు రెండు రోజుల పాటు ఏసీ గదులో వసతి కల్పించనున్నట్లు వారు తెలిపారు. ఈపూజా కార్యక్రమాలు మార్చి 2న గణపతిపూజతో ప్రారంభమయ్యే లక్షమోదక లక్ష్మీగణపతి హావనము పూజా కార్యక్రమాలు 5న మధ్యాహ్నం 12.30 గంటలకు జరిగే మహాస్వామివారి దివ్య ఆశీస్సులతో ముగుస్తుందన్నారు. ఈసందర్భంగా మూడు రోజుల పాటు ఉదయం, సాయంత్రం వేళల్లో స్వామీజీల భక్తులు దివ్య అనుగ్రహ సందేశాలు, యతీశ్వరుల మోధక మన విశిష్ట వచనములు, పీఠాధిపతులు సత్కార విశిష్ట వచనములు అందించనున్నారు. ఇదిలా వుండగా తమిళనాడు ట్రావన్‌కోర్ దేవస్థానమ్ రాజమాత మార్చి 1న స్వామివారి దర్శనార్థం వస్తున్నందున ఆలయానికి ఏనుగును బహూకరించాలని కోరనున్నట్లు తెలిపారు. దేవస్థానంలో ప్రతిష్టాత్మకంగా మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈపూజా కార్యక్రమాల్లో ఆలయ ఉభయదారులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని చైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశులు కోరారు. ఈవిలేకరుల సమావేశంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలో సమగ్ర సస్యరక్షణ చేపట్టాలి

### కోస్తా ప్రాంతంలో వ్యవసాయ పర్యావరణ పెంపు సదస్సులో వక్తలు

**తిరుపతిరూరల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** ఉద్యాన పంటల్లో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎల్.ప్రశాంతి తెలిపారు. తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో కోస్తా ప్రాంతంలో 'వ్యవసాయ పర్యావరణ స్థితిస్థాపకత పెంపు' అనే అంశంపైన నిర్వహిస్తున్న జాతీయ సదస్సులో రెండోరోజు వ్యవసాయ, అనుబంధ రంగాలలో శాస్త్ర సాంకేతిక పరిశోధనలు ద్వారా కోస్తా ప్రాంతాలలో ఉత్పాదకత పెంపుదలకు విస్రృతంగా చర్యగోష్టులు నిర్వహించారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం (అంగ్రూ), కేంద్ర చౌడు నేలలు పరిశోధనా సంస్థ (ఐకార్) సంయుక్త సహకారంతో భారతీయ తీర ప్రాంత వ్యవసాయ పరిశోధన సంఘం నిర్వహిస్తున్న ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎల్. ప్రశాంతి, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ సి.రమణ, శ్రీవేంకటేశ్వర వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి పర్యవేక్షణలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పశువైద్య కళాశాల ఆడిటోరియంలో నాలుగు వేదికలు ఏర్పాటు చేసి చర్చాగోష్టులను నిర్వహించారు. ప్రధానంగా కోస్తా ప్రాంతాలు, ముంపుకు గురైయ్యే ప్రాంతాలలో సమగ్ర నీటి యాజమాన్యం, పంటల సరళిపై డాక్టర్ కె.జి మండల్ ఉపన్యసించారు. ఉద్యానపంటలలో సమగ్ర సస్యరక్షణ, పంటల అభివృద్ధిలో జన్యు విధానాలు, పంటల ఉద్పాకతపై జీవ జీవేతర పరిస్థితుల ప్రభావం, సహజ వనరుల యాజమాన్యం, కోస్తా సముద్రతీర ప్రాంతాలలో జీవ వైవిధ్యం, సాంఘీక, ఆర్థిక బాధ్యతలపై సాంకేతిక ప్రభావం అనే ప్రధాన అంశాలపై నిపుణుల అభిప్రాయాలను వ్యక్త పరిచారు. కోస్తా సముద్రతీర ప్రాంతాలలో వ్యవసాయం, వ్యవసాయ ఉత్పాదకతలో ఎదురయ్యే సమస్యలు పట్ల అవగాహన, మారుతున్న వాతావరణ పరిస్థిలు, శాస్త్రీయ సాంకేతి అంశాల ద్వారా వ్యవసాయంలో స్థితి స్థాపకతను సాధించి కోస్తా తీర ప్రాంతాల ప్రజల జీవనోపాధుల మెరుగుపరిచేందుకు వ్యూహాలను రూపొందించడం, తీర ప్రాంతాలలో ఎదురయ్యే క్లిష్ట సమస్యలపై పరిశోధనలు ద్వారా విజ్ఞానాన్ని అందించడం, మారుతున్న సామాజిక పరిస్థితుల నేపథ్యంలో మార్కెట్ విశ్లేషణ, విలువ ఆధారిత ఉత్పత్తుల అంశాల ఆధారంగా భవిష్యత్ ప్రణాళికలు రూపొందించడం అనే అంశాలను చర్చించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎపి రెవెన్యూ జెఎసి చైర్మన్ విఎస్ దివాకర్

## ఎపిజిఇఎ తో ఇక మాకు సంబంధం లేదు

### - ఎపి రెవెన్యూ జెఎసి చైర్మన్ విఎస్ దివాకర్

**విజయవాడ,ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఉద్యోగులంతా అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ విఎస్ దివాకర్ తెలిపారు. గురువారం పూజిత కాన్ఫరెన్స్ హాల్లో రెవెన్యూ డిపార్ట్‌మెంట్ 23 జిల్లాల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్న ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏపిజిఈఏ సంఘ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేయడం అభ్యంతరకరమని, దీనివలన ఉద్యోగుల మనోభావాలు దెబ్బ తిన్నాయని, ఉద్యోగులకు సమస్యలు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం దగ్గర లేదా ప్రభుత్వ అధికారుల వద్ద గాని సామరస్యంగా తేల్చుకోవడం గాని, తేలని పక్షములో పోరాటం ద్వారా సాధించాలి గాని అనాలోచితంగా పబ్లిసిటీ స్టంట్‌ల ద్వారా ఉద్యోగుల ప్రయోజనాలు దెబ్బతీసే చర్యగా భావిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నుండి ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ జెఏసి తప్పుకుంటోందని అన్నారు. ఇకనుండి మాకు ఏపిజిఎతో ఎటువంటి సంబంధం లేదని 23 జిల్లాల రెవెన్యూ డిపార్టుమెంటు అధ్యక్షులు కార్యదర్శులు ముక్తకంఠంతో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4వేల మంది విఆర్ఏలకు విఆర్వోలుగా, విఆర్వోలకు సీనియర్ నాయకులుగా అలాగే అన్ని తరగతుల రెవెన్యూ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించింది. ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 66 మంది తహసీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతులు కల్పించిందన్నారు. "ఏపిజిఈఏ" చర్యలతో రెవెన్యూ ఉద్యోగులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నందున ఉద్యోగులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ ఎస్.వెంకటేశ్వరరావు, విఆర్ఏ సంఘ రాష్ట్ర అధ్యక్షులు జి.ధైర్యం, డైరెక్ట్ విఆర్ఎ రాష్ట్ర అధ్యక్షులు పి.జోసెఫ్, రెవిన్యూ కంప్యూటర్ల సంఘం అధ్యక్షులు సూరిబాబు, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ నాయకులు, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ ఏకగ్రీవానికి బ్రేక్


### - బరిలో నిలిచిన టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వేలూరి రంగయ్య

### - వైఎస్సార్సీ అభ్యర్థి బోయ మంగమ్మ గెలుపు నల్లేరుమీద నడకే

**అనంతపురం, ఫిబ్రవరి 23,ప్రభాతవార్తబ్యూరో :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ స్థానానికి బరిలో దిగిన మాజీ ఎంపి గంగాధర్ సతీమణి బోయ మంగమ్మ ఏకగ్రీవం అవుతుందని వైసిపి నాయకులు భావించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో మెజారిటీ జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలు వైసిపి వైపే ఉండడంతో తమకు పోటీ ఉండదని వైసిపి వారు అంచనా వేశారు. వైసిపి అంచనాలకు బ్రేక్ చేస్తూ తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి. ప్రభాకర్ రెడ్డి అనుచరుడైన మాడికి మాజీ మండలాధ్యక్షులు వేలూరి రంగయ్య గురువారం నామినేషన్‌ను దాఖలు చేశారు. స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ స్థానానికి టిడిపి తరపున వేలూరి రంగయ్య నామినేషన్ వేయడంతో స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ స్థానం ఏకగ్రీవానికి బ్రేక్ పడినట్లు అయ్యింది. గురువారం నామినేషన్ల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సంస్థల కోటాలో నామినేషన్లు వేసేందుకు వచ్చిన వేలూరి రంగయ్యను కలెక్టర్ కార్యాలయం లోపలికి పోలీసులు దగ్గరుండి తీసుకు వచ్చినట్లు తెలుస్తున్నది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలు 872 ఉండగా, 30 స్థానాలలోపే టిడిపి వారు గెలిచారు. తక్కువ సంఖ్యలో టిడిపి వారు గెలవడం, మెజారిటీ జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలలో వైసిపి వారు గెలవడంతో సునాయాసంగా స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ స్థానానికి బోయ మంగమ్మ గెలిచే అవకాశం ఉంది. గెలిచే అవకాశం లేనప్పటికీ టిడిపి అభ్యర్థిగా కమ్మసామాజిక వర్గానికి చెందిన వేలూరి రంగయ్యను బరిలో దింపడమేమిటని వైసిపి నేత కె.వి.రమణ ప్రశ్నించారు. కనీసం 15 జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలు కూడా గెలవని టిడిపి వారు ఎమ్మెల్సీ స్థానానికి బరిలో ఎలా దింపారని, టిడిపి పార్టీ బిసిల పార్టీ అని చెప్పుకుంటూ బిసి అభ్యర్థికి పోటీగా ఓసి అభ్యర్థిని ఎలా బరిలోకి దించారని కె.వి.రమణ తదితర వైసిపి నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో టిడిపి నాయకుల వాదన కూడా వేరేగా ఉంది. టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మెజారిటీ స్థానాలు చేజిక్కించుకొని జడ్పి చైర్మన్‌గా చమన్ సాబ్ ఎన్నికయ్యే అవకాశం ఉన్నప్పుడు వైసిపి వారు పోటీగా పైలా నరసింహయ్యను బరిలో దింపడం వాస్తవం కాదా? అని కొందరు టిడిపి నాయకులు ప్రశ్నిస్తున్నారు. అప్పట్లో తాము ఏకగ్రీవం కాకుండా అడ్డుకున్నందునే మేమిప్పుడు నామినేషన్ వేశామనిచెబుతున్న వారు కూడా ఉన్నారు. అయితే దీనికి సమాధానంగా వైసిపి వారు చెబుతున్నది ఏమిటంటే అప్పట్లో 55 శాతం టిడిపి వారు జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలకు ఎన్నికైతే 45 శాతం వైసిపి వారు జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలకు ఎంపికయ్యారని, అప్పుడు పోటీ ఇచ్చేందుకు అవకాశం ఉన్నందునే పైలానరసింహయ్యతో నామినేషన్ వేయించామని వైసిపి వారు చెబుతున్నారు. ఏది ఏమైనా స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నిక జరుగుతుందా? నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగిసే రోజుకు ఏదైనా టిడిపిలో మార్పు వస్తుందా? అన్నది వేచి చూడాల్సిందే!



నామినేషన్ దాఖలు చేస్తున్న మాడికి మాజీ మండలాధ్యక్షులు వేలూరి రంగయ్య



నామినేషన్ వేస్తున్న వైసిపి అభ్యర్థి బోయ మంగమ్మ

# పత్రికా ప్రమాణాలు - విలువలు దిగజారుస్తున్నారు

## జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వంపై అసత్య ప్రచారమే లక్ష్యంగా కొన్ని మీడియా సంస్థలు పనిచేస్తున్నాయని, యల్లో జర్నలిజంతో పత్రికా ప్రమాణాలు, విలువలను దిగజారుస్తున్నారని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను విచారం వ్యక్తంచేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడుకు కాపుకాస్తున్న మీడియా సంస్థలు అబద్ధాలను ప్రచారం చేస్తున్నాయని ఒక దినపత్రిక (వార్త కాదు) దారుణంగా తప్పుడు ఫోటోలతో తప్పుడు కథనాలు రాసిందని, చివరికి చేసిన తప్పు తెలుసుకుని వివరణ ఇవ్వటంలో కూడా నిజాయితీ లేకుండా ప్రవర్తించిందని విమర్శించారు. తప్పుడు రాతలతో పత్రిక విలువ తగ్గిపోతుందని, వాస్తవాలు రాస్తేనే ప్రజలు స్వాగతిస్తారని అన్నారు. గన్నవరంలో టిడిపి అధికార ప్రతినిధి పట్టాభి తన అనుచరులతో కలిసి రెచ్చగొట్టే విధంగా జగన్మోహనరెడ్డిపై వైఎస్ఆర్‌సిపి నాయకులపై విమర్శలు, ఆరోపణలు చేసి ఘర్షణలు సృష్టించి దాడులకు పాల్పడ్డారని ఆయన



విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

ఆరోపించారు. కాగా సమావేశంలో పెనుగంచిప్రోలు ఎంపిపి అధ్యక్షులు ఎం గాంధీ, వైఎస్ఆర్‌సిపి నాయకులు వూట్ల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఘనత సిఎం జగన్ కే దక్కింది : ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి

**మంగళగిరి, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** దేశ రాజకీయ చరిత్రలోనే మునుపెన్నడూ ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అన్ని వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఘనత సీఎం జగన్మోహనరెడ్డి కే దక్కిందని ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి పేర్కొన్నారు.స్థానిక ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమది బీసీల పార్టీ లని చెప్పుకునే తెలుగుదేశం పార్టీ బిసి,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ వర్గాల ప్రజలను 40ఏండ్లుగా తమ చెప్పుచేతల్లో ఉంచుకొని అణగారిన వర్గాలుగా అణచివేత వర్గాలుగా,ప్రాధాన్యత లేని వర్గాలుగా దిగజార్చి తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుందని విమర్శించారు.అతి చిన్న వయస్సులోనే రాష్ట్ర ప్రయోజనాల కోసం సుదీర్ఘ పాదయాత్ర చేపట్టి ఐదుకోట్ల ప్రజల స్థితిగతులను తెలుసుకున్న జగన్మోహనరెడ్డి అధికారం చేపట్టగానే నిరంతరం శ్రమిస్తూ ఆదర్శవంత మై సీఎంగా పేరు గాంచారని కొనియాడారు.తన పరిపాలనలో విప్లవాత్మక మారు ్పలు తీసుకొచ్చి పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు నిరంతరం పరితపిస్తున్నారన్నారు.దేశచరిత్రలో ఏ ముఖ్యమంత్రి కేటాయించాలని విధంగా తన మంత్రివర్గంలో 70శాతం ఎసీ ్స,ఎస్టీ,బిసి,మైనార్టీలకు మంత్రి



పదవులు కేటాయించారని గుర్తుచేశారు.86శాతం జిల్లా పరిషత్ చైర్మన్ పదవులు బీసీలకే కేటాయించారని ఇక ఇటీవల దేశచరిత్రలో ఏన్నడూ లేని విధంగా 18ఎమ్మెల్సీ స్థానాలకు గాను 11 బిసీలకు,రెండు ఎస్సీలకు,ఎస్టీలకు ఒక ఎమ్మెల్సీ స్థానం కేటాయించారన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్,.అంబేద్కర్ స్ఫూర్తితో ఆంధ్రరాష్ట్ర ప్రయోజనాల కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని ఏమి చేయలేరన్నారు

# బ్లాక్ మార్కెట్‌లో దగ్గు మందు, అల్ప్రాజోలం ట్యాబెట్లు

## నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌కు పట్టుబడిన 15 మంది అంతర్రాష్ట్ర నేరగాళ్లు



బ్లాక్ మార్కెట్‌లో దగ్గు మందు, అల్ప్రాజోలం ట్యాబెట్లను విక్రయిస్తున్న ముఠాల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ డిసిపి గుమ్మి చక్రవర్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మాదకద్రవ్యాలకు అలవాడుపడినవారు తమకు కావాల్సిన డ్రగ్స్ దొరకని సందర్భాలలో మత్తు ఎక్కువగా వచ్చేందుకు కోసం ఒక రకమైన దగ్గు మందుతో పాటు అల్ప్రాజోలం ట్యాబెట్లను వాడుతున్న వైనం మరోసారి రట్టయ్యింది. వీటిని కొందరు అంతరాష్ట్ర నేరగాళ్ల వైద్యుల సిఫార్సు లేకుం డా తమకు నమ్మకమైన డ్రగ్స్ బానిసలకు అమ్ముతున్న ఉదంతాన్ని నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ అధికారులు బట్టబయలు చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున కోడిన్ అనే దగ్గు సిరప్‌తో పాటు అల్ప్రాజోలం ట్యాబెట్లను జప్తు చేయడంతో పాటు 15 మంది నేరగాళ్లను అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ డిసిపి గుమ్మి చక్రవర్తి గురువారం మీడియాకు వెల్లడించారు.

ఔషధ నియంత్రణ పరిధిలో వుండాల్సిన మెడికల్ హాల్స్ కొందరు నేరగాళ్లతో చేతులు కలిపి మత్తు ఎక్కువగా వుండే కోడిన్ పాస్‌పేట్ సిరప్, అల్ప్రాజోలం ట్యాబెట్లను జంట నగరాలతో పాటు ఇతర ప్రాంతాలలో ఇష్టానుసారం అమ్ముతున్న విషయమై పక్కా సమాచారం అందుకున్న నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ అధికారులు ఔషధ నియంత్రణ విభాగంతో కలిసి రెండు రోజులుగా నగరంలోని మలక్‌పేట్, కుల్సుంపురా పరిధిలో దాడులు చేయగా సంచలన విషయాలు వెలుగు చూశాయి. ఇందులో మొదట దగ్గు మందును వైద్యుల సిఫార్సు లేకుండా అమ్ముతున్న విషయం వెలుగు చూసింది. ఈ గోల్‌మాల్‌కు హరియాణాలోని ఫరీదాబాద్‌కు చెందిన పవన్ అగర్వాల్ అనే నేరగాడు నాయకుడుగా వున్నాడు. ఇతగాడు ఢిల్లీతో పాటు ఆగ్రా పరిసరాలలోని పలు ఫార్మసీ కంపెనీల నుంచి పెద్ద ఎత్తున ఒకేసారి కోడిన్ పాస్‌పేట్ అనే దగ్గు సిరప్‌ను తక్కువ ధరకు కొనుగోలు చేయసాగాడు. 100 మిల్లీలీటర్ల బాటిల్‌ను 40 రూపాయలకు కొంటున్న పవన్ వీటిని హైదరాబాద్‌లోని అంబర్‌పేట్‌కు చెందిన బ యో స్పేర్ మెడికల్ ఏజెన్సీ నిర్వాహకుడు మహమ్మద్ బషీర్, ఉప్పల్‌కు చెందిన అక్షయ మెడికల్ షాప్ నిర్వాహకుడు పోచం వేణు, సైదాబాద్‌కు చెందిన సత్యనారాయ ణకు వంద రూపాయలకు అమ్మసాగాడు. ఈ ముగ్గురు ఈ దగ్గు సిరప్ బాటిళ్లను వైద్యుల సిఫార్సు లేకుండా మాదకద్రవ్యాలకు అలవాటుపడిన వారికి 200 రూపాయ లకు అమ్మసాగారు. వాస్తవానికి ఈ దగ్గుమందు రోజుకు ఐదు మిల్లీ లీటర్లు మాత్రమే తాగాల్సి వుంది. అంతకు మించి తాగేందుకు వీలులేదు. అదికూడా వైద్యుల సిఫా ర్సుల మేరకు వాడాల్సి వుంది. కానీ ఈ ముఠాకు చెందిన నేరగాళ్ల తమ ఇష్టానుసారం తమకు నమ్మకంగా వుండే డ్రగ్స్ బానిసలను ఇష్టం వచ్చినట్లు అమ్మసాగారు. కాగా ఈ సిరప్ తా గుతున్న వారు కొంత మత్తులో వుండే వీలున్నా దీర్ఘ కాలంలో వారి అవయవాలు పాడయ్యే ప్రమాదం వుండడంతో పాటు ప్రాణాలు కోల్పోయే అవకాశం కూడా వుం ది. కాగా ఈ ముఠా గోల్‌మాల్ వ్యవహారాలపై నిఘా వుంచిన నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులు బుధవారం రాత్రి ఏకకాలంలో ప లుచోట్ల దాడులు చేసి పవన్ అగర్వాల్‌తో పాటు మిగతా ముగ్గురిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 1160 కోడిన్ సిరప్ బాటిళ్లను నాలుగు సెల్‌ఫోన్లు జప్తు చేశారు. పట్టుబడ్డ దగ్గు సిరప్ విలువ 2.32 లక్షల రూపాయలదిగా తేలింది.

### అడ్డగోలుగా అల్ప్రాజోలం ట్యాబెట్ల విక్రయం

ఇక రెండో ముఠా వివరాలలోకి వస్తే అల్ప్రాజోలం ట్యాబెట్లను అడ్డగోలుగా అమ్ముతున్న 11 మందిని కూడా నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పటి వరకు కల్తీ కల్లు తయారీకి మాత్రమే అల్ప్రాజోలం అనే నిషిద్ధ మత్తు మందును వాడడం గురించి మనకు తెలిసిన విషయం. అయితే దీనిని మానసికం గా అనారోగ్యం పాలైన వారికి వైద్యుల సిఫార్సు మేరకు కొద్ది మోతాదులో వాడే అవకాశం వుండడంతో మెడికల్ షాపుల నిర్వాహకులు దీనిని తమకు అనుకూలంగా మలచుకుని వైద్యుల సూచనలు లేకుండా తమ ఇష్టానుసారం బ్లాక్ మార్కెట్లో అమ్మసాగారు. ఒక రకంగా మత్తు కలిగించే అల్ప్రాజోలం మరోరకంగా చెప్పాలంటే డ్రగ్ తో సమానం. మాదకద్రవ్యాలకు అలవాటుపడిన కొందరు తమకు డ్రగ్స్ అందుబాటులో లేకుంటే అల్ప్రాజోలంను వాడుతున్నట్లు తేలింది. కాగా అల్ప్రాజోలం బ్లాక్ మా ర్కెట్లో అమ్ముతున్న విషయాన్ని నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులు పక్కాగా సమాచారం సేకరించి బుధవారం రాత్రి నగరంలోని పలుచోట్ల మెడికల్ షాపుల పై దాడులు చేశారు. ఈ సందర్భంగా కాచిగూడలోని గణేష్ పార్మస్యూటికల్స్ నిర్వాహకుడు వెంకట సురేష్ బాబు, గడ్డి అన్నారంకు చెందిన మల్లేష్, లంగర్‌హైస్‌కు చెందిన ఆర్‌ఎస్ మెడికల్ స్టోర్ నిర్వాహకుడు శ్రీనివాస్ రెడ్డి, రామాంతపూర్‌కు చెందిన జాన్‌లీ అనే మెడికల్ షాపు జోనల్ మేనేజర్ కొండ వేణుగోపాల్, ఆసిఫ్‌నగర్‌కు చెందిన మెడికల్ సప్లయ్ బాయ్ శ్రీధర్. రేడ్‌హిల్స్‌కు చెందిన గోకుల్ మెడికల్ షాపు నిర్వాహకుడు పవన్‌కుమార్, నాంపల్లికి చెందిన సర్దార్ మెడికల్ షాపు నిర్వాహకు డు మహమ్మద్ అబ్దుల్ హఫీజ్, మంగల్‌హాట్‌కు చెందిన మెడికల్ షాపు నిర్వాహకుడు మహమ్మద్ అబ్దుల్ సమీ, మల్లేపల్లికి చెందిన లైఫ్ ఫార్మా నిర్వాహకుడు జహీ రుద్దీన్ అహ్మద్, జియాగూడకు చెందిన మీరా మెడికల్ షాపు నిర్వాహకుడు నీరజ్‌సింగ్‌లను అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి 15.2 కిలోల లక్షా 52 వేల 400 అల్ప్రాజోలం ట్యాబెట్లను జప్తు చేశారు. దీంతో పాటు 10 సెల్‌ఫోన్లు, ఒక స్విఫ్ట్ కారును జప్తు చేశారు. వీటి విలువ 20 లక్షల రూపాయలకు పైగా వుంటుంది. కాగా ఈ గోల్‌మాల్ వ్యవహారంలో మరో పది మంది నేరగాళ్ల వున్నట్లు గుర్తించారు. వీరు పరారీలో వుండగా వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలో దించారు. కాగా దగ్గు సిరప్, అల్ప్రాజోలం ట్యాబెట్లను వైద్యుల సిఫార్సు లేకుండా ఎవరైనా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, మెడికల్ షాపులను మూసివేయడంతో పా టు వాటి లైసెన్స్‌లను రద్దు చేస్తామని డిసిపి చక్రవర్తి తెలిపారు. ఈ ముఠాను పట్టుకున్న నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ సిబ్బందికి డిసిపి అవార్డులు అందించారు. ఈ సమావేశంలో నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఇన్‌స్పెక్టర్ రమేష్ రెడ్డితో పాటు ఔషధ నియంత్రణ అధికారులు కూడా పాల్గొన్నారు.





# మజ్లిస్ అభ్యర్థి మీర్జా రెహమాత్ బేగ్ నామినేషన్ దాఖలు

## స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు బిజెపి దూరం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 23:** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్,మజ్లిస్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించడంతో బిజెపి తప్పుకుంది. తొలుత ఎన్నికలకు దూరంగా ఉండాలనుకున్న బిజెపి... తర్వాత పోటీపై పునరాలోచనలో పడింది. మళ్లీ మారుతున్న సమీ కరణాలపై దృష్టి సారించిన బిజెపి.... ఎన్నికలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది. ఈ విషయాన్ని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి ప్రకటిం చారు. మరోవైపు హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బిజెపి నుంచి ఏవీఎన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్,మజ్లీస్ ఒకే నాణానికి ఉన్న గుర్తులని అర్థమైందని ఆయన అన్నారు. బిఆర్ఎస్ కార్పొరేటర్లు మజ్లీస్‌కు మద్దతు ఇవ్వడంపై ఆలోచించాలన్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్,మజ్లీస్‌కు మద్దతు ఇస్తున్నట్లు కెసిఆర్ ప్రకటించారని వెల్లడించారు. మజ్లీస్,బిఆర్ఎస్ ఒకటేనని ప్రజలు గుర్తించాలని అన్నారు. ఈ ఎన్నికల్లో బిజెపి పోటీ చేయకూడదని నిర్ణయించామని తెలిపారు. ఓటర్లుగా ఉన్న బిఆర్ఎస్ కార్పొరేటర్లు కూడా పునరాలోచించాలని పేర్కొన్నారు. ఇక స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కోటాలో ఓటు హక్కు వినియోగించుకునే వారి సంఖ్య 118, అయితే ఏ పార్టీ సొంతంగా గెలిచే పరిస్థితి కనిపించడం లేదు. ఎంఐఎం 52, బిఆర్ఎస్‌కు 41, బిజెపికి 25 ఓట్లు ఉన్నాయి. అయితే ఈ ఎన్నికల్లో గెలుపు కోసం 60 ఓట్లు రావాలి. ఇక బిజెపి బరిలో ఉంటే ఓటింగ్ తప్పనిసరి అవుతుంది. అయినప్పటికీ... బిజెపి ఈ ఎన్నికల నుంచి తప్పుకుంది. కాగా, మరోవైపు హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా మీర్జా రెహమత్ బేగ్ పేరును మజ్లీస్ పార్టీ ప్రకటించింది. ఈ మేరకు మీర్జా రెహమత్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు.

మునుగోడులో కమ్యూనిస్టుల సహకారంతో బిఆర్ఎస్ గట్టెక్కిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సొంతంగా గెలిచే అవకాశం ఉందన్న ఆయన... తొలుత పోటీకి దూరమని ప్రకటించి ఆ తర్వాత మజ్లీస్‌కు మద్దతు ప్రకటించిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కలిసి వెళ్లాలనే ఒప్పందం కుదుర్చుకున్నాయని తెలిపారు. 50 స్థానాలలో పోటీ చేస్తామని అక్బరుద్దీన్ అసెంబ్లీలో చెప్పారని గుర్తు చేశారు. బిఆర్ఎస్‌ను వచ్చే ఎన్నికల్లో గెలిపించేందుకు ఎంఐఎం పోటీ చేస్తుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్,మజ్లీస్,కమ్యూనిస్టులు కలిసి వెళ్లాలని నిర్ణయించాయని... ఇది అనైతికమన్నారు. మున్సిపల్ శాఖ పరిధిలోని అనేక ప్రాంతాల్లో కుక్కల దాడిలో అనేక మంది చనిపోతున్నారని ఆయన తెలిపారు. ఈ ఘటనలకు నైతిక బాధ్యత వహించి ఆ శాఖ మంత్రి కెటిఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అసమర్థ మంత్రి కెటిఆర్‌ను ముఖ్యమంత్రి అయినా తొలగించాలని సూచించారు.

## అబిడ్స్‌లో నగలతో ఉడాయించిన

# ఉద్యోగుల అరెస్టు



నగలతో ఉడాయించిన నగల దుకాణం ఉద్యోగుల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న సెంట్రల్ జోన్ డిసిపి వెంకటేశ్వర్లు. చిత్రంలో అబిడ్స్ ఎసిపి పూర్ణచందర్ తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** అబిడ్స్‌లో ఈ నెల 18వ తేదీన కోటీ ఐదు లక్షల రూపాయల నగలతో ఉడాయించిన ఓ నగల దుకాణం ఉద్యోగులను వారి అనుచరులు మరో ఇద్దరిని 48 గంటల వ్యవధిలోనే పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి మొత్తం నగలను స్వాధీనం చేసుకున్నారు. దీనికి సం బంధించిన వివరాలను సెంట్రల్ జోన్ డిసిపి వెంకటేశ్వర్లు గురువారం మీడియాకు వెల్లడించారు. అబిడ్స్‌లోని ఆర్‌విజె ఎంటర్‌ప్రైజెస్ అనే నగల దుకాణం యజమాని తన వద్ద పనిచేసే కోల్‌కతాకు చెందిన హిమాంశు సర్దార్ (25), ఉప్పుగూడకు చెందిన కార్తిక్ బాగ్ (43) (ఇతని స్వస్థలం కూడా కోల్‌కతా)లకు కోటీ ఐదు లక్షల రూపాయల విలువచేసే వజ్రాల నగలను ఇచ్చి వీటిని ముత్యాలలో అమర్చమని చెప్పాడు. వీరిద్దరు సదరు నగల దుకాణంలో పనిచేస్తూ యజమాని ఇచ్చే నగలను అతని సూచనల మేరకు తమ ఇంట్లో మార్పులు చేస్తుంటారు. చాలా కాలంగా నమ్మకంగా పనిచేస్తున్న హిమాంశు సర్దార్, కార్తిక్ బాగ్ ఈసారి తమ యజమాని చెప్పినట్లు చేయకుండా ఈ నగలను తీసుకుని తమ అనుచరులైన కోల్‌కతాకు చెందిన మహదేబ్ సర్దార్ (36), ఉత్తం ఓజా (36)లతో కలిసి కోల్‌కతాకు ఉడాయించారు. ఈ నగల ను నలుగురు పంచుకుని తమ ఊరిలో సెటిల్ అవ్వాలని నిర్ణయించారు. కాగా దీనిపై 18వ తేదీ రాత్రి నగల దుకాణం యజమాని తన వద్ద పనిచేసే ఉద్యోగులకు ఫోన్ చేయగా వారు పత్తాలేకుండా పోవడం గమనించి దీనిపై అబిడ్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుపై స్పందించిన అబిడ్స్ పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసి నగలతో ఉడాయించిన నలుగురిని పట్టుకునేందుకు కోల్‌కతాకు పంపారు. కాగా తమ చోరీపై పోలీసులకు తెలియదని భావించిన నలుగురు నిందితులు కో ల్‌కతా వెళ్లి దర్జాగా వుండగా ఈ నెల 20వ తేదీ రాత్రి అబిడ్స్ పోలీసులు అక్కడకు చేరుకుని నలుగురిని అరెస్టు చేసి మొత్తం కోటీ ఐదు లక్షల రూపాయల నగలను జప్తు చేశారు.

## వైద్య విద్యార్థినిపై ర్యాగింగ్ వ్యవహారంలో

# బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

● **సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో పీజీ మొదటి సంవత్సరం విద్యార్థినిపై ర్యాగింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. పీజీ మొదటి సంవత్సరం విద్యార్థినిపై సీనియర్ విద్యార్థిపై ర్యాగింగ్ నిరోధక చట్టం ప్రకారం కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనస్థీషియా విభాగంలో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్న ప్రీతి అనే విద్యార్థినిని సీనియర్ విద్యార్థి వేధింపులకు పాల్పడటం వల్ల తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్యయత్నం చేసిందన్నారు. ప్రస్తుతం ఆ అమ్మాయి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు ప్రకటించారని తెలిపారు. ఇలాంటి ర్యాగింగ్ చర్యలకు పదేపదే పాల్పడుతున్నా ప్రిన్సిపాల్ హెచ్చరించే ప్రయత్నం చేయలేదన్నారు. రాష్ట్రంలో వరుసగా ర్యాగింగ్ ఘటనలు పెరిగిపోతున్నాయని.. ఇది 3వ ఘటన అని తమ్మినేని గుర్తు చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్‌పై అవసరమైన చర్యలు తీసుకోవాలని తమ్మినేని డిమాండ్ చేశారు. ర్యాగింగ్ రక్కసిని ఎదుర్కొనేందుకు పక్కాగా చట్టాన్ని అమలు చేయాలని.. అన్ని విద్యా సంస్థల్లో దీనిపై సదస్సులు నిర్వహించి.. విద్యార్థులను చైతన్యవంతం చేయాలన్నారు. చికిత్స పొందుతున్న విద్యార్థిని ప్రీతికి అన్ని రకాల మెరుగైన వైద్యాన్ని అందించాలని తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### నేడు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు: ఎస్ఎఫ్ఐ

కాకతీయ మెడికల్ కాలేజీలో ధారవత్ ప్రీతిపై జరిగిన ర్యాగింగ్ సంఘటనపై మెడికల్ ఎడ్యుకేషన్ డైరక్టర్(డీఎంఈ) రమేష్ రెడ్డి స్పందిస్తూ.. ర్యాగింగ్ జరగలేదని కేసు తప్పుపట్టడాన్ని నిరసిస్తూ.. ప్రీతికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నేడు(శక్రవారం) రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేయాలని నిర్ణయించినట్టు భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి.. రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు తెలిపారు.

# రాష్ట్రంలో 51.86 లక్షల మందికి కంటి పరీక్షలు

## 3,039 గ్రామాల్లో కంటి వెలుగు పరీక్షలు పూర్తి

## 1,500 క్యాంపులతో కొనసాగింపు

## 9.65 లక్షల మందికి కళ్లద్దాలు పంపిణీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు వైద్య శిబిరాల్లో 51 లక్షల మందికి పైగా కంటి పరీక్షలను పూర్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతోంది. ఇప్పటి వరకు రాష్ట్రంలోని 3039 గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని పూర్తి చేసినట్టు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. మరో 978 గ్రామాల్లో చివరి దశలోకొనసాగుతోందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1500 క్యాంపులతో కంటి వెలుగు కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 51,86,486 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.

కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 24,33,757 మంది పురుషులు ఉండగా.. మహిళలు 27,48,923 మంది ఉన్నారు. వీరితోపాటు మరో 730 మంది ట్రాన్స్ జెండర్స్ కంటీ పరీక్షలను చేయించుకున్నారు. కంటి పరీక్షల అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా 9,65,249 మందికి రీడింగ్ గ్లాసులను పంపిణీ చేశారు. మరో 6,72,276 మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ అవసరమని గుర్తించారు. జనవరి 18న సీఎం కేసీఆర్ ఖమ్మంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించగా.. 19 నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కంటి వెలుగును కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు కంటి పరీక్షలు నిర్వహించిన వారిలో 35,48,847 మందికి కంటి సమస్యలు లేవని తేలింది.

# పోలీసు కొలువుల భర్తీ

## డ్రైవర్, మెకానిక్ ట్రేడ్‌ల అభ్యర్థులకు మార్చి 2 నుంచి తుది పరీక్షలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు విభాగంలో జరుగుతున్న కొలువుల భర్తీలో భాగంగా పోలీసు రవాణా విభాగం, మెకానిక్ విభాగం, అగ్నిమా పక విభాగంలో పిఎంటి, పిఈటీ విభాగాల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు మార్చి రెండవ తేదీ నుంచి 21వ తేదీ వరకు అంబర్‌పేట్‌లోని సిపిఎల్‌లో డ్రైవింగ్‌తో పాటు మె కానిక్ ట్రేడ్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలకు అర్హత సాధించిన అభ్యర్థులు పోలీసు వెబ్‌సైట్‌లో ఈ నెల 25వ తేదీ ఉద యం ఎనిమిది గంటల నుంచి 25 వ తేదీ అర్ధరాత్రి 12 గంటల వరకు అడ్మిట్ కార్డులను డౌన్ లోడ్ చేసుకోవచ్చని పోలీసు నియామక మండలి చైర్మన్ శ్రీనివాసరావు గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉపాధ్యాయుల సమస్యలు యథాతథం

## బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

### హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఎవిఎన్‌రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలు ఎక్కడికక్కడే ఉన్నాయని బిజెపి జాతీయ ఉపాధ్యక్షు రాలు డికె అరుణ మండిపడ్డారు. గురువారం హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎవిఎన్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా డికె అరుణతోపాటు మాజీ ఎంపి వివేక్, ఆ పార్టీ నేత మర్రి శశిధర్‌రెడ్డిలు సైతం ఉన్నారు. ఈ సందర్భంగా డికె అరుణ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యార్థులు పురుగుల అన్నం తింటున్నారన్నారు. తెలంగాణ వచ్చాక ప్రభుత్వం పాఠశాలల అతీగతి మారలేదన్నారు.

## ఏఐసిసి మీడియా కమిటీ చైర్మన్

# పవన్‌ఖేరాను అడ్డుకోవడం అప్రజాస్వామికం

### పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి, చామల కిరణ్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** ఏఐసిసి మీడియా కమిటీ చైర్మన్ పవన్ ఖేరాను అస్సాం పోలీసులు అడ్డుకోవడం అప్రజాస్వామికం అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లురవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. మోడి, ఆధానీలు దేశాన్ని దోచుకుంటున్నారన్నారు. జంట దోపిడిలను బయట పెడుతున్నందుకే ఈ అరాచకం అన్నారు. బ్రిటీషనవాళ్లని ఎదురించి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈ మోడిలకు భయపడదన్నారు. అరెస్టులు చేసి అడ్డుకుంటే మోడి, బిజెపి అక్రమాలను ప్రహారం చేయలేమని బిజెపి అనుకోవడం పొరపాటు అన్నారు. శుక్రవారం నుంచి ఏఐసిసి ప్లీనరీ సమావేశాలు ఉన్న నేపథ్యంలో మీడియా కమిటీ చైర్మన్‌ను అడ్డుకోవడం ద్వారా బిజెపి కాంగ్రెస్ పార్టీని భయపెట్టాలని, ప్లీనరీ వివరాలనుసమాచారం మీడియాలో రాకుండా చూడాలని అనుకుంటుందన్నారు. ఇది బిజెపి తెలివి తక్కువ తనానికి నిదర్శనం అన్నారు. బిజెపి ఎన్ని అడ్డంకులు పెట్టినా మోడి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం ఆగదన్నారు.

# రేపు పేరెంట్-టీచర్ మీటింగ్ ఏర్పాటు చేయాలి

## 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి

### ఉదయం 7.30 గంటలకే మీటింగ్ పెట్టండి డిఇఒలకు పాఠశాల విద్య డైరెక్టర్ ఆదేశాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల అధ్వర్యంలో కొనసాగుతున్న పాఠశాలల్లో ఈ నెల 25న పేరెంట్ టీచర్స్ మీటింగ్‌ను నిర్వహించాలని పాఠశాల విద్య డైరెక్టర్ డీఈవోలను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ఆదేశాలను డైరెక్టర్ డీఈవోలకు జారీ చేశారు. తరగతి వారీగా పేరెంట్ టీచర్ మీటింగ్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. 10వ తరగతి విద్యార్థుల పేరెంట్స్‌తో ప్రత్యేకంగా మీటింగ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. వారితో జరిగిన మీటింగ్ మినిట్స్‌ను రికార్డ్ చేయాలని సూచించారు. ఇప్పటి వరకు పేరెంట్ టీచర్ మీటింగ్‌కు హాజరుకానీ తల్లిదండ్రులు తప్పకుండా హాజరయ్యేలా చూడాలన్నారు. విద్యార్థులతో వారి తల్లిదండ్రులకు ఇన్విటేషన్‌ను పంపించేలా చూడాల న్నారు. ఏప్రిల్ 3 నుంచి ప్రారంభమయ్యే 10వ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ఉండేలా చూడాలన్నారు. డీఈవోలు.. జిల్లాలోని అందరూ ఎంఈవోలకు సమాచారాన్ని పంపించి.. ప్రధానోపాధ్యాయులు వాటిని అమలు చేసేలా చూడాలని డైరెక్టర్ ఆదేశించారు.



**ఈవెంట్ పిక్:** యుఎస్‌లో తాజాగా 'గుడ్‌మార్నింగ్ అమెరికా' కార్యక్రమంలో పాల్గొన్న మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్

## రాజమౌళిపై 'మెగా' ఆసక్తికర పోస్ట్



ప్రముఖ దర్శకుడు ఎస్‌ఎస్ రాజమౌళి తెరకెక్కించిన ఆర్‌ఆర్‌ఆర్ చిత్రం వరల్డ్ సినిమా వద్ద ఓ రేంజ్‌లో నిలబడింది.. దీంతో సినిమాలో నటించిన మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, యంగ్‌టైగర్ ఎన్టీఆర్‌కు విశ్వవ్యాప్తంగా మంచి గుర్తింపు లభించిన సంగతి తెలిసందే. కాగా రామ్‌చరణ్‌కు రీసెంట్‌గా యుఎస్ ఫేమస్ షో గుడ్ మార్నింగ్ అమెరికా.. కి గానూ తాను హాజరుకావటం మొట్టమొదటి ఇండియన్ నటుడుగా తెలుగు సినిమాకు, భారతీయ సినిమా దగ్గర నిలిచారు. దీంతో లెజండరీ మెగాస్టార్ చిరంజీవి చరణ్‌పై పోస్ట్‌పెట్టి చరణ్ ప్రజెన్స్‌తో గర్వకారణం అని హర్షం వ్యక్తంచేశారు. అంతేకాదు దర్శకుడు రాజమౌళిపై కూడ పలు ఆసక్తికరమైన కామెంట్లు చేశారు. విజనరీ దర్శకుడు రాజమౌళి మెదడులో మెదిలిన అద్భుత ఆలోచన ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా దాని పవర్ ఏంటో చూపిస్తోందని పేర్కొంటూ రాజమౌళిని ప్రశంసల్లో ముంచెత్తారు.. దీంతో మెగా చెప్పిన విషెస్ ఫ్యాన్స్‌లో వైరల్ అయ్యాయి.

## 'ఏజెంట్' నుంచి ఫస్ట్‌సింగిల్ సాంగ్

అఖిల్ అక్కినేని, స్టైలిష్ మేకర్ సురేందర్‌రెడ్డి క్రేజీ పాన్‌ఇండియా ప్రాజెక్టు 'ఏజెంట్'.. వేసవి సీజన్‌లో బిగ్గెస్ట్ ఎట్రాకక్షన్‌లో కొటిగా ఏప్రిల్ 28న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్‌కు సిద్ధమవుతోంది.. భారీస్థాయిలో రూపొందుతున్న ఈచిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. హిప్ హాప్ తమిళ సంగీతం అందించారు. కాగా గురువారం మేకర్స్ మొదటి సింగిల్ మళ్లీ మళ్లీ..పాటను విడుదలచేశారు. ఈపాటను అక్కినేని నాగచైతన్య ఫ్యాన్స్ ట్విట్టర్ ద్వారా విడుదల చేశారు. మొదటిసారిగా అఖిల్ ట్విట్టర్ స్పేస్‌లో అభిమానులతో ఇంటరాక్ట్ అయ్యా



రు..పాటను యూనిక్ స్టైల్‌లో లాంచ్ చేశారు. ఈ పాట ఇప్పటికే ప్రోమో వెర్షన్‌తో ప్రజాదరణ పొందింది.. పూర్తి వెర్షన్ విన్నర్‌గా నిలిచింది. ఈ ఫుట్ ట్యాపింగ్ నంబర్‌కు క్లాసిసిజం టీంజ్‌గా ఉంది.. అఖిల్ ఈ పాటలో అల్ట్రా స్టైలిష్‌గా కన్పించారు. లవ్లీ ఎక్స్‌ప్రెషన్స్, ఎట్రాక్టివ్ డ్యాన్స్ మూవ్స్‌తో ఆకట్టుకున్నారు. సాక్షి వైద్య అందంగా కన్పించింది. లీడ్ పెయిర్ మధ్య కెమిస్ట్రీ కట్టి పడేస్తుంది.. బ్యూటిఫుల్ ఫారిన్ లొకేషన్స్‌లో రూపొందించిన పాటలోని విజువల్స్ కళ్ల చెదిరేలా ఉన్నాయి. సురేందర్‌రెడ్డి మునుపెన్నడూ చూడని అవతార్, క్యారెక్టర్‌లో అఖిల్‌ను ప్రెజెంట్ చేశారు. మమ్ముట్టి కీలకపాత్రలోకన్పించనున్నారు. అజయ్ సుంకర, దీపారెడ్డి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. తెలుగు, హిందీ, తమిళ,కన్నడ, మలయాళ భాషల్లో ఏప్రిల్ 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

## యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా 'చిక్లెట్స్'

శ్రీనివాసన్ గురు సమర్పణలో ఎస్‌ఎస్‌బి ఫిల్మ్స్ బ్యానర్‌పై సాత్విక్ వర్మ,జాక్‌రాబిన్ సన్, మంజీరారెడ్డి, అమీర్తా హోల్డర్ నటీనటులుగా ముత్తు ఎం.దర్శకత్వంలో శ్రీనివాసన్ గురు, తెలుగు, తమిళ భాషల్లో నిర్మించిన చిత్రం చిక్లెట్స్. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకని విడుదలకు



సిద్ధమైన సందర్భంగా చిత్ర యూనిట్ మీడియా తో మాట్లాడింది.. ముఖ్యఅతిథిగా వచ్చిన హీరో రామ్ కార్తీక్ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు.. హీరో రామ్ కార్తీక్ మాట్లాడుతూ, చిక్లెట్స్ ట్రైలర్ చాలా బాగుందన్నారు. ఇందులో నటించిన వారి స్క్రీన్ ప్రెజెంటేషన్ బాగుందన్నారు. 2కె జనరేషన్ అని పెట్టారు..ఇపుడున్న జనరేషన్ అందరూ మోర్ రెస్పాన్స్‌బిలిటీగా ఉన్నారన్నారు.. వారికి ఏది కావాలి ఏది వద్దు అని పూర్ మెచ్యూర్డ్‌గా ఆలోచిస్తున్నా రని అన్నారు. పిల్లలకు పేరెంట్స్‌కు మంచి మెసేజ్ ఉండేలా తెరకెక్కిన ఈ సినిమా బిగ్ హిట్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. దర్శకుడు ముత్తు ఎం మాట్లాడుతూ, సినిమా అంటే నాకు చాలా ఇష్టం అన్నారు. తమిళ్‌లో శంకర్ వద్ద రోబో సినిమాకు, తెలుగులో డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాలగారి వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేశానని అన్నారు. ఇలాంటి సినిమా చేసే అవకాశం కల్పించిన నిర్మాతకు ఈసినిమా మంచి హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత శ్రీనివాసన్ గురు, లైన్‌ప్రొడ్యూసర్ డానియేల్, ప్రముఖదర్శకుడు శివం, నటి మంజీరా రెడ్డి, హీరోయిన్ అమీర్తా హోల్డర్, హీరో సాత్విక్ మాట్లాడారు.

# 'మిస్ హవ హవాయి'




**శ్రీదేవి.. భారతీయ సినీనటి. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో వందలాది సినిమాల్లో హీరోయిన్‌గా నటించింది.. అందం, అభినయం, నటనలో ఆమె అగ్రశ్రేణి కథానాయికగా గుర్తింపుపొందింది. 1963 ఆగస్టు 13న ఆమె తమిళనాడులో శివకాశిలోజన్మించారు. 2018 ఫిబ్రవరి 24న ఆమె దుబాయ్‌లో బసచేసిన హోటల్ గది స్నానపు తొట్టెలో ప్రమాదవశాత్తూ మునిగి ఈ లోకాన్ని విడిచి వెళ్లారు.**


## 'స్మృతి' : నేడు 'అతిలోకసుందరి' శ్రీదేవి వర్ధంతి

**ఒకటో నెంబరు చిన్నదంట!**

ఇటీవల సంక్రాంతి పండుగ కానుకగా విడుదలైన ఒక సినిమాలో 'నువ్వు సీతవైతే నేను రాముడి నంట'..అనే పల్లవితో ఒక పాట ఉంది.. అందులో చివరన . 'ను వ్వు శ్రీదేవైతే.. .. నేను చిరంజీ వంటా.. ఆయేరాయే రాయే.. చేసేద్దాం లవ్వూ.. అనే మాటలు విన్పిస్తాయి.. ఎంతో మంది గ్లామర్ హీరోయిన్లు ఉంటే,. శ్రీదేవే ఎందుకు? ఎందు కంటే. అమె పేరు వినబడితే చాలు వెం టనే అటు ఇండస్ట్రీలో. ఇటు ఆడి యెన్స్ లో పూనకాలు లోడింగ్. మరి.. పాన్‌ఇండి యన్ ఫస్ట్ సూపర్‌స్టార్ శ్రీదేవి ఈ లోకాన్ని విడిచి అయిదేళ్లు పూర్త య్యాయి. ఒక విధంగా 'అతిలోక సుందరి' గురించి చెప్పా లంటే నిర్మా తలకు ఆమె బంగారుబాతు గుడ్డు. ప్రేక్షకులకు బందరు తొక్కుడు లడ్డు..అని అభిమానులు అంటుంటారు. శ్రీదేవి తండ్రి అయ్యప్పన్ ఈయన ఒక న్యాయ వాది.. తల్లి రాజేశ్వరి.. శ్రీదేవికి శ్రీలత సోదరి, సతీష్ సోదరుడు ఉన్నారు. ఆమె లమ్హే చిత్రంలో ఉండగా, తల్లి మృతి చెందారు. హిందూ సాంప్రదాయం ప్రకారం పెద్దకుమారుడు తల్లి చితికి నిప్పు అంటించాలి. కానీ శ్రీదేవి కుమార్తె అయినప్పటికీ తన తల్లి అంత్యక్రియలకు తానే చితికి నిప్పు అంటించారు.కాగా ప్రముఖ హిందీ నిర్మాత, ఆమెతో కలిసి ఎన్నో చిత్రాల్లో హీరోగా నటించిన అనిల్‌కపూర్ సోదరుడు బోనీకపూర్‌ను ఆమె వివాహం చేసు కున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు జాన్వీ, ఖుషీ ఉన్నారు.



**గ్లామర్ వేషాల్లో రాణించిన శ్రీదేవి నటన ప్రధానమైన పాత్రల్లోనూ తన ప్రతిభను చాటు కున్నారు. శ్రీదేవి సినిమాల్లో 'వసంత కోకిల', క్షణక్షణం, ఆఖరి పోరాటం వంటి విజయవంతమైన చిత్రాలున్నాయి.**



**శ్రీదేవి ధరించిన దుస్తుల్లో మరీ విచ్చలవిడితనాన్ని ఏనాడూ కనబర్చింది లేదు. తరచుగా స్కిన్‌షోకు సై అని ఆమె అనలేదు. ఆ మాటకొస్తే సుమారు డజనుపైగా హిందీ సినిమాలను ఆమె ఈ కారణంగానే వద్దనుకున్నారని సినీవర్గాలు అంటూ ఉండేవి.. అంతేకాదు ఆమె ఎంత పెద్దస్టార్ హీరోయిన్ అయినా ఎన్నడూ వినయాన్ని విడిచిపెట్టలేదని అంటుంటారు**

**నటజీవితం:** శ్రీదేవి ఒక అగ్రకథానాయిక,. బాలనటిగానే ఆమెసినీ రంగప్రవేశం చేశారు. కన్దన్ కరుణై (1967) అనే తమిళ చిత్రంతో అరంగేట్రం చేశారు. అయితే 1975లో విజయచిత్ర అనే పత్రిక ఇంటర్వ్యూలో తుపైనన్ అనే చిత్రం తన మొదటి తమిళ చిత్రంగా పేర్కొనాౖరు. నటిగా తొలుత తమిళ, మలయాళ చిత్రాల్లో నటించారు.. ఆమె నటించిన మాలయాళ చిత్రాలకు ఎక్కువగా ఐవి శశి దర్శకత్వంలో వచ్చినవే. 1976లో బాలచందర్ చిత్రం 'మూండ్రు ముడిచ్చు'లో కమల్‌హాసన్, రజనీకాంత్‌లతో కలిసి నటించి మెప్పించారు. కమల్‌హాసన్‌తో గురు, శంకర్‌లాల్, సిగప్పు రోజాక్కల్ , తాయిల్లీమాల్ నానిల్లై వంటి చిత్రాల్లో నటించారు. ఇక తెలుగు సినిమాల విషయానికొస్తే.. అగ్రశ్రేణి హీరోయిన్‌గా వెలుగొందారు. దాదాపు అందరు అగ్ర హీరోలతో ఆమె నటించారు. ఆమె నటించిన తెలుగులో చిత్రాల్లో అత్యధికంగా కె.రాఘవేం ద్రరావు దర్శకత్వంలో చేశారు. తెలుగు అగ్రశ్రేణి హీరోలు ఎన్టీఆర్‌తో కొండవీటి దొంగ, వేటగాడు, సర్దార్ పాపారాయుడు, బొబ్బిలిపులి వంటి చిత్రాలు సూపర్‌హిట్లుగా నిలిచాయి. ఇక ఏఎన్నార్‌తో ముద్దుల కొడుకు, ప్రేమాభిషేకం, బంగారు కానుక, ప్రేమకానుక వంటి చిత్రాలు చేశారు. కృష్ణ తో కంచుకాగడా, కలవారి సంసారం, బుర్రిపాలెం బుల్లోడు చిత్రాల్లో నటించారు. కమల్‌హాసన్ తర్వాత శ్రీదేవి కృష్ణతో ఎక్కువ సినిమాలు చేశారు. ఒకవైపు తెలుగులో సినిమాలు చేస్తూనే హిందీలో ఎక్కువ చిత్రాలను జితేంద్రతో కలిసి చేశారు. వాటిలో అధికశాతం తెలుగు నుంచి అనువాదం చేసిన చిత్రాలే ముఖ్యంగా కె.రాఘవేంద్రరావు, కె.బాపయ్య దర్శకత్వం వహించినవే.. కాగా 1978లో హీరోయిన్‌గా హిందీలో మొదటి చిత్రం 'సోల్వా సావన్' అమోల్‌పాలేకర్‌తో నటించారు. ఆ తర్వాత జితేంద్రతో కలిసి చేసిన 'హిమ్మత్ వాల' సూపర్‌డూపర్ హిట్‌గా నిలిచింది.. ఈచిత్రంతో ఆమెను ఉత్తరభారతదేశంలో 'థండర్ థైట్స్' అని పిలవసాగారు. ఈ ఒక్క చిత్రంతోనే ఆమె హిందీ చిత్రరంగంలో స్టార్ హీరోయిన్‌గా మారారు.. ఆ తర్వాత పద్మ చిత్రం ఆమెకు నటిగా గుర్తింపు తెచ్చిపెట్టింది..బాలీవుడ్‌లో ఆమెకు ఇది ఒక మైలురాయిగా నిలిచింది.. 1980ల్లో ఆమె నటించిన చిత్రాలు విజయవంతమయ్యాయి.. నగీన, మిస్టర్ ఇండియా, చాందని, చాల్ బాజ్ వంటి చిత్రాలు ఉన్నాయి. ఛాల్‌బాజ్ చిత్రానికి గానూ ఆమెను తొలిసారిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డు వరించింది.. మిస్టర్ ఇండియా చిత్రానికి పలు ప్రశంసలు దక్కాయి. ఈచిత్రంతో ఆమెకు ' మిస్ హవ హవాయి' అని పేరు వచ్చింది. ఇదే చిత్రంలో శ్రీదేవి చార్లీచాప్లిన్‌గా నటించి మెప్పించారు. కాగా చాందిని చిత్రం ఆమె సినీ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచింది. అంతేకాదు హిందీ చిత్రసీమలో తిరుగు లేని కథానాయికగా అమె అధిక పారితోషికం తీసుకున్నారు. యష్ చోప్రా శ్రీదేవితో 'చాందిని' చిత్రం తర్వాత లమ్హే (1991) చిత్రాన్ని రూపొం దించారు. ఈచిత్రానికి గానూ ఆమెకు రెండో సారి ఫిల్మ్‌ఫేర్‌అవార్డు దక్కింది. అంతర్జాతీయ ఉత్తమ నటి పురస్కారం కూడ అందుకున్నారు. ఖుదా గవా, గుమ్రా చిత్రాల్లో ఆమె నటనతో ఎంతోమంది హృదయాలను కొల్లగొట్టారు. ఒక దశలో హాలీవుడ్ ప్రముఖ దర్శకుడు స్టీవెన్ స్పీల్బర్గ్ ఆమెతో సినిమా చేయాలని సంప్రదించగా, సమయం దొరక్కపో వటంతో ఈ చిత్రాన్ని సున్నితంగా తిరస్కరించారామె. కాగా హిట్ మూవీ' జులాయి తర్వాత ఆమె వెండతెరకు కొంతకాలంగా దూరంగా ఉన్నారు. బోనీకపూర్‌తో వివా హం. ఆ తర్వాత ఆమె సినిమా రంగా నికి కొన్నాళ్లపాటు దూరంగా ఉన్నారు. అనంతరం ఆరేళ్ల సుదీర్ఘవిరామం తర్వాత సహార ఛానల్‌లో ప్రసారమైన 'మాలినీ అయ్యర్ (2004–05) సీరియల్‌లో నటించారు. అంతే కాదు కరిష్మాకపూర్ నిర్వహించే జీనా ఇసికే నామ్' (2004' అనే కార్యక్రమంలో కూడ పాల్గొన్నారు. ఏషియన్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లలో సభ్యురాలిగా పనిచేశారు. కాగా 2007 ఫిబ్రవరి 24న 52వ ఫిల్మ్‌ఫేర్ అవార్డుల ప్రదానోత్సవంలో ఆమె నటించి మెప్పించిన 80ల్లోని కొన్ని పాటలకు మరలా నర్తించి అభిమానులకు, తోటి కళాకారులకు వినోదం పంచారు. హిందీ చిత్రాల్లోకి అడుగుపెట్టాక(1984–1990)కాలంలో వరుసగా ఏడు సంవత్సరాలపాటు టాప్ హీరోయిన్‌గా చరిత్ర సృష్టించారామె. తెలుగు చిత్రాల్లో సూపర్‌స్టార్ కృష్ణతో అత్యధికంగా 31 సినిమాలుచేశారు. ఎన్టీఆర్‌తో12, శోభన్‌బాబుతో 8, అక్కినేని నాగేశ్వర రావుతో 7 సినిమాలు ఉన్నాయి.. హిందీలో అత్యధికంగా జితేంద్రతో కలిసి పనిచేశారు. తెలుగులోఅందరి హీరోలతో చేసి బ్లాక్‌బస్టర్స్ అందుకున్నారు. చిరంజీవితో జగదేకవీరుడు అతిలోక సుందరి చిత్రం ప్రేక్షకులను అమితంగా స్పందన వచ్చింది నాగార్జున, వెంకటేష్‌తో కలిసి నటించారు.







===================

'అతిలోకసుందరి' చేసిన చిత్రాల్లోని పాటలెన్నో లోకప్రియం అయ్యాయి. జాబిలితో చెప్పనా.. అల్లనేరేడు చెట్టుకాడ, తారలు దిగివచ్చినవేళ, కుడికన్నుకొట్టగానే కుర్రోణ్ణి, చిలకలూరిపేట కాడ చిలకో.. అబ్బ దీని సోకు సంపెంగి రేకు. అనే పల్లవులున్న పాటలతోపాటు బొబ్బిలిపులి, శ్రీరంగనీతులు, ఒకరాధ ఇద్దరు కృష్ణులు, ఖైదీ రుద్రయ్య, జగదేకవీరుడు–అతిలోకసుందరి, క్షణక్షణం సినిమాల్లో ఆమె పాల్గొన్న అన్ని పాటలు బ్లాక్‌బస్టర్ హిట్లుగా నిలిచాయి.. ఇవి కేవలం తెలుగు సినిమాల గురించి మాత్రమే ఇక తమిళ, హిందీ సినిమాల్లో అంటే ఈ పట్టిక పెరుగుతూ పోతుంది.

================

సుదీర్ఘవిరామం తర్వాత (2012) ఇంగ్లీష్ వింగ్లిష్, మామ్ (2017) విడులయ్యాయి.. ఈరెండు చిత్రాలు ఆమెలోని నటనా సత్తాను మరోమారు ప్రేక్షకలోకానికి చాటాయి.. మామ్ చిత్రంలో ఆమె అభినయానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉత్తమ నటిగా గుర్తించి 2018 ఏప్రిల్‌లో ప్రకటించింది..

===============

టాలీవుడ్ 'కింగ్' అక్కినేని నాగార్జునతో చేసిన 'గోవిందా. గోవిందా' సినిమాలో అమ్మ బ్రహ్మదేవుడో అనే పల్లవితో ఓ పాట ఉంది. అందులో పూల చుక్కలు కొన్ని తేనెచుక్కలు రంగరిస్తివో ఇలా బొమ్మ చేస్తివో ..అసలు భూలోకం ఇలాంటి సిరి చూసి ఉంటదా.. కనుక ఈచిత్రం స్వర్గానికి చెంది ఉంటదా.అనే పదాలు ఆమెకోసం పుట్టినవిగానే అన్పిస్తాయి.

==================

సింగపూర్‌లో ఒక బొమ్మను అచ్చం శ్రీఏవి లాగే తీర్చిదిద్ది ఓ రెస్టారెంట్‌లో ఉంచటం గమనార్హం. 2019 ఆగస్టు 13న శ్రీదేవి జయంతి సందర్భంలో మేడమ్ టుసాడ్స్ , సింగపూర్‌లో ఆమె మైనపు ప్రతిమను అవిష్కరించారు..

=======================

ఒకవిధంగా చెప్పాలంటే శ్రీదేవి వెండితెరపై మనోహరమైన అనేక చిత్రాలద్వారా మరపురాని, మధురమైన స్మృతిగానే అభిమానులు, ప్రేక్షకుల హృదయాల్లో 'అతిలోకసుందరి'గా ఉంటుందనేది నగ్నసత్యమే అని చెప్పక తప్పదు.

-దిలీప్

## వారి నటన నాపై ప్రభావం చూపింది



ఇటీవల కాలంలో బాలీవుడ్ సినిమాలు సైతం సౌత్ పాన్‌ఇండియా మూవీస్ కలెక్షన్స్‌ను అందుకోలేపోతున్నాయనే విషయంవిదితమే. ఇదిలా ఉటే బాలీవుడ్ యంగ్ హీరోల్లో ఒకరైన రణబీర్‌కపూర్ ప్రస్తుతం 'తై జూఠీ మై మక్కర్' అనే మూవీ చేస్తున్నారు.. ఈచిత్రం ప్రమోషన్స్ లో భాగంగా రణబీర్ మీడియాతో చాలా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల భారతీయ సినిమా పరిధి మరింతగా విస్తరించిందని , ఎందరోదేశాల ఆడియెన్స్‌ను అలరిస్తోందని అన్నారు. ఆర్‌ఆర్ ఆర్, పుష్ప, గంగూభాయ్ వంటి సినిమాల్లోని ప్రధాన పాత్రధారుల నటన తనపై ఎంతో ప్రభావం చూపిందని అన్నారు ఆడియెన్‌గా సినిమాలు పాత్రధారుల నటన ఎంతో ఎంజాయ్ చేసిన తనకు కూడ అలాంటి పాత్రలు వస్తే తప్పకుండా చేయటానికి సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు.

## 'మిస్టర్ కళ్యాణ్' ట్రైలర్ రిలీజ్

శ్రీమతి ఉషశ్రీ సమర్పణలో శ్రీదత్తాత్రేయ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మించిన చిత్రం మిస్టర్ కళ్యాణ్... ఫ్యామిలీ, లవ్ అండ్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కింది.. ఈచిత్రంలో మాన్యం కృష్ణ, అర్చన, హీరోహీరోయిన్లుగా నటించారు. ఈసినిమాతో పండు దర్శ కుడిగా పరిచయం అవుతున్నారు. నిర్మాత ఎన్వీ సుబ్బారెడ్డి ఎక్కడా ఖర్చుకు వెనుకాడకుండా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సప్తగిరి, ధనరాజ్, తాగుబోతు రమేష్ ఈసినిమాలో ముఖ్య పాత్రల్లో నటిం చారు. ఈసినిమా చిత్రీకరణ వైజాగ్, హైదరాబాద్ ప్రాంతాల్లో జరిగింది. ఒక ప్రత్యేక పాట కోసం లడక్‌లోని అద్భుతమైన లొకేష న్స్‌లో చిత్రీకరిం చారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ దర్శకుడు నక్కిన త్రినాధరావు మాట్లాడారు. ఈచిత్రం ట్రైలర్ బాగుందన్నారు. మేకింగ్, లొకేషన్స్,డైలాగులు అన్నీ బాగున్నాయని అన్నారు. అందరూ ఆర్టిస్టులు చక్కగా నటించారని పేర్కొన్నారు. దర్శకుడు పండు కు అలాగే నిర్మాత సుబ్బారెడ్డికి ఈసినిమా మంచి విజయం సాధించి వారు మరిన్ని మంచి చిత్రాలు చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. టీం మొత్తానికి ఆల్‌ది బెస్ట్ విషెస్ ..అన్నారు.



## 'ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి'

వరుస విజయాలతో దూసుకుపోతున్న ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఫీల్‌గుడ్ రొమాంటిక్ మూవీ ఫలానా అబ్బాయి, ఫలానా అమ్మాయి.. ఈచిత్రానికి టీజీ విశ్వప్రసాద్ , పద్మజ దాసరి నిర్మాతలు.. అతికొద్ది కాలంలోనే రచయితగా, దర్శకుడిగా తనదైన ముద్ర వేసిన శ్రీనివాస్ అవసరాల దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. హిట్ జోడీ నాగశౌర్య, మాళవిక నాయర్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఇప్పటికే విడుదలైన టీజర్ ఆకట్టుకుంటోంది.. అంతే కాదు ఈచిత్రంపై అంచ నాలను రెట్టింపు చేస్తోంది. మార్చి 17న ఈచిత్రం థియేటర్లలో భారీ స్థాయిలో విడుదల కానుంది.. ఈనేపథ్యంలో ప్రచార కార్యక్రమాలు ముమ్మరం చేశారు. కళ్యాణి మాలిక్ సంగీతం అందించిన ఈచిత్రం నుంచి కనుల చాటు మేఘమా.. అంటూ సాగే మొదటి పాటను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. అందమైన మెలొడీను స్వరపరచటంలో కళ్యాణి మాలిక్ ది అందెవేసి చేయి. ఇక అది శ్రీనివాస్ అవసరాల దర్శకత్వం వహించిన చిత్రమైతే ఆయన సంగీతం మరింత మాయ చేస్తుంది. ఈ పాట లిరికల్ వీడియోను గురువారం యూనిట్ విడుదలచేసింది. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు అవసరాల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ పాట చాలా తృప్తిని ఆనందాన్ని కల్గించిందన్నారు. ఇలాంటి పాటలు చాలా అరుదుగా వస్తుంటాయన్నారు. పాట రచయిత లక్ష్మీభూపాల్, సంగీత దర్శకుడు కళ్యాణి మాలిక్ తదితరులు మాట్లాడుతూ, ఈసినిమాతోపాటు సినిమాలోని పాటలు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోతాయని నమ్ముతున్నామన్నారు. శ్రీనివాస్‌గారితోపనిచేయటం కోసం ఎపుడూ ఎదురుచూస్తుంటామని అన్నారు.



# 'స్పా' నూనెను ఇంట్లోనే తయారు..



**ఒత్తిడి నుంచి ఉపశమనం పొందడానికి స్పా చేయించుకోవడం సహజమే. అయితే ఇందుకోసం బోలెడంత డబ్బు ఖర్చు పెట్టి స్పా సెంటర్లకు వెళ్లే అవసరం లేకుండా ఇంట్లోనే.. అదీ మన స్వహస్తాలతో తయారుచేసిన నూనెతోనే శరీరాన్ని మర్దన చేసుకోచ్చంటున్నారు నిపుణులు. మరి, ఇంతకీ స్పా కోసం వాడు నూనెని ఇంట్లో ఎలా తయారుచేసుకోవాలో తెలుసుకుందాం.**

ఔషధ గుణాలు కలిగిన పూలు/ ఆకులను మన శరీరతత్వానికి సరిపోయే నూనెలో కొంత కాలంల పాటు నానబెట్టి ఉంచడం వల్ల. నూనెలు ఆ పూలు లేదా ఆకులలోని సారాన్ని, వాటి సహజ పరిమళాన్ని, ఔషధ గుణాలని శోషించుకుంటాయి. ఇలాంటి నూనెలను 'ఇన్‌ఫ్యూజ్‌డ్ ఆయిల్స్' అంటారు.



**కావాల్సినవి....** ▸ బంతి పూలు, గులాబీలు, మల్లె పూలు, జాజి పూలు, లావెండర్.. వీటిలో మీకు నచ్చిన పూలు లేదా ఎండబెట్టిన పుదీనా, తులసి వంటి ఆకుల్ని తీసుకోవాలి. ఇవి శుభ్రంగా ఉండడం చాలా ముఖ్యం.
▸ శుద్ధి చేయని సన్‌ఫ్లవర్ నూనె, ఆలివ్ నూనె, జొజోబా నూనె.. శుద్ధమైన కొబ్బరి నూనెలలో ఏదైనా ఒక నూనెను ఎంచుకోవాలి. ▸ శుభ్రమైన గాజు జార్,
▸. వెడల్పాటి గిన్నెలో సగానికి నీరు నింపాలి.

**తయారీ..** ▸ ఎండిన బంతిపూలని (లేదా మరేవైనా పూలు లేక ఆకులను) శుభ్రమైన జార్‌లో సగం వరకు నింపాలి.
▸ ఇప్పుడు మీరు ఎంచుకున్న నూనెను ఎండిన పూలు పూర్తిగా మునిగేలా, ఒక అంగుళం ఖాళీ ఉంచి గాజు జార్‌లో నింపాలి.
▸ మూత గట్టిగా బిగించి జార్‌ని బాగా షేక్ చేయాలి.

**ఈ మిశ్రమాన్ని ఇన్‌ఫ్యూజ్ చేయడానికి (శోషింపజేయడానికి) మూడు పద్ధతులు ఉన్నాయి.**
▸ ఈ గ్లాస్ జార్‌ను నాలుగు వారాల పాటు చీకటి ప్రాంతంలో ఉంచి ప్రతి రెండు రోజులకు ఒకసారి బాగా కలుపుతుండాలి. ఆపై నాలుగు వారాల తర్వాత నూనెను వడకట్టి వాడుకోవాలి.
▸ ఈ గ్లాస్ జార్‌ను నాలుగు వారాల పాటు ప్రతిరోజూ ఎండలో ఉంచాలి. నాలుగు వారాలు పూర్తయిన తర్వాత నూనెను వడకట్టి ఉపయోగించాలి.
▸ ఒక వెడల్పాటి గిన్నెలో నీటిని మరిగించి, అందులో ఈ మిశ్రమం కలిగిన జార్‌ని ఇరవై నిమిషాల పాటు ఉంచాలి. చల్లారిన తర్వాత 24 గంటల పాటు ఉంచి తర్వాత వడగట్టి వాడుకోవాలి.
▸ నూనె వడకట్టిన తర్వాత మిగిలిన పిప్పిని మాయిశ్చరైజింగ్ స్క్రబ్‌గానూ ఉపయోగించుకోవచ్చు. ❑

# ఆరోమాథెరపీ ఔషధాల తయారులో 'సంగీత' దిట్ట



**తలనొప్పికి సింపుల్‌గా ఓ మాత్ర వేసేసుకుంటాం.. ఒత్తిడి-ఆందోళనలకూ మాత్రే పరిష్కారం అనిపిస్తుంది. నిద్ర పట్టకపోయినా మళ్లీ మాత్రే గుర్తొస్తుంది. ఇలా ఏ అనారోగ్యమొచ్చినా దాన్నుంచి త్వరితగతిన ఉపశమనం పొందాలనుకుంటామే కానీ.. అదే మాత్ర దీర్ఘకాలంలో ఎన్నో ఆరోగ్య సమస్యల్ని తెచ్చిపెడుతుందన్న విషయం గ్రహించేవారు చాలా తక్కువమందే! అందుకే వీటికి ప్రత్యామ్నాయంగా, ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపని సహజసిద్ధమైన ఔషధాలు తయారుచేస్తున్నారు హైదరాబాద్‌కు చెందిన సంగీతా భల్లా. ప్రాచీన కాలం నాటి ప్రకృతి వనమూలికలకు ఆధునిక పద్ధతుల్ని జోడించి.. సులభంగా ఉపయోగించేలా ఆరోమాథెరపీ ఔషదాలు తయారు చేస్తున్నారామె. వీటితో శరీరంలోని షట్చక్రాల్నీ పునరుత్తేజితం చేయచ్చంటోన్న సంగీత. తన '300 బిసి థెరప్యూటిక్స్' వ్యాపార ప్రయాణాన్ని గుర్చి తెలుసుకుందాం..**

నేను పుట్టి పెరిగిందంతా హైదరాబాద్‌లోనే! చరిత్ర ప్రధానాంశంగాబిఎ చేశాక. మసాచుసెట్స్ యూనివర్సిటీ నుంచి మాస్ కమ్యూనికేషన్స్ పూర్తిచేశా. ఇక భారత్‌కు తిరిగొచ్చాక అడ్వర్టైజింగ్ రంగంలో కొన్నాళ్ల పాటు పనిచేశా. ఆపై సొంతంగా 'పర్పుల్ ఆర్క్ ఫిల్మ్స్' సంస్థను స్థాపించి.. ఈ వేదికగా సుమారు 12 ఏళ్లపాటు టివి కమర్షియల్స్, కార్పొరేట్ డాక్యుమెంటరీలు రూపొందించాం. అదే సమయంలో కెరీర్ నుంచి కాస్త విరామం తీసుకొని అమ్మగా కొత్త బాధ్యతను అందుకున్నా.

**క్యాన్సర్‌తో పోరాడి...** అటు పాపను చేసుకుంటూనే.. ఖాళీ దొరికినప్పుడల్లా నాకు చిన్నతనం నుంచే ఆసక్తి ఉన్న పెయింటింగ్‌పై దృష్టి పెట్టేదాన్ని. ఈ బాధ్యతల్లోనే 15 ఏళ్లు గడిచిపోయాయి. పాప ఎదిగింది. ఇక కెరీర్‌పై దృష్టి పెట్టాలనుకుంటున్న సమయంలోనే 2016లో నాకు క్యాన్సర్ నిర్ధారణ అయింది. ఇక ఈ వ్యాధి నుంచి బయటపడే క్రమంలో సర్జరీ జరిగింది. దీన్నుంచి కోలుకునే క్రమంలో సహజసిద్ధమైన ఎనర్జీ హీలింగ్ విధానాన్ని ఆశ్రయించడం మంచిదనిపించింది. అందుకే ఈ పద్ధతిని పాటించడంతో పాటు దీనిపై పరిశోధనలూ చేశా.. అరోమాథెరపీ గురించి అధ్యయనం చేశా. ఈ రెండూ నేను క్యాన్సర్ నుంచి పూర్తిగా కోలుకోవడానికి దోహదం చేశాయి. నాకు ముందు నుంచీ ఒక ఆశయం ఉండేది. నేను నేర్చుకున్న మంచి విషయాలు నలుగురికీ ఉపయోగపడేలా చేయాలని! కొవిడ్ సమయంలో నా ఈ కోరిక నెరవేరింది. ఈ క్రమంలో ఒత్తిడి, ఆందోళనలు, యాంగ్జైటీ.. వంటి మానసిక సమస్యలతో బాధపడుతున్న వారికి ఆన్‌లైన్ వేదికగా ఉచిత ధ్యాన తరగతుల్ని ప్రారంభించాను. మధ్యమధ్యలో వ్యాయామం, అరోమాథెరపీ, ఎనర్జీ హీలింగ్.. వంటి పద్ధతుల్నీ వారికి పరిచయం చేసేదాన్ని. వాళ్ల నుంచి మంచి స్పందన రావడంతో.. దీన్నే వ్యాపార సూత్రంగా మలచుకోవాలనుకున్నా. ఈ ఆలోచననే 2020 ఆగస్టులో '300 బిసి థెరపీటీస్' సంస్థను ప్రారంభించడానికి మూలమైంది.

**రెండు చుక్కలు చాలు !** ప్రకృతి సిద్ధమైన మనమూలికలకు ఆధునిక పద్ధతుల్ని జోడించి.. సులభంగా ఉపయోగించుకునేలా ఔషధాలు తయారుచేయడమే మా సంస్థ ముఖ్యోద్దేశం. ఈ క్రమంలో లావెండర్, చామొమైల్, పెప్పర్‌మింట్, యూకలిప్టస్.. వంటి సుమారు 50కి పైగా స్వచ్ఛమైన అత్యవసర నూనెల్ని ఉపయోగించి.. మొక్కలు, పువ్వులు, చెట్ల నుంచి సేకరించిన ఎక్స్‌ట్రాక్ట్స్‌తో వాటిని కలిపి.. అరోమా నూనెలు, రోల్-ఆన్స్, సబ్బులు, షాంపూ బార్స్.. వంటివి తయారుచేస్తున్నాం. నొప్పి నివారిణులుగా, ఒత్తిడి, ఆందోళనలు, యాంగ్జైటీ, నిద్రలేమి.. వంటి సమస్యల్ని దూరం చేయడానికి ఇవి సమర్థంగా పనిచేస్తాయి. సమస్య ఉన్న చోట ఒకటి లేదా రెండు చుక్కల మిశ్రమాన్ని అప్లై చేస్తే చాలు.. సత్వర ఉపశమనం కలుగుతుంది. అలాగే శిరోజాల ఆరోగ్యానికి, ఫుట్ స్పా కోసం మరికొన్ని ఉత్పత్తులు మా వద్ద అందుబాటులో ఉన్నాయి. ఆయుష్ గుర్తింపు ఉన్న మా ఉత్పత్తులను అందరూ నిస్సందేహంగా ఉపయోగించచ్చు. అలాగే వీటిని వాడే క్రమంలో సందేహాలేమైనా ఉంటే.. బాటిల్‌తో పాటు వచ్చే ఇన్‌స్ట్రక్షన్ గైడ్‌ని ఫాలో కావచ్చు.

**టీచర్‌గా, కౌన్సెలర్‌గా....** ఈతరం వారు ఏ ఆరోగ్య సమస్య వచ్చినా.. సులభంగా ఉపయోగించగలిగే ఔషధాల్ని కోరుకుంటున్నారు. సహజసిద్ధంగా ఉంటూనే.. సమస్య నుంచి త్వరితగతిన ఉపశమనం పొందే ప్రత్యామ్నాయాల్ని వెతుక్కుంటున్నారు. ఇలా వినియోగదారుల అవసరాల్ని నెరవేరుస్తున్నాయి కాబట్టే ప్రస్తుతం మా ఉత్పత్తులకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. ప్రస్తుతం ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో కొన్ని స్టోర్స్‌లో అందుబాటులో ఉన్న మా ఉత్పత్తుల్ని.. త్వరలో మరింత విస్తరించాలనుకుంటున్నాం. ఈ క్రమంలో వినియోగదారుల అవసరాల మేరకు మరిన్ని ఉత్పత్తులు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ప్రత్యేకంగా ఒక స్టోర్ తెరవాలనుకుంటున్నాం. నిధుల సమీకరణ, నెట్‌వర్కింగ్, వంటి విషయాల్లో వీ-హబ్ నాకు చాలా వరకు సహకరించింది. మరోవైపు నాకు ఎనర్జీ హీలర్‌గా సర్టిఫికేషన్ కూడా ఉంది. ప్రస్తుతం ఈ ప్రాచీన పద్ధతులపై సెషన్స్ నిర్వహించడంతో పాటు, మానసిక సమస్యలపై కౌన్సెలింగ్ కూడా ఇస్తున్నా. ఈ క్రమంలోనే త్వరలో హీలింగ్, కౌన్సెలింగ్ సెంటర్‌ని కూడా ఏర్పాటు చేయబోతున్నా.



**ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయద్దు !** మన శరీరంలోని షట్చక్రాల పైనే శారీరక, మానసిక ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. చాలా మంది తమకొచ్చిన ఆరోగ్య సమస్యల్ని మొదట్లో నిర్లక్ష్యం చేస్తూ.. ప్రాణాల మీదకు తెచ్చుకుంటారు. చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం కంటే మొదట్లోనే సమస్యకు మూలాలేంటో గుర్తించి చికిత్స తీసుకోవడం మంచిది కదా! అంతేకాదు.. ఈ క్రమంలో సరైన చికిత్సా విధానాలు, టూల్స్ ఉపయోగించడం కూడా తప్పనిసరి. అవి ఆరోగ్యాన్ని నయం చేసేలా ఉండాలే తప్ప.. ఇతర అనారోగ్యాల్ని సృష్టించేలా ఉండకూడదు. ❑

# ఆర్థిక సంబంధ విషయాల్లో..



**ఆర్థిక సంబంధ విషయాల్లో** ఆడవాళ్లకు చాలాసార్లు 'ఇది మగవారి పని! డబ్బు విషయాలు మీకెందుకు' లాంటి సలహాలొస్తుంటాయి. దీన్నో బ్రహ్మపదార్థంలా చూపిస్తుంటారు. దీంతో చాలామంది పట్టించుకోవద్దు అనగానే 'హమ్మయ్య! భారం తీరింది' అనుకుంటారు. అదే పొరపాటు. 20 ఏళ్ల క్రితం ఆర్థిక రంగంలోకి ప్రవేశించినప్పుడు 'ఇది నీకు తగదు. మగవాళ్ల పని' అంటూ నాకూ బోలెడు సలహాలొచ్చాయి. 9-5గం. పని చేసుకోమన్నవారూ ఉన్నారు. మామూలుగా అయితే తక్కువమంది ఉండే రంగంలోకి వెళ్లాలంటే భయమేస్తుంది. తగని ప్రదేశంలో ఉన్నామేమో అని కంగారూ పడతాం. నా విషయంలో మాత్రం అలాకాదు. ఈ రంగంల తగదు, అమ్మాయిలు లేరన్న మాటే నాకు కిక్ ఇచ్చింది. కష్టమో.. నాకాసక్తి ఉంది, నచ్చింది.. అలాంటప్పుడు ఎవరో భయపెట్టారని ఎందుకు వెనకడుగు వేయాలనుకున్నా. అలా దేశంలో బాండ్ మార్కెట్‌లోకి ప్రవేశించిన తొలి మహిళనయ్యా. ఆర్థికరంగమనే కాదు.. ఏదైనా ఆకర్షించిదా.. ప్రయత్నించేయండి. తక్కువమంది ఉన్నారన్న మాటకి భయపడొద్దు. ఉద్యోగిని, గృహిణి.. ఎవరైనా ఆర్థిక పాఠాలు నేర్చుకోవచ్చు. దాన్నో మోయలేని బాధ్యత అనుకొని మగవారికే వదిలేయొద్దు. నేను ఎందుకు చేయ లేను అని సవాలులా తీసుకోండి. ఆర్థిక పాఠాలు నేర్చండి ఆత్మవిశ్వాసం, స్వేచ్ఛ అవగాహనకు వస్తాయి. ❑

# పోషకాల పోపులపెట్టె

**ఆరోగ్యం కోసమనీ బోలెడు ఆహార పదార్థాలను ప్రయత్నిస్తుంటాం కదా! మన పోపుల పెట్టెలోనే బోలెడు పోషకాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. వాటికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వమంటున్నారు.**

**ధనియాలు, జీలకర్ర..** జీర్ణక్రియలకు తోడ్పడే ఎంజైమ్స్ ఉత్పత్తిలో ధనియాలు, జీలకర్ర సాయపడతాయి. వీటిలో యాంటీ ఆక్సిడెంట్స్, ఐరన్ మెండుగా ఉంటాయి. వీటికి రోజూ ప్రాధాన్యమిస్తే అజీర్తి, కడుపుబ్బరం, గుండెలో మంట, మలబద్ధకానికి దూరంగా ఉండొచ్చు. జీలకర్రలో తల్లిపాల ఉత్పత్తిని పెంచే ఔషధ గుణాలుంటాయి.



**ఆవాలు..** పుష్కలంగా ఉండే విటమిన్లు, ఖనిజ లవణాలు.. వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. హృద్రోగ సమస్యలను దూరంగా ఉంచుతాయి. మెగ్నీషియం నరాలవ్యవస్థ పని తీరును మెరుగుపరచి ఒత్తిడి, ఆందోళనలను దరి చేరనివ్వదు. పీచు అజీర్తిని దూరం చేస్తుంది. సెలెనియం ఎముకలు, దంతాలు, గోళ్లు, శిరోజాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. వృద్ధాప్య ఛాయలను దగ్గరకు రానీయవు.

**మిరియాలు..** నరాలవ్యవస్థ పనితీరును మెరుగుపరచి మెదడు చురుగ్గా పనిచేసేలా చేస్తాయి. ఆందోళన, ఒత్తిడిని దూరం ఉంచుతాయి. జలుబు, దగ్గు, జ్వరాలకూ మంచి మందు.

**ఇంగువ..** దీనిలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు వ్యాధి నిరోధక శక్తిని పెంఉతాయి. ఆస్తమాకి దివ్యౌషధం. రక్తంలో చక్కెర స్థాయులను పెరగనివ్వదు. దీన్ని రోజువారీ ఆహారంలో చేరిస్తే.. కడుపు ఉబ్బరం, త్రేన్పులు వంటి సమస్యలకు దూరంగా ఉండొచ్చు.

**మెంతులు...** రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయులను నియంత్రిస్తాయి. తల్లిపాల ఉత్పత్తిని పెంచే గుణాలు దీనిలో పుష్కలం. శిరోజాలు ఆరోగ్యంగా పెరగడంలోనూ పాత్ర పోషిస్తాయి.

**ఎండుమిర్చి...** దీనిలోని పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. దీనిలోని పోషకాలు బరువును అదుపులో ఉంచడంతోపాటు చర్మం, కురులను పరిరక్షిస్తాయి. ❑

# చామదుంప సూప్

**కావలసిన పదార్థాలు ..**
సగ్గుబియ్యం- ముప్పావు కప్పు,
చామదుంపలు-వంద గ్రాములు, కొబ్బరి పాలు - రెండు కప్పులు,
పంచదార-అరకప్పు



**తయారుచేసే విధానం :**
ముందుగా దుంపల తొక్క తీసి శుభ్రం చేసి ముక్కలుగా తరగాలి.
తర్వాత ఒక పాన్‌లో నీరుపోసి దుంప ముక్కల్ని మెత్తబడే వరకు ఉడికించి మెదపాలి. మరో పాన్‌లో రెండు కప్పుల నీరు మరిగించి, నానబెట్టిన సగ్గుబియ్యం వేసి ఉడికించాలి. కొబ్బరిపాలు, మెదిపిన చామదుంపలు వేసి కొద్దిసేపు తర్వాత పంచదార కలపాలి. సూప్ చిక్కబడ్డాక వేడివేడిగా వడ్డించాలి. ❑


# చెలి చిట్కా

..కొంచెం నిమ్మరసాన్ని పాదాలకు రాసి కాసేపయ్యాక స్నానం చేస్తే వాటికి పట్టిన మురికి దూరమవుతుంది. పాదాలు మృదువుగానూ మారతాయి. ❑



# శ్రీరామకృష్ణ పరమహంస

**శ్రీరామకృష్ణ పరమహంస** తత్వాన్ని గూర్చి వ్యక్తిత్వాన్ని గూర్చి, దివ్యత్వాన్ని గూర్చి, అవతార తత్వాన్ని గూర్చి స్వామి వివేకానందుని కంటే ఎక్కువ ఎవరు గ్రహించారు? వివేకానందుడు ఆయనకు అత్యంత సన్నిహితంగా జీవించాడు. ఆయన్ను ప్రశ్నించాడు. పరీక్షించాడు, ప్రేమించాడు, పూజించాడు. శ్రీరామకృష్ణని గూర్చి వివేకానందస్వామి అంటారు యిలా" శీలం విషయంలో పరమహంసదేవుడు పూర్వపు అవతారమూర్తులందరి కంటె అధికుడు. వారి బోధలు పూర్వావతారబోధలకంటె ఎంతో స్వతంత్రాలు, ఉదారాలు, అత్యంత అభ్యుదయాలు, అంటే పూర్వఆచార్యుల భావాలు ఒక్కొక్క పక్షానికి చెందినవి. కాని ఈ నూతన అవతారపురుషుడు లేక ఆచార్యుడు యోగ, భక్తి, జ్ఞాన, కర్మలలోని ఉత్తమ తత్వాలు నూతన సమాజాన్ని నిర్మించటంలో ఒక దానితో ఒకటి సమ్మేళనమొందింపబడాలని ఉపదేశిస్తున్నాడు. పూర్వ సంప్రదాయం నిరభ్యంతరంగా మంచిదే కాని యోగ జ్ఞాన భక్తి కర్మయోగాలను కలిపి స్త్రీలని, పురుషులని వ్యత్యాసాన్ని పాటించక, భక్తి జ్ఞానాలను చండాలుని వరకు వ్యాపింప చెయ్యటమే యీ యుగానికి తగిన నూతన మతం. పూర్వ అవతారాల బోధలు మంచివేకాని వారందరి ఉపదేశాలు శ్రీరామకృష్ణునిలో సమ్మేళనం చెందాయి. ప్రాచీనమైనవన్నీ పాతబడిపోయినవి. నూతన దైవంతో, నూతన మతం (ధర్మం)తో, నూతన వేదాలతో ప్రస్తుతం నవీన భారతదేశం మనకు లభించింది. పాత విషయాలను పట్టుకొని వేలాడే ఛాందసంనుండి ఓ పరమేశ్వరా! మా దేశం విముక్తి చెందుతుందా? కుటుంబంలో జన్మించినా రామకృష్ణుడు ఛాందసంగా ఎప్పుడూ ప్రవర్తించలేదని నిత్య చైతన్యవంతుడై ఉండెనని ఆయన జీవిత చరిత్ర తెలుపుతుంది. వివేకానందుడు మరొక్కచోట శ్రీ రామకృష్ణ పరమహంస ఆధునిక పరిపూర్ణ అవతారం జ్ఞానం, భక్తి, వైరాగ్యం, మానవ జాతిసేవించాలనే ఇచ్చా అనేవి ఘనీభవించి ఆయన రూపుదాల్చాయి. ఆయన ఒక మాట వేద వేదాలకంటే నాకు ఎంతో గణనీయమైనది. 'తస్య దాస దాసస్య దాసోహమ్' ఆయన దాస దాసులకు దాసుణ్ణినేను.



సంకుచితమైన స్వమత దురభిమానం ఆయన బోధలకు పూర్తి విరుద్ధం. శ్రీరామకృష్ణ పరమహంస జయంతులను జరుపుకోవటం ఆహ్వానింపదగ్గదే. ఆయన బోధనలు ఏమిటో తెలుసుకొని తదనుగుణంగా జీవించటం ఆనందింపదగ్గ విషయం. వ్యక్తి అభివృద్ధి, దేశప్రగతి, లోకశ్రేయస్సు యివన్నీ కలగాలంటె రామకృష్ణుని బాటలో నడిచి తీరాల్సిందే. ఓం నమో భగవతే శ్రీ రామకృష్ణాయా!

**- రాచమడుగు శ్రీనివాసులు**

ఆధ్యాత్మికం

# పిల్లలకు అడిగింది ఇవ్వకపోతే..

**కొంత మంది పిల్లలకు అడిగింది వెంటనే ఇచ్చేయాలి. లేదంటే దాన్ని లాక్కొని విరగ్గొట్టేవరకు ఆగడు. ఆ తర్వాత అమ్మ విధించిన ఏ శిక్షనైనా స్వీకరిస్తాడు. ఈ తరహా భావోద్వేగపూరితమైన ప్రవర్తనను బాల్యం నుంచే తగ్గించడానికి తల్లిదండ్రులు ప్రయత్నించాలంటున్నా నిపుణులు.**

పిల్లల్లో ఈ రకమైన ప్రవర్తన కనిపించినప్పుడు దాన్ని పరిష్కరించాలి తప్ప, ఆ లక్షణాన్ని ముద్దుగా మొండితనమంటూ.. వదిలేయకూడదు. కోరిందివ్వకపోతే వాడలాగే చేస్తాడు. మొండితనమెక్కువ అనే పదాలను తన విషయంలో నిజమేనేమో అనుకుంటాడా చిన్నారి. అలాగే కొనసాగించడం మొదలుపెడతాడు. క్రమేపీ దాన్నే వ్యక్తిత్వంగా మార్చుకుంటాడు. మొదట్లోనే పిల్లల సమస్యను గుర్తించి పరిష్కరించడానికి తల్లిదండ్రులు ప్రయత్నించాలి.

అడిగిందివ్వకపోతే లాక్కొంటాడు. పగలగొడతాడు. వెంటనే వాడికిచ్చేయ్ వంటి మాటలతో పెద్దవాళ్లు తమకు తెలియకుండానే పిల్లలను ప్రోత్సహిస్తారు. అలాకాకుండా పిల్లలెందుకిలా ప్రవర్తిస్తున్నారో గుర్తించాలి. ఇంట్లో మరెవరికైనా ఆ ప్రవర్తన ఉందేమో చూడాలి. వారిని అనుసరించి చిన్నారులు కూడా తాము అనుకున్నది సాధించడానికి అలా చేస్తుండొచ్చు. సమస్య ఎక్కడుందో తెలుసుకొని పరిష్కరించాలి.

**ఒత్తిడితో...** తన మాటను ఎదుటివారు వినడంలేదనో. తనకన్నా చిన్నవాడిని ఎక్కువగా ప్రేమిస్తూ బొమ్మలువంటివి వారికి ఇస్తున్నారనే ఒత్తిడి పిల్లల్లో ఎక్కువగా ఉంటుంది. వారి మనసులోని భావోద్వేగాలపై వారికే అవగాహన ఉండదు. అది ప్రవర్తన ద్వారా బయటపెడుతుంటారు. తన స్థానం తక్కువగా ఉందని, తననెవరూ ప్రేమించడం లేదనే అపోహ చిన్నారుల్లో ఎక్కువగా ఉంటుంది. కొందరు పిల్లలు ఫోన్‌కు దూరంగా ఉండమని, లేదంటే హోంవర్క్ పూర్తిచేస్తేనే గేమ్స్ ఆడాలనే షరతులకు కూడా ఆందోళనకు గురవుతారు. ఈ రకమైన ప్రవర్తనను వెంటనే గుర్తించి ఆ చిన్నారి మనసులోని ఒత్తిడిని దూరం చేయడానికి కృషి చేయాలి. మృదువుగా చెప్పి మార్చాలి.❑



## ఆరెంజ్‌టీమ్ కెప్టెన్‌గా ఎయిడెన్ మార్‌క్రమ్

**ముంబయి:** సన్‌రైజర్స్ ఐపిఎల్‌జట్టు కెప్టెన్‌గా దక్షిణాఫ్రికా పవర్ హిట్టర్ ఎయిడెన్ మార్‌క్రమ్‌ను ఎంపికచేసింది. వచ్చేనెల 31నుంచి ఐపిఎల్ సీజన్‌మ్యాచ్‌లు ప్రారంభం కానుండగా సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ తన మొదటి మ్యాచ్‌ని ఏప్రిల్2న రాజస్థాన్ రాయల్స్‌తో హైదరాబాద్ వేదికగానే ఆడనుంది. ఈమేరకు సీజన్ మ్యాచ్‌ల షెడ్యూల్‌ని బిసిసిఐ ఇటీవల విడుదలచేసింది. అలాగే 2019 తర్వాత సొంతగడ్డపై సన్‌రైజర్స్ టీమ్ హైదరాబాద్‌లోమ్యాచ్‌లు ఆడుతోంది. ఐపిఎల్‌లో ఉప్పల్ స్టేడియంలో ఏడు మ్యాచ్‌లు జరగనున్నాయి. గతసీజన్‌లో ఆరెంజ్‌టీమ్ కెప్టెన్‌గా కేన్ విలియమ్సన్ ఉన్నాడు. కానీ 2023 వేలానికి కేన్‌ని వదిలేసిన సన్‌రైజర్స్ ఫ్రాంచైజీ వేలంలో కూడా పట్టించుకోలేదు. దీనితో ఐపిఎల్‌కు ఆరెంజ్‌టీమ్‌కు కొత్తకెప్టెన్ వస్తాడని తేలిపోయింది. ముందు పంజాబ్‌కింగ్స్ మాజీ కెప్టెన్ మయాంక్ అగర్వాల్‌పేరు వినిపించినా చివరకు మార్‌క్రమ్‌కే ఆరెంజ్ మేనేజ్‌మెంట్ ఓటువేసింది. 28ఏళ్ల సఫారీ యువకుడు ఇటీవల ముగిసిన దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో సన్‌రైజర్స్ ఈస్ట్రన్‌కేఫ్ టీమ్‌ని టైటిల్ విజేతగా నిలిపాడు. టోర్నీలో సన్‌రైజర్స్ టీమ్‌కి కెప్టెన్‌గా ఆడిన మార్‌క్రమ్ 365 పరుగులుచేడంతోపాటు 11 వికెట్లు కూడాతీసాడు. దీనితో ఐపిల్ 2023 సీజన్‌లోనూ కెప్టెన్ ఛాన్స్ ఇచ్చింది. గత సీజన్‌లోకూడా సన్‌రైజర్స్‌కు ఆడిన మార్‌క్రమ్ 381 పరుగులుచేయగా వాటిలోమూడు అర్ధసెంచరీలున్నాయి. 2021లో పంజాబ్‌కింగ్స్‌కి ఆడిన మార్‌క్రమ్ బంతిని బలంగా బాదడంతో ఎక్స్‌పర్ట్. బ్యాటింగ్ ఆర్డర్‌లో ఏస్థానంలో అయినా బ్యాటర్‌గా రాణిస్తాడు.




## మూడో టెస్టుకు హాట్‌కేకుల్లా టికెట్ల విక్రయం

**ఇండోర్:** భారత్ ఆసీస్ జట్లమధ్యజరిగే మూడో టెస్టుకు కూడా ఇండోర్ స్టేడియం టికెట్లు హాట్‌కేకుల్లా అమ్ముడేఉపోయాయి. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో భాగంగా ఇప్పటికేజరిగిన రెండు టెస్టుల్లో టీమిండియా విజయంసాధించింది. నాలుగు టెస్టుల సిరీస్‌లోప్రస్తుతం 2:0తో ఆధిక్యంలో ఉన్న టీమిండియా మూడో టెస్టులోనూ గెలిచే పట్టుదలతో ఉంది. మరోవైపు ఆసీస్‌టీమ్‌కూడా పుంజుకునేందుకు కసరత్తులుచేసింది. మార్చి 1వ తేదీ ప్రారంభం అవుతున్న మూడో టెస్టు మ్యాచ్ టికెట్లని ఆన్‌లైన్‌లో అందుబాటులోకి ఉంచగా హాట్‌కేకుల్లా అమ్ముడుపోయాయి. హోల్కర్‌స్టేడియం సీటింగ్ కెపాసిటీ 30వేలు దాంతో వరుసగా మూడో టెస్టుల్లోను స్టేడియం పూర్తిగా అభిమానులతో నిండిపోనుంది. నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలి టెస్టుకి టికెట్లు అన్నీ అమ్ముడుపోగా గతవారం ఢిల్లీ వేదికగా జరిగిన రెండో టెస్టుకీ పెద్దసంఖ్యలో అభిమానులు తరలివచ్చిన సంగతి తెలిసిందే. 2004 తర్వాత భారత గడ్డపై ఆసీస్‌టీమ్ టెస్టు సిరీస్‌ని గెలవేలుద. నాగ్‌పూర్‌లో జరిగిన తొలిటెస్టులో ఇన్నింగ్స్ 132పరుగుల తేడాతో భారత్‌చేతిలో ఓడిపోయిన కంగారూలు ఢిల్లీ టెస్టులోనూ ఆరు వికెట్ల తేడాతో ఓటమిని చవిచూసారు. ఇండోర్ టెస్టులోనూ ఆ జట్టుకి ఓటమి తప్పదని భారత మాజీ క్రికెటర్లు హెచ్చరిస్తున్నారు. ఇక నాలుగో టెస్టుమాచ్ అహ్మదాబాద్‌లో మార్చి 9నుంచి జరుగుతుంది.

## సెమీస్‌నుంచి పూజా ఔట్.. స్నేహ్‌రాణా ఇన్



**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా గడ్డపై జరుగుతున్న మహిళా టి20 ప్రపంచకప్‌లో సెమీస్ మ్యాచ్‌లు జరగుతున్న నేపథ్యంలో సెమీఫైనల్‌లో భారత్ జట్టునుంచి పేసర్ పూజా వస్త్రాకర్ గాయం కారణంగా తప్పుకుంది. అంతర్జాతీయ మండలికి సమాచారం ఇచ్చిన బిసిసిఐ రిజర్వ్‌ప్లేయర్‌గా ఉన్న ఆఫ్ స్పిన్నర్ స్నేహ్‌రాణానిక ఆమెస్థానంలో తీసుకుంటున్నట్లు తెలిపింది. అలాగే కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ కూడా ఈరోజు అనారోగ్యం కారణంగా సెమీస్ మ్యాచ్‌లో ఆడటంపై సందిగ్ధత నెలకొంది. ఒకవేళ హర్మన్ మ్యాచ్‌లో ఆడలేకపోతే అప్పుడు జట్టులోకి హారీన్ డియోల్ ఎంట్రీ ఇవ్వనుంది. భారత జట్టులో కీలకమైన ఎడమచేతి వాటం స్పిన్నర్ రాధ యాదవ్‌ఖకూడా ఫిట్‌గా లేదని తెలుస్తోంది. చావోరేవో మ్యాచ్‌కావడంతో పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్ లేకపోయినా ఆమెని ఆడించేందుకు టీమ్‌మేనేజ్‌మెంట్ నిర్ణయించింది. ఒకవేళ హర్మన్‌ప్రీత్ ఈరోజు మ్యాచ్‌లో ఆడలేకపోతే ఆమెస్థానంలో ఓపెనర్ స్మృతి మంధాన కెప్టెన్‌గా జట్టును నడిపిస్తుంది. భారత జట్టు సెమీస్‌లో ఆడతుండటం ఇది ఐదోసారి. ఒక్కసారి కూడా సెమీస్ మ్యాచ్‌లో విజయం సాధించలేదు. 2020లో సెమీస్ గండం దాటినా అది వర్షం కారణంగా సెమీస్ మ్యాచ్‌రద్దవడంతో మెరుగైన రన్‌రేట్ ఆధారంగా ఫైనల్‌కి వెళ్లింది.

అక్కడ ఆస్ట్రేలియా చేతిలో పరాజయాన్ని చవిచూసింది. మొత్తంగా ఆస్ట్రేలియా చేతిలో పరాజయాన్ని చవిచూసింది. ఇప్పటివరకూ ఆసీస్‌తో 30 టి20లు ఆడిన భారత్ వుమన్స్ టీమ్ కేవలం ఏడు మ్యాచ్‌ల్లో మాత్రమే గెలిచింది.

## ఢిల్లీ కేపిటల్స్ కెప్టెన్‌గా వార్నర్!




**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో ఢిల్లీకేపిటల్స్ టీమ్‌కు ఆస్ట్రేలియా సీనియర్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ మరోసారి కెప్టెన్‌గా టీమ్‌ని నడిపించబోతున్నాడు. సుదీర్ఘకాలం హైదరాబాద్ టీమ్‌ని కెప్టెన్‌గా లీడ్‌చేసిన డేవిడ్ వార్నర్ ఐపిఎల్ 2022 ముంగిట ఆ జట్టును వీడాడు. గత ఏడాది డేవిడ్ వార్నర్‌ని వేలంలో కొనుగోలుచేసిన ఢిల్లీ కేపిటల్స్ ఫ్రాంచైజీ కేవలం ఓపెనర్‌గానే ఆడించింది. అయితే కారుప్రమాదంలో రిషబ్‌పంత్ జట్టులో లేని ఫలితంగా ఇపుడు వార్నర్‌ను కెప్టెన్‌గా ఎంపికచేసేందుకు పరిశీలిస్తోంది. ఐపిఎల్‌లో డేవిడ్‌ప్రస్థానం ఢిల్లీ జట్టుతోనే ప్రారంభం అయింది. 2009లో ఐపిఎల్‌లోకి ఎంట్రీ ఇచ్చినవార్నర్ ఆ తర్వాత సన్‌రైజర్స్‌కి మారాడు. సన్‌రైజర్స్‌కి టీమ్‌కెప్టెన్‌గా 2016లో టైటిల్‌ని కూడా ఇచ్చిన వార్నర్‌ని 2021లో ఆఫ్రాంచైజీ ఘోరంగా అవమానించింది. అనామక ప్లేయర్ తరహాలో తుదిజట్టునుంచి కూడా తప్పించి రిజర్వుబెంచ్‌పై కూర్చోబెట్టింది. కానీ ఫ్రాంచైజీపై ఒక్కవిమర్శకూడా డేవిడ్ వార్నర్‌చేయలేదు. ఇప్పటివరకూ 162 ఐపిఎల్ మ్యాచ్‌లు ఆడిన వర్నార్ 140.69 స్ట్రైక్‌రేట్‌తో 5881 పరుగులుచేసాడు. 15 ఏళ్ల ఐపిఎల్ చరిత్రలో అత్యధిక పరుగులుచేసిన ఆటగాళ్లజాబితాలో వార్నర్ ఐదోస్థానంలో ఉన్నాడు. డేవిడ్ వార్నర్‌కి కెప్టెన్సీ అనుభవం ఉండటంతో ఢిల్లీ కేపిటల్స్ ఫ్రాంచైజీ ఐపిఎల్ 2023లో ఆతనికే పగ్గాలు ఇవ్వాలనినిర్ణయించుకుంది. అలాగే వైస్‌కెప్టెన్‌గా ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్‌ని ఎంపికచేసినట్లు వినిపిస్తోంది. ఢిల్లీకేపిటల్స్ తన మొదటి మ్యాచ్‌ని లక్నో సూపర్‌జెయింట్స్‌తో ఏప్రిల్ ఒకటిన ఆడుతుంది. ఈ మ్యాచ్‌కి లక్నో ఆతిథ్యం ఇస్తోంది.



## తల్లికాబోతున్న సారా పార్టనర్ డయానా!

**లండన్:** ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ సారా టేలర్ తన భాగస్వామి డయానా తల్లికాబోతోంది. వికెట్‌కీపర్ బ్యాటర్ అయిన సారా తాజాగా ట్వీట్‌చేసింది. తల్లికావాలనేది తన భాగస్వామి కల అని డయానా ఎప్పుడూ ఆ ఆశతోనే ఉందని, తను బెస్ట్‌మామ్ అవుతుందన్న సారా తనకు భాగస్వామిగా ఉండటంపట్ల హర్షం ప్రకటించింది. 19 వారాల్లో తమ జీవితం భిన్నంగంగా ఉంటుందంటూ డయానా ఐదోనెల గర్భవతి అనే సమాచారం చెప్పింది. డయానాతో కలిసి దిగిన ఫోటోను సోనోగ్రఫీ సెషన్ ఫోటోలను సారా ట్వీట్‌చేసింది. సారా డయానా లెస్బియన్‌కావడంతో ఐవిఎఫ్ విదానంలో డయానా గర్భం దాల్చింది. ప్రపంచంలోని ఉత్తమ వికెట్‌కీపర్ బ్యాటర్లలో సారా టేలర్ ఒకరు. 2006లో భారత్‌లోజరిగిన మ్యాచ్‌ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన ఆమె 2019లో రిటైర్మెంట్‌ప్రకటించింది. మానసిక ఆరోగ్యసమస్యలతో ఆమె ఆటనుంచి బ్రేక్తఈసుకుంది. తర్వాత ఇంగ్లండ్ వన్డే వరల్డ్‌కప్‌లో కీలకపాత్రపోషించింది.

## అతిపెద్ద ఈక్విటీ మార్కెట్‌గా యుకె


**లండన్, ఫిబ్రవరి 23:** తొమ్మిది నెలల్లో మొదటిసారిగా ప్రపంచంలోని ఆరవ అతిపెద్ద ఈక్విటీ మార్కెట్‌గా యునూటెడ్ కింగ్‌డమ్ నిలిచింది. భారత్‌ను వెనక్కినెట్టి ఈ ఘనత సాధించింది. గత మే 29 తర్వాత ఇలా జరగడం ఇదే మొదటిసారి. పౌండ్ బలహీనపడడంతో దిగ్గజ పెట్టుబడిదారులు లండన్‌లో ట్రేడింగ్ చేస్తుండడం ఇందుకు బాగా ఉపయోగపడింది. అదానీ స్టాక్స్‌లో క్షీణత వల్ల ఇండియన్ ఈక్విటీల్లో నష్టాలూ ఇందుకు కలిసొచ్చిన అంశంగా చెప్పవచ్చు. ఇటిఎఫ్, ఎడిఆర్‌లు మినహా యుకెలోని ప్రైమరీ లిస్టింగ్‌ల సంయుక్త మార్కెట్ కేపిటలైజేషన్ 3.11 లక్షల కోట్ల డాలర్లకు చేరినట్లు బ్లూమ్ బర్గ్ నివేదించింది. భారతీయ మార్కెట్లతో పోలిస్తే దాదాపు 5.1 బిలియన్ డాలర్లు ఎక్కువన్న మాట. తక్కువ ప్రయోగాత్మక ప్రభుత్వ పెట్టుబడి విధానాలతో పాటు స్టెర్లింగ్‌లో క్షీణత, అక్కడి మార్కెట్‌కు మంచి అవకాశంగా ఇన్వెస్టర్లు భావిస్తున్నట్లు



తెలిపింది. గ్లోబల్ ఈక్విటీలను గతేడాది అధిగమించిన తర్వాత యుకె యొక్క ఎఫ్‌టిఎస్‌ఇ350 ఇండెక్స్ ఇప్పటివరకు 5.9 శాతం పుంజుకుంది. తద్వారా ఎంఎస్‌సిఐ ఆల్-కంట్రీ వరల్డ్ ఇండెక్స్‌లో 4.7శాతం పెరుగుదల సాధించింది. యూరప్‌లో మార్కెట్ విలువపరంగా అతిపెద్ద హోదాని గతేడాది యుకె కోల్పోయింది. ఇప్పటికీ ఫ్రాన్స్‌తో పోలిస్తే వెనకబడే ఉండడం విశేషం. అదానీ గ్రూప్ షేర్ల పతనంతో పాటు బలహీన రూపాయి విలువ భారత మార్కెట్లను కలవరపరుస్తోంది. హిండెన్ బర్గ్ నివేదిక బయటకు వచ్చిన తర్వాత అదానీ గ్రూప్ కంపెనీల మార్కెట్ విలువ సుమారు 142 బిలియన్ డాలర్ల మేర తగ్గిపోయింది. తద్వారా ఎంఎస్‌సిఐ ఇండియా ఇండెక్స్ 6.1శాతానికి పడిపోయింది. డిసెంబరు 1 నాటి గరిష్టస్థాయితో పోలిస్తే ఇప్పటి వరకు 10 శాతం ఇండియన్ స్టాక్ ఇండెక్స్‌లో క్షీణత కనిపించింది.

## ఎన్ఎస్ఇలో ట్రేడింగ్ వేళల పొడిగింపు

**ముంబై, ఫిబ్రవరి 23:** భారతీయ స్టాక్ మార్కెట్ ప్రపంచంలోనే అతి పెద్ద వాటిలో ఒకటి. పెట్టుబడి దారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని సందర్భానుసారంగా ఎప్పటికప్పుడు కొత్త నిబంధనలను అమల్లోకి తెస్తూ ఉంటుంది. ఇటీవలే ట్రేడింగ్ సెటిల్‌మెంట్ సమయాన్ని తగ్గించింది. తద్వారా ఇన్వెస్టర్లను ఇండియన్ ఈక్విటీస్ వైపు ఆకర్షించే ప్రయత్నం చేసింది. అయితే తాజాగా మరో అడుగు ముందుకేసి ట్రేడింగ్ వేళలను పొడిగిస్తూ ఎన్ఎస్ఇ నిర్ణయం తీసుకుంది. వడ్డీరేటు డెరివేటివ్‌ల ట్రేడింగ్‌ను సాయంత్రం 5 గంటల వరకు పొడిగిస్తున్నట్లు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఓ సర్క్యులర్ జారీచేసింది. అది నేటి నుంచి అమల్లోకి వస్తుందని పేర్కొంది. ప్రస్తుతం స్టాక్ మార్కెట్ కార్యకలాపాలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు జరుగుతున్నాయి. అంటే రోజులో 6.30 గంటలన్నమాట. అయితే గురువారం నుంచి అందుకు అనుగుణంగా మరో 1.30 గంటల పాటు ట్రేడింగ్ కొనసాగుతుందని వెల్లడించింది. మారిన నిబంధనల మేరకు ప్రస్తుతం నెలవారీ ఒప్పందాల ముగింపు రోజైన ఫిబ్రవరి 23న సాయంత్రం 5 గంటల వరకు ట్రేడింగ్ జరిపేందుకు ఎక్స్ఛేంజ్ నిర్ణయించింది. అయితే ఇతర వడ్డీ రేటు డెరివేటివ్ కాంట్రాక్టుల ట్రేడింగ్ వేళల్లో ఎటువంటి మార్పు ఉండదు అని స్పష్టం చేసింది. గురువారం నుంచి ప్రతి కాంట్రాక్టు ఎక్స్‌పైరీ రోజున సాధారణ సమయానికి అదనంగా మరో 90 నిమిషాల పాటు మార్కెట్లు కొనసాగుతాయని పేర్కొంది. ఫైనల్ సెటిల్‌మెంట్ ప్రైస్ లెక్కించే విధానం ఎప్పటిలాగే ఉంటుందని వెల్లడించింది. నిబంధనల మార్పు వల్ల హెడ్జింగ్ రిస్క్ తగ్గుతుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. అంతర్జాతీయ పరిణామాలను దృష్టిలో పెట్టుకుని తగిన విధంగా పెట్టుబడిదారులు నిర్ణయాలు తీసుకోవడానికి తగినంత సమయం దొరుకుతుందని అనుకుంటున్నారు. ఇతర దేశాల మార్కెట్లు తెరచుకునే వేళ వరకు ఇండియన్ మార్కెట్లు పనిచేస్తే ట్రేడింగ్ మరింత ప్రభావవంతంగా మారుతుందని అంచనా వేస్తున్నారు. ఈక్విటీల సమయాన్ని పొడిగించాలనే డిమాండ్ పరిశీలనలో ఉండగా, అందుకు అనుగుణంగా తాజా నిర్ణయంఅమల్లోకి వచ్చినట్లు చెబుతున్నారు.




## వాణిజ్యం

## అదానీ ఓరియంట్ సిమెంట్ డీల్ రద్దు


**ముంబై, ఫిబ్రవరి 23:** అదానీ కష్టాలు ఇప్పట్లో తీరేలా కనిపించడం లేదు. ఒకటి వెనకాల మరోటి దెబ్బపడుతూనే ఉంది. హిండెన్‌బెర్గ్ ఆరోపణల అనంతరం గ్రూప్ కంపెనీల స్టాక్స్ తీవ్ర నష్టాల్లోకి జారుకోవడం విదితమే. తద్వారా ప్రపంచ కుబేరుల జాబితాలో టాప్ 5లో ఉండాల్సిన గౌతమ్ అదానీ 25వ స్థానానికి పడిపోయారు. ఈ హీట్ చల్లారక ముందే వికీపీడియా కూడా ఇటీవలే విరుచుకుపడింది. తాజాగా ఇప్పటికే ఓ కంపెనీతో జరిగిన ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. మహారాష్ట్రలో సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ (సిజియు)ను ఏర్పాటు



చేయడానికి సికె బిర్లా గ్రూప్‌లో భాగమైన ఓరియంట్ సిమెంట్ భావించింది. అందుకుగాను అదానీ పవర్ మహారాష్ట్ర లిమిటెడ్ (ఎపిఎంఎల్)తో ఒప్పందం కూడా కుదుర్చుకుంది. దానినే ఇప్పుడు రద్దు చేసుకున్నట్లు స్టాక్ ఎక్ఛేంజ్‌లకు అప్‌డేట్ ఇచ్చింది. చట్టరీత్యా ఉన్న చిక్కుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. మహారాష్ట్రలో సిమెంట్ గ్రైండింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని సికె బిర్లా గ్రూప్‌లో భాగమైన ఓరియంట్ సిమెంట్ భావించింది. అందుకుగాను అదానీ పవర్ మహారాష్ట్ర లిమిటెడ్ (ఎపిఎంఎల్)తో ఒప్పందం సైతం కుదుర్చుకుంది. దానినే ఇప్పుడు రద్దు చేసుకున్నట్లు స్టాక్ ఎక్ఛేంజ్‌లకు అప్‌డేట్ ఇచ్చింది. చట్టరీత్యా ఉన్న చిక్కుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. సిజియు ఏర్పాటు కోసం అవసరమైన భూమిని మహారాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎంఐడిసి) ద్వారా సబ్ లీజుకు ఇవ్వాల్సి ఉంది. అందుకు సంబంధించిన క్లియరెన్స్‌లు పొందడంలో ఎపిఎంఎల్ విఫలమైనట్లు ఓరియంట్ పేర్కొంది. అందువల్ల ఈ ప్రాజెక్టులో ముందుకు సాగలేమని అదానీ కంపెనీ అభ్యర్థించినట్లు వెల్లడించింది. దానికి తోడు ఒప్పందం ప్రకారం నిర్ణయించిన గడువు సైతం పూర్తి అయినందుకు తాము అందుకు అంగీకరించినట్లు చెప్పింది.


## ఫ్లిప్‌కార్ట్‌లో సీనియర్లకు నో ఇంక్రిమెంట్లు!

**ముంబై, ఫిబ్రవరి 23:** ఖర్చులను తగ్గించుకునే క్రమంలో టెక్ కంపెనీలు ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఈ తరుణంలో ఇ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ కంపెనీ సిబ్బందిలో కేవలం 70శాతం మందికి మాత్రమే ఇంక్రిమెంట్లు ఇవ్వనున్నట్లు తెలిపింది. అంటే దాదాపు 5వేల మందికి ఈ సారి వేతన పెంపు ఉండదని కంపెనీ వర్గాలు తెలిపాయి. ఈ విషయాన్ని ఇ-మెయిల్ ద్వారా ఫ్లిప్‌కార్ట్ తమ ఉద్యోగులకు తెలియచేసింది. గ్రేడ్10, ఆపై స్థాయి ఉద్యోగుల వేతనాల్లో పెంపు ఉండబోదని స్పష్టం చేసింది. అయితే బోనస్‌లు, స్టాక్ ఆప్షన్స్ కేటాయింపులు మాత్రం యధావిధిగా కొనసాగుతాయని వెల్లడించింది. ఇప్పటికే ఉద్యోగుల పనితీరుపై సమీక్షలు ముగిసినట్లు కంపెనీలోని ఓ కీలక వ్యక్తి తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి ఇంక్రిమెంట్లు ప్రకటించనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక అనిశ్చితుల నేపథ్యంలో తమ వనరులను జాగ్రత్తగా వాడుకోవాలను కొంటున్నట్లు ఫ్లిప్‌కార్ట్ ఓ ప్రకటనలో తెలిపింది.




## 'వైట్ హ్యాట్ జూనియర్ స్టార్టప్' మూత!

**ముంబై, ఫిబ్రవరి 23:** దేశంలోని పిల్లలకు కోడింగ్‌ను విద్యార్థి దశ నుంచే నేర్పించే ఉద్దేశ్యంతో వైట్ హ్యాట్ జూనియర్ స్టార్టప్ ఏర్పాటైంది. ప్రస్తుతం నడుస్తున్న టెక్ యుగం కారణంగా చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు పిన్న వయస్సులోనే కోడింగ్‌లో శిక్షణ ఇప్పించేందుకు ఇది మంచి ఆన్ లైన్ వేదికగా మారింది. ఆ తర్వాత ఈ కంపెనీని దేశీయ దిగ్గజ ఎడ్ టెక్ సంస్థ బైజూస్ కొనుగోలు చేసింది. కరోనా తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. పిల్లలు మళ్లీ పాఠశాలలకు వెళ్లడంతో బైజూస్ అమ్మకాలు భారీగా క్షీణించాయి. ఈ క్రమంలో కంపెనీ నష్టాలు కూడా పెరిగాయి. దీంతో కంపెనీ ఇప్పటికే పలుమార్లు ఉద్యోగులను తొలగించింది. ఇప్పుడు కంపెనీ మరో అడుగు ముందుకు వేసి తాను కొనుగోలుచేసిన వైట్ హ్యాట్ జూనియర్ కంపెనీని మూసివేసే ఆలోచనలో ఉందని సమాచారం. మార్చి 2023 నాటికి లాభదాయకతను చేరుకోవా లనే లక్ష్యంతో ఖర్చులను తగ్గించుకోవడానికి కంపెనీ ఈ చర్య తీసుకుంటోందని తెలుస్తోంది.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. వరుసగా ఐదో రోజూ నష్టాలను చవిచూశాయి. ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకుని ఇంట్రాడే కనిష్టానికి చేరాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. వడ్డీరేట్ల పెంపు, అధిక ద్రవ్యోల్బణం వంటి పరిణా మాలు సూచీలను కలవరపెట్టాయి. చివరికి సెన్సెక్స్ 139.18 పాయింట్లు క్షీణించి 59,605.80 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 43.05 పాయింట్లు నష్టపోయి 17,511.25పాయింట్ల వద్ద స్థిరపడింది. యాక్సిస్ బ్యాంకు, ఐటిసి, టాటామోటార్స్, ఎస్‌బిఐ, టాటా స్టీల్, సన్‌ఫార్మా, మారుతి సుజుకి, టిసిఎస్, కోటాక్ మహీంద్ర బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, ఎల్అండ్‌టి, టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీఎయిర్‌టెల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు క్షీణించాయి. జీ ఎంటర్‌టైన్‌మెంట్ షేరు ఇంట్రాడేలో రూ.176.55 వద్ద యేడాది కనిష్టానికి చేరింది. ఇండస్ ఇండ్ బ్యాంకు దాఖలు చేసిన పిటిషన్ మేరకు జీ ఎంటర్‌టైన్‌మెంట్‌పై దివాలా పరిష్కార ప్రణాళిక ప్రక్రియను ప్రారంభించడానికి ఎన్‌సిఎల్‌టి ముంబై ధర్మాసనం ఆదేశించింది. దీంతో సోనీ, జీ ఎంటర్‌టైన్‌మెంట్ విలీనప్రక్రియ ఆలస్యమయ్యే అవకాశం ఉందన్న అంచనాలు వెలువడ్డాయి. అయితే దీనిపై ఎన్‌సి ఎల్ఎటికి వెళతామని జీ సిఇఒ పునీత్ గోయెంకా తెలిపారు. తర్వాత షేరు కనిష్టాల నుంచి కోలుకుంది. చివరికి 3.46 శాతం నష్టపోయి రూ.199.20 వద్ద నిలిచింది.

## హిండెన్‌బెర్గ్‌కు అదానీ ట్రక్ డ్రైవర్ల కితాబు

**ముంబై, ఫిబ్రవరి 23:** హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో అదానీ సిమెంట్‌కు చెందిన రెండు ఫ్యాక్టరీల నుంచి సిమెంట్‌ను తరలించే ట్రక్ డ్రైవర్లకు, కంపెనీకి మధ్య రవాణా ఛార్జీల విషయంలో అంగీకారం కుదరలేదు. ట్రక్ డ్రైవర్లు డిమాండ్ చేస్తున్నట్లు చెల్లింపులు చేయాల్సి వస్తే, ఫ్యాక్టరీలను నడిపించడం లాభదాయకం కాదని, ప్రస్తుత ఛార్జీలను సగానికి తగ్గించాలని అదానీ సిమెంట్ వాదనగా ఉంది. రెండు ప్లాంట్‌లను మూసివేస్తున్నట్లు కూడా అదానీ సిమెంట్ ప్రకటించింది. దీంతో డిసెంబరు 15 నుంచి అదానీ సిమెంట్ నిర్ణయానికి వ్యతిరేకంగా ట్రక్ డ్రైవర్లు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. కానీ ఎట్టకేలకు అదానీ సిమెంట్ దిగొచ్చింది. ట్రక్ ఛార్జీలను కేవలం 10-12 శాతం తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో ట్రక్ డ్రైవర్లు ఆనందంలో మునిగి తేలుతున్నారు. అదానీ గ్రూప్‌తో పోరాడే విషయంలో అమెరికాకు చెందిన హిండెన్‌బెర్గ్ నివేదిక కీలక పాత్ర పోషించినట్లు ట్రక్ డ్రైవర్ల తరపున చర్చలకు నాయకత్వం వహించిన రామ్‌కృష్ణ శర్మ తెలిపారు. ముందు అయితే చర్చలకు అదానీ గ్రూప్ నిరాకరించింది. హిండెన్‌బెర్గ్ నివేదిక దేవుడు పంపిన సందేశంగా కొందరు నిరసనకారులు భావిస్తున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.